అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :300 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ బుధవారం- 13 - మే - 2026

బలపరీక్ష వేళ- అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలతో

## సీఎం విజయ్ భేటీ

- విజయ్‌కు మద్దతు ఇస్తామని ఇప్పటికే ప్రకటించిన షణ్ముగం
- బలపరీక్ష నేపథ్యంలో షణ్ముగం, విజయ్ భేటీకి ప్రాధాన్యం



ఢిల్లి : తమిళనాడులో నూతనంగా ఏర్పడ్డ టీవీకే ప్రభుత్వం బలనిరూపణ చేసుకోవాల్సిన నేపథ్యంలో అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలతో సీఎం విజయ్ భేటీ అయ్యారు. అన్నాడీఎంకే నేత, ఎమ్మెల్యే షణ్ముగం ఇంటికి టీవీకే అధ్యక్షుడు, తమిళనాడు సీఎం విజయ్ వెళ్లి కలిశారు. అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలకు షణ్ముగం నేతృత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విజయ్‌కు మద్దతు ఇస్తామని షణ్ముగం ప్రకటించిన నేపథ్యంలో ఆయన వర్గంతో విజయ్ సమావేశమయ్యారు. బుధవారం అసెంబ్లీలో బలపరీక్ష ఉన్న నేపథ్యంలో వీరి భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది.

### ఏకైక ఎమ్మెల్యే కామరాజ్‌ను బహిష్కరించిన ఏఎంఎంకే

ఇదిలా ఉండగా, తమిళనాడు ఎన్నికల్లో తమ పార్టీ నుంచి గెలుపొందిన ఏకైక ఎమ్మెల్యే కామరాజ్‌ను ఏఎంఎంకే నుంచి బహిష్కరించింది. మిగతా..2లో

శబరిమల ఆచారాల్లో సంస్కరణ కావాలని ప్రజలు కోరితే- మేము అంగీకరిస్తాం



2

శబరిమల ఆలయం సహా ప్రార్థనా స్థలాల్లో మహిళల పట్ల వివక్ష కేసులో సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు

ఈ సమస్యకు సామాజిక సంస్కరణలు అవసరమని ప్రజలందరూ ఏకతాటిపైకి వస్తే తాము అంగీకరిస్తామని వెల్లడి

ఢిల్లి : శబరిమలలోకి రుతుక్రమ వయసు గల మహిళలను మినహాయించడం ఒక నిషిద్ధం అవుతుందా? లేదా? అనేది అంతిమంగా వ్యక్తిగత మనస్సాక్షికి సంబంధించిన విషయమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ప్రజలు తమ ద్వారా ఎన్నికైన ప్రజా ప్రతినిధుల ద్వారా ఈ పద్ధతికి సామాజిక సంస్కరణలు అవసరమని సమష్టిగా నిర్ణయిస్తే, అటువంటి సంస్కరణలను కోర్టు అంగీకరించే అవకాశం ఉందని వ్యాఖ్యానించింది. శబరిమల ఆలయం సహా ప్రార్థనా స్థలాల్లో మహిళ వివక్షపై దాఖలైన పిటిషన్లు, మిగతా..2లో

ప్రధాని అమృత్ కాలం

## దేశానికి విషంగా మారింది'

- నీట్ రద్దుతో 22 లక్షల మంది విద్యార్థుల కలలు ఛిన్నాభిన్నమయ్యాయని ఆవేదన
- ప్రతిసారీ పేపర్ లీక్ మాఫియా శిక్ష లేకుండా తప్పించుకుంటోందన్న రాహుల్



2లో

ఢిల్లి : నీట్ రద్దుపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ చెబుతున్న అమృత కాలం యువత పాలిట విషంగా మారిపోయిందని అన్నారు. నీట్ రద్దుతో 22 లక్షల మంది విద్యార్థుల కలలు ఛిన్నాభిన్నమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎందరో తండ్రులు అప్పులు చేసి పిల్లలను చదివించారని, తల్లులు నగలమ్మి కోచింగ్ ఫీజులు కట్టారని రాహుల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తమ పిల్లలు నీట్ కోచింగ్ ఖర్చు భరించడం కోసం తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేశారని, కానీ ప్రతిఫలంగా వారికి పేపర్ లీకులు, ప్రభుత్వ నిర్లక్ష్యం, విద్యా రంగంలో అవినీతి ఎదురవుతున్నాయని అన్నారు. లక్షల మంది పిల్లలు రాత్రింబవళ్లు నిద్రలేకుండా చదివారన్న ఆయన, ప్రభుత్వ వైఫల్యం వల్ల విద్యార్థులు దారుణంగా నష్టపోతున్నారని విమర్శించారు. ఇది కేవలం వైఫల్యం మాత్రమే కాదని, తీవ్రమైన నేరమని మండిపడ్డారు.

మంత్రి పొన్నం వ్యాఖ్యలతో

## మాకు సంబంధం లేదు



2

- తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వాఖ్యలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు.
- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసు వ్యవహారంలో మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని స్పష్టం చేశారు.

హైదరాబాద్, మే12 : తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వాఖ్యలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసు వ్యవహారంలో మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని స్పష్టం చేశారు.

బీఆర్ఎస్ నేతలతో ఐదు గంటలుగా

## కొనసాగుతున్న కేసీఆర్ భేటీ

- బీఆర్ఎస్ ముఖ్య నేతలతో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భేటీ దాదాపు ఐదు గంటలుగా కొనసాగుతోంది.
- ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్ వివిధ అంశాలపై పార్టీ నేతలతో సుదీర్ఘంగా చర్చిస్తున్నారు.





సిద్దిపేట: బీఆర్ఎస్ ముఖ్య నేతలతో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భేటీ దాదాపు ఐదు గంటలుగా కొనసాగుతోంది. ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో కేసీఆర్ వివిధ అంశాలపై పార్టీ నేతలతో సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ నమోదు ప్రక్రియ, పార్టీ ఇన్‌ఛార్జ్‌ల నియామకం సహా పార్టీ బలోపేతం వంటి ముఖ్యమైన విషయాలపై కేసీఆర్ అధ్యక్షతన చర్చ జరుగుతోంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహా పార్టీ ప్రధాన కార్యదర్శులు, మండలి, శాసనసభా పక్షాల ఉపనాయకులు పాల్గొన్నారు. అలాగే అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, శాసన మండలి ఫ్లోర్ లీడర్ సిరికొండ మధుసూదనాచారి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు ఎల్.రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఉన్న గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీల రద్దుపైనా మిగతా..2లో

## పెండింగ్ డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులకు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్



2లో

- హైదరాబాద్‌లో ఇళ్ళ స్థలాలు ఉంటే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్న మంత్రి
- జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ ప్రారంభిస్తామని వెల్లడి
- విధివిధానాలను ఈ నెల 21న ఖరారు చేస్తామన్న మంత్రి

హైదరాబాద్: పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులకు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని

## ఏపీకి 10, తెలంగాణకు 22 టీఎంసీలు - కృష్ణా జలాలపై కేఆర్ఎంబీ కీలక నిర్ణయం



ఏపీ ఇప్పటికే ఎక్కువ నీరు వాడుకుందని భేటీలో తెలిపిన తెలంగాణ

సాగర్‌లో ఏపీకి 10 టీఎంసీలు పోగా మిగిలిన మెత్తం నీరు తమకే చెందుతుందన్న తెలంగాణ

అమరావతి : ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల తాగునీటి అవసరాల మేరకు శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి నీటి విడుదలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ, తెలంగాణ తాగునీటి అవసరాల కోసం శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి నీటి విడుదలకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు పచ్చజెండా ఊపింది. మిగతా..2లో

## కోర్టుకు హాజరు కావాలంటూ కవితకు నోటీసులు



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో రైల్ రోకో

కవితపై కేసు నమోదు చేసిన రైల్వే పోలీసులు

విచారణకు రావాలంటూ సికింద్రాబాద్‌లోని సెకండ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు సమన్లు

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాన డిమాండ్‌తో మిగతా..2లో

గౌహతిలో కేంద్ర మంత్రి గడ్కరీతో

## చంద్రబాబు, లోకేష్ భేటీ



2

- అసోం సీఎం ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన నేతలు
- గడ్కరీని 'హైవే మ్యాన్ ఆఫ్ ఇండియా'గా అభివర్ణించిన లోకేష్
- ఏపీలో జరుగుతున్న పనులను గడ్కరీ ప్రశంసించారని వెల్లడి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ గౌహతిలో

అగ్నిమాపక శాఖలో ఖాళీల భర్తీకి

## హోంమంత్రి ఆదేశాలు

- అగ్నిమాపక శాఖ పనితీరుపై ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత సచివాలయంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.
- ఫైర్‌స్టేషన్లు లేని 22 నియోజకవర్గాల పరిస్థితిపై అధికారులతో చర్చించారు.





అమరావతి, మే 12: అగ్నిమాపక శాఖ పనితీరుపై ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత (ఎశీఎవ వీఱఅఱర్‌వతీ ఝఅస్త్రుఝశ్రీఝజూబఎఱ ూఅత్‌ష్ట్రు) సచివాలయంలో ఈరోజు (మంగళవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫైర్‌స్టేషన్లు లేని 22 నియోజకవర్గాల పరిస్థితిపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడారు. కొత్తగా ప్రతిపాదించిన 5 ఫైర్‌స్టేషన్ల ఏర్పాటును వేగవంతం చేయాలని సూచించారు. మిగతా..2లో

ఆ వరి రకాలు సాగు చేయొద్దు

## రైతులకు మంత్రి నాదెండ్ల విజ్ఞప్తి



2

- సాధారణంగా ధాన్యంలో నూకల శాతం 25 లోపు ఉండాలి
- పీఆర్ 126, 1010 రకాల్లో 56 శాతానికి మించి నూకలు
- కొనుగోలులో రైతులు, మిల్లర్లకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్న మంత్రి నాదెండ్ల

అమరావతి: వచ్చే సీజన్ నుంచి పీఆర్ 126, 1010 వంటి వరి రకాలను రైతులు సాగు చేయొద్దని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విజ్ఞప్తి చేశారు. సాధారణంగా ధాన్యంలో నూకల శాతం 25 లోపు ఉండాలి కానీ పీఆర్ 126, 1010 రకాల్లో 56 శాతానికి

మొదటి పేజి తరువాయి

## గౌహతిలో కేంద్ర మంత్రి గడ్కరీతో చంద్రబాబు, లోకేష్ భేటీ

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అసోం ముఖ్యమంత్రిగా హిమంత బిశ్వ శర్మ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొనేందుకు వెళ్లిన వీరు, గౌహతి విమానాశ్రయంలో గడ్కరీని కలిశారు. ఈ సమావేశం అనంతరం మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియా వేదికగా తన స్పందనను పంచుకున్నారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని 'హైవే మ్యాన్ ఆఫ్ ఇండియా' అని అభివర్ణించిన లోకేష్, ఆయనను కలవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. జాతి నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పనలో గడ్కరీ చూపిస్తున్న ఉత్సాహం తమందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశాన్ని వేగంగా, బలంగా నిర్మించాలన్న ఆయన తపన అమోఘమని కొనియాడారు. ఈ సందర్భంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను గడ్కరీ ప్రశంసించారని లోకేష్ వెల్లడించారు. ఏపీలో ప్రపంచ స్థాయి మౌలిక వసతులు నిర్మించేందుకు తాము చేస్తున్న కృషికి ఆయన ప్రోత్సాహం ఎంతో విలువైనదని లోకేష్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ భేటీలో చంద్రబాబు, గడ్కరీ పలు అంశాలపై చర్చించుకున్నట్లు తెలుస్తోంది. ఈ భేటీలో కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేతలతో ఐదు గంటలుగా కొనసాగుతున్న కేసీఆర్ భేటీ

సుదీర్ఘ చర్చ కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ కమిటీల స్థానంలో కొత్త కమిటీలను ఎన్నుకోవాలని కేసీఆర్ ఆదేశించినట్లు సమాచారం. కమిటీల్లో పార్టీ కోసం కష్టపడి పని చేసే యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ, జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా నేతలతో కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల తెలంగాణ పర్యటనపైనా కేసీఆర్ ఆరా తీస్తున్నట్లు సమాచారం. బండి సంజయ్ కుమారుడి కేసు వ్యవహారం కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశం గురించి కేసీఆర్‌కు బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ వివరించినట్లు సమాచారం. కొత్తగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపైనా బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ చర్చిస్తున్నారు. అలాగే ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై బలంగా పోరాటాలు చేయాలని నేతలను కేసీఆర్ ఆదేశించినట్లు తెలుస్తోంది.

## పెండింగ్ డబుల్ బెడ్రూం ఇళ్లను లబ్ధిదారులకు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్

తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగరంలో స్థలాలు ఉన్నవారికి ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల రెండో రెండో విడత పంపిణీ ప్రారంభిస్తామని తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆదిలాబాద్‌లో ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు. రెండో విడతకు సంబంధించిన విధివిధానాలను ఈ నెల 21న ఖరారు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం స్థలాలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్‌లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి తెలిపారు.

## మంత్రి పొన్నం వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు

కాంగ్రెస్ పార్టీకి లేదా ప్రభుత్వానికి పొన్నం వ్యాఖ్యలతో ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. ఈరోజు (మంగళవారం) గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. కులసంఘం మధ్యవర్తిత్వం, వివాహం ద్వారా ఇలాంటి తీవ్రమైన కేసులను పరిష్కరించుకోవాలని పొన్నం అన్నారని తెలిపారు.

### మైనర్ల విషయంలో చట్టపరంగా ఇబ్బందులు తప్పవు..

పొన్నం సూచనలను కాంగ్రెస్ ఖండిస్తోందని మహేశ్ గౌడ్ వ్యాఖ్యానించారు. మైనర్ల విషయంలో చట్టపరంగా ఇబ్బందులు తప్పవని చెప్పుకొచ్చారు. పోక్సో చట్టప్రకారం నిందితులకు కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. నేర పరిశోధనలో నిందితుడి కులం లేదా సామాజిక హోదాతో సంబంధం లేదని తెలిపారు. బండి సంజయ్ ఈ కేసులో కుల రాజకీయాలను తీసుకురావడం దురదృష్టకరమని అన్నారు. ఈ కేసులో ఎవరినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయాల్సిన అవసరం కాంగ్రెస్‌కి ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని తేల్చిచెప్పారు.

### పారదర్శకంగా విచారణ..

'నారీ శక్తి' అని నినాదాలు చేసే బీజేపీ, ఇప్పుడు బాలికపై జరిగిన దాడి విషయంలో మౌనంగా ఉండటం దేనికి సంకేతం..? అని మహేశ్ గౌడ్ ప్రశ్నించారు. బాలిక కుటుంబ సభ్యులను భగీరథ్ బెదిరిస్తున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. నిజమని తేలితే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కేసు విషయంలో ఎలాంటి రాజకీయ జోక్యం, కుల మతాల ప్రభావం లేకుండా పారదర్శకంగా విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. నిందితుడు ఎంతటి శక్తిమంతుడైనా సరే, బాధితురాలికి తాము అండగా నిలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## కోర్టుకు హాజరు కావాలంటూ కవితకు నోటీసులు

కామారెడ్డిలో రైల్‌రోకో నిర్వహించిన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగించడం, నిబంధనలను ఉల్లంఘించడం వంటి కారణాలతో ఆమెతో పాటు మరో 12 మందిపై రైల్వే యాక్ట్‌లోని యూ/సెక్షన్ 147, 74(ఏ) కింద కేసులు నమోదయ్యాయి. ఈ కేసు విచారణలో భాగంగా సికింద్రాబాద్‌లోని సెకండ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు కవితకు సమన్లు జారీ చేసింది. రేపు ఉదయం 10.30 గంటలకు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలని న్యాయస్థానం ఆదేశించింది.

## ఏపీకి 10, తెలంగాణకు 22 టీఎంసీలు కృష్ణా జలాలపై కేఆర్ఎంబీ కీలక నిర్ణయం

ఆగస్టు 15 వరకు ఏపీకి 10 టీఎంసీలు, తెలంగాణకు సాగర్ నుంచి 16, శ్రీశైలం నుంచి 6 టీఎంసీలు వాడుకునేందుకు కేఆర్ఎంబీ అనుమతించింది. హైదరాబాద్‌లోని జలసౌధలో జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలో ఈ మేరకు అంగీకారం కుదిరింది. ఆగస్టు 15 వరకు కోటా: సాగర్‌లో ఆగస్టు 15 వరకు ఏపీకి 10 టీఎంసీల నీటిని కేటాయించగా, తెలంగాణకు సాగర్ నుంచి 16 టీఎంసీలు, శ్రీశైలం నుంచి 6 టీఎంసీల చొప్పున మొత్తం 22 టీఎంసీలను వినియోగించుకునేందుకు కేఆర్ఎంబీ అనుమతించింది. సమావేశంలో కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి సతీష్ కాంబోజ్, తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ రమేశ్ బాబు, ఏపీ జలవనరుల శాఖ ఈఎన్సీ నర్సింహమూర్తి పాల్గొన్నారు. 'ఏపీ ఇప్పటికే ఎక్కువ వాడుకుంది' - తెలంగాణ: సమావేశంలో తెలంగాణ అధికారులు ఏపీ ఇప్పటికే ఎక్కువ నీటిని వాడుకుందని ప్రస్తావించారు. సాగర్‌లో ఏపీకి 10 టీఎంసీలు పోగా మిగిలిన మొత్తం నీరు తమకే చెందుతుందని స్పష్టం చేశారు. అయితే తాగునీటి అవసరాల దృష్ట్యా ఇరు రాష్ట్రాలకు నీటి కేటాయింపులపై సానుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 14న మళ్లీ భేటీ: త్రిసభ్య కమిటీ సమావేశం సాఫీగా సాగిందని ఏపీ ఈఎన్సీ నరసింహమూర్తి తెలిపారు. 'ఆగస్టు 15 వరకు ఏపీ నీటి అవసరాల కోసం 10 టీఎంసీలు, తెలంగాణకు శ్రీశైలం నుంచి 6, సాగర్ నుంచి 16 టీఎంసీలు వినియోగించుకోవచ్చు' అని ఆయన ప్రకటించారు. ఈ నెల 14న జరిగే బోర్డు సమావేశంలో మిగిలిన అంశాలపై చర్చిస్తామని పేర్కొన్నారు. సాగునీటి విడుదల, ఇన్‌ఫ్లోలపై అప్పుడు సమీక్షించనున్నారు.

## సీబీఐ దర్యాప్తునకు ఆదేశం- త్వరలోనే కొత్త తేదీలు ప్రకటిస్తామన్న ఎన్ టీఏ

మే 3న జరిగిన నీట్ యూజీ పరీక్ష రద్దు చేయాలని ఎన్ టీఏ నిర్ణయం- చెల్లించిన ఫీజు రీఫండ్- సీబీఐ దర్యాప్తునకు పూర్తి సహకారం అందిస్తామని వెల్లడి

ఢిల్లీ : నీట్ ప్రశ్నాపత్రం లీక్, పరీక్ష నిర్వహణలో అవకతవకల ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా మే 3న నిర్వహించిన నీట్ యూజీ 2026 పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ పరీక్ష మళ్లీ నిర్వహించాలని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టీఏ) నిర్ణయించింది. త్వరలోనే నీట్ యూజీ పరీక్ష తేదీలు ప్రకటిస్తామని తెలిపింది. ప్రశ్నపత్రం లీకేజీపై కేంద్ర ప్రభుత్వం, సీబీఐ విచారణకు ఆదేశించింది పరీక్ష నిర్వహణలో పారదర్శకతను కాపాడటానికి, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ఎన్ డీఏ వెల్లడించింది. కేంద్ర దర్యాప్తు సంస్థలు, పోలీసు విభాగాల నుంచి అందిన నివేదికల ఆధారంగా పరీక్షా ప్రక్రియలో అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక ఆధారాలు లభించినట్లు తెలిపింది. పరీక్ష పవిత్రత దెబ్బతిన్నట్లు నిర్ధారణ కావడం వల్ల పాత పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ఫీజు రీఫండ్- త్వరలోనే కొత్త తేదీలు

విద్యార్థులకు ఊరటనిచ్చేలా ఇప్పటికే చెల్లించిన పరీక్ష ఫీజును తిరిగి రీఫండ్ చేయనున్నారు. మళ్లీ నిర్వహించే పరీక్ష కోసం విద్యార్థులు ఎలాంటి అదనపు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. ఎన్ టీఏ తన సొంత వనరులతోనే ఈ పరీక్షను నిర్వహించనుంది. రీ-ఎగ్జామ్ తేదీలు, కొత్త అడ్మిట్ కార్డుల వివరాలను త్వరలోనే అధికారిక వెబ్‌సైట్ ద్వారా ప్రకటిస్తారు. పరీక్ష రద్దు వల్ల అభ్యర్థులు, వారి తల్లిదండ్రులకు కలిగే ఇబ్బందిని గుర్తించామన్న ఎన్ టీఏ, వ్యవస్థపై నమ్మకాన్ని నిలబెట్టేందుకు ఈ నిర్ణయం తప్పలేదని పేర్కొంది. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దని, అధికారిక సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని సూచించింది.

సీబీఐ దర్యాప్తు

మరోవైపు నీట్ పరీక్షలో తలెత్తిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కేసును సీబీఐకి అప్పగించింది. సీబీఐ దర్యాప్తునకు పూర్తిస్థాయిలో సహకరిస్తామని ఎన్‌టీఏ తెలిపింది. అందుకు అవసరమైన అన్ని రికార్డులు, పత్రాలు, సమాచారాన్ని అందిస్తామని పేర్కొంది.

# ఆ వరి రకాలు సాగు చేయొద్దు - రైతులకు మంత్రి నాదెండ్ల విజ్ఞప్తి

మొదటి పేజి తరువాయి

మించి నూకలు వస్తున్నాయని విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి పేర్కొన్నారు. దీనివల్ల కొనుగోలులో రైతులకు, మిల్లర్లకు ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. గోనె సంచులపై ఢిల్లీలో చర్చ: ఎక్కువ దిగుబడి వస్తుందనే ఉద్దేశ్యంతో గత రెండేళ్లుగా ఈ రకాలను తక్కువ చేస్తున్నామన్నారు. అయినా పండించిన రైతులు ఇబ్బంది పడకూడదని తప్పని పరిస్థితుల్లో కొనుగోలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వ్యవసాయ అధికారులు సూచించిన ప్రత్యామ్నాయ వరి రకాలను సాగు చేసి సహకరించాలని కోరారు. గోనె సంచులకు ప్రత్యామ్నాయంపై సోమవారం ఢిల్లీలో కేంద్ర అధికారులతో చర్చించనున్నట్లు మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో గన్నీ సంచుల కొరత లేదని 4 కోట్ల సంచులు అవసరం ఉండగా, ముందస్తుగా 8.93 కోట్ల సంచులు సిద్ధం చేశామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులకు అన్ని విధాలా మేలు జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థల నిర్వీర్యం వల్ల రైతులు పడిన కష్టాలు గుర్తించి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అనేక విప్లవాత్మక సంస్కరణలు తెచ్చారు' ప్రస్తుత రబీ సీజన్‌లో ధాన్యం సేకరణ వేగంగా సాగుతోంది. వైఎస్సార్సీపీ ప్రభుత్వంతో పోలిస్తే



57%, గత ఏడాదితో పోలిస్తే 18% అదనంగా ధాన్యం సేకరించాం. ఇప్పటివరకు 19.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొన్నాం' - నాదెండ్ల మనోహర్, పౌరసరఫరాల శాఖ మంత్రి 24 గంటల్లోనే ఖాతాల్లో నగదు: ఖరీఫ్‌లో 48,700 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.11,550 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ధాన్యం కొన్న 24 గంటల్లోనే నగదు జమ చేస్తున్నామని, ఇప్పటివరకు 1.90 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. కేంద్రం ఇచ్చిన లక్ష్యం కంటే అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు చర్యలు తీసుకున్నామని, కేంద్రం కూడా అదనంగా 2 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కొనుగోలుకు అంగీకరించిందని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లాలో టార్గెట్ పెంపు: ఎన్టీఆర్ జిల్లాలో అంచనాలకు మించి దిగుబడి రావడంతో కొంత గందరగోళం ఏర్పడిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లా టార్గెట్‌ను మరో 30 వేల మెట్రిక్ టన్నులు పెంచి 1.50 లక్షల మెట్రిక్ టన్నులకు చేర్చామన్నారు. జిల్లాలో 25 మిల్లులు ఉంటే, బ్రోకన్ రైస్ చేసేవి 5 మాత్రమే ఉన్నాయని, అందుకే ఇతర జిల్లాల మిల్లులకు కూడా ధాన్యం పంపే వెసులుబాటు కల్పించామన్నారు. ధాన్యం రవాణాకు 18 వేల వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేశామని, జిల్లా కలెక్టర్లకు రూ.50 లక్షల చొప్పున నిధులు ఇచ్చామని చెప్పారు. ఇంధనం, గ్యాస్‌పై సమీక్ష: రాష్ట్రంలో ఇంధన సరఫరాపై నిరంతర సమీక్ష చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎల్పీజీ గ్యాస్ డెలివరీ సమయాన్ని వారానికి కాకుండా నాలుగు రోజులకు తగ్గించాలని చమురు కంపెనీలను ఆదేశించామని, రోజుకు 1.83 లక్షల డెలివరీలు జరుగుతున్నాయన్నారు. వాణిజ్య సిలెండర్ల ధర పెరిగినందున మళ్లించేందుకు ప్రయత్నించిన ఏడు ఏజెన్సీలపై చర్యలు తీసుకున్నామని చెప్పారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ నిల్వల కొరత లేదని, డీజిల్ 21 రోజులకు సరిపడా ఉందన్నారు.

# అగ్నిమాపక శాఖలో ఖాళీల భర్తీకి హోంమంత్రి ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

విశాఖపట్నం పశ్చిమ పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రీల భాగస్వామ్యంతో ఫైర్‌స్టేషన్లను ప్రతిపాదించినట్లు హోంమంత్రి అనిత తెలిపారు. అగ్నిమాపక శాఖలో 1,275 ఖాళీలను దశల వారీగా భర్తీ చేయాలని ఆదేశించారు. జాబ్ క్యాలెండర్‌లో ఉన్న 305 పోస్టుల నియామక ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. ఫైర్ సిబ్బంది స్పందన సమయాన్ని 30 నిమిషాల నుంచి 15 నిమిషాలకు తగ్గించాలని మార్గనిర్దేశం చేశారు. పరిశ్రమల సహకారంతో ఫైర్ అవుట్‌పోస్టుల ఏర్పాటును పరిశీలించాలని సూచించారు. ఫైర్ టెండర్ల వినియోగంపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. సెజ్ ప్రాంతాల్లో సమష్టి ఫైర్‌స్టేషన్ల ఏర్పాటుపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. పరిశ్రమల్లో ఫైర్‌సేఫ్టీ అధికారుల నియామకం తప్పనిసరిగా చేపట్టాలని స్పష్టం చేశారు.

### ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్లు తప్పనిసరి చేయాలి..

లైసెన్స్ పొడిగింపులకు ఫైర్‌సేఫ్టీ సర్టిఫికెట్లు తప్పనిసరి చేయాలని హోంమంత్రి అనిత సూచించారు. అడవిలో అగ్నిప్రమాదాల నియంత్రణలో డ్రోన్ల వినియోగంపై దృష్టిసారించాలని ఆదేశించారు. వ్యర్థాలపై సరైన వర్గీకరణ లేకపోవడంతో అగ్నిప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు, ఆస్పత్రులు, అపార్ట్‌మెంట్లలో ఫైర్‌సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. 'ఆపద మిత్ర' తరహాలో యువతకు స్వచ్ఛంద సేవా శిక్షణను విస్తరించాలని సూచించారు. సింగపూర్, స్విట్జర్లాండ్ విపత్తు నిర్వహణ విధానాలపై అధ్యయనం చేయాలని మార్గనిర్దేశం చేశారు. ఛత్తీస్‌గఢ్, చండీగఢ్ నమూనాలను పరిశీలించి నివేదిక




ఇవ్వాలని సూచించారు. అగ్నిమాపక అత్యవసర సేవలను 112 సేవలతో సమన్వయం చేయాలని హోంమంత్రి అనిత ఆదేశాలు జారీ చేశారు.

# ప్రధాని అమృత్ కాలం దేశానికి విషంగా మారింది'- నీట్ రద్దుపై రాహుల్ గాంధీ ఫైర్

మొదటి పేజి తరువాయి

ప్రతిసారీ పేపర్ లీక్ మాఫియా శిక్ష లేకుండా తప్పించుకుంటోందన్న కాంగ్రెస్ అగ్రనేత, చేయని తప్పుకు విద్యార్థులు మాత్రం శిక్ష అనుభవిస్తూనే ఉన్నారని దుయ్యబట్టారు. "నీట్ 2026 పరీక్షను రద్దు చేశారు. 22 లక్షలకు పైగా విద్యార్థుల కఠోర శ్రమ, త్యాగాలు, కలలను ఈ అవినీతి బీజేపీ ప్రభుత్వం నాశనం చేసింది. కొందరు తండ్రులు అప్పులు చేశారు. మరి కొందరు తల్లులు తమ నగలు అమ్ముకున్నారు. లక్షలాది మంది పిల్లలు రాత్రంతా మేల్కొని చదువుకున్నారు. దానికి ప్రతిఫలంగా వారికి పేపర్ లీకులు, ప్రభుత్వ నిర్లక్ష్యం, విద్యారంగంలో వ్యవస్థీకృత అవినీతి ఎదురయ్యాయి. ఇది కేవలం వైఫల్యం మాత్రమే కాదు. ఇది యువత భవిష్యత్తుపై చేసిన నేరం. ప్రతిసారీ పేపర్ లీక్ మాఫియా తప్పించుకుంటుండగా, నిజాయితీపరులైన విద్యార్థులు మాత్రం శిక్షను అనుభవిస్తున్నారు. ఇప్పుడు లక్షలాది మంది విద్యార్థులు మరోసారి అదే మానసిక ఒత్తిడి, ఆర్థిక భారాన్ని భరించనున్నారు. ఒకరి తలరాతను కష్టంతో కాకుండా డబ్బు, పలుకుబడితో నిర్ణయిస్తుంటే ఇక చదువుకు అర్థం ఏముంటుంది? ప్రధానమంత్రి అమృత యుగం దేశానికి విష యుగంగా మారింది."



రాహుల్ గాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నేత

'లోపభూయిష్టమైన వ్యవస్థతో ప్రభుత్వం విద్యార్థులను శిక్షిస్తోంది' మరోవైపు నీట్ రద్దుపై కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. లోపభూయిష్టమైన వ్యవస్థతో ప్రభుత్వం విద్యార్థులను శిక్షిస్తోందని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేంద్రంపై విరుచుకుపడ్డారు. "పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో నీట్ -యూజీ 2026 పరీక్ష మరోసారి రద్దయింది. రేయింబవళ్లు కష్టపడి చదువుకున్న లక్షలాది మంది విద్యార్థులు, పూర్తిగా లోపభూయిష్టమైన వ్యవస్థ కారణంగా శిక్షకు గురవుతున్నారు. ఏటా అదే కుంభకోణం, అవే సాకులు, అదే వేదన. ఈ విద్యార్థుల భవిష్యత్తును ఎవరు నాశనం చేశారు? దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? అవినీతి, అసమర్థత కారణంగా ఇంకెంతమంది యువ మేధావులు ఒత్తిడి, మానసిక వేదనను అనుభవించాల్సి వస్తుంది? నిష్పక్షపాతంగా వైద్య ప్రవేశ పరీక్షను నిర్వహించలేని ఒక దేశం, ఇతరులకు 'నవ భారతం' గురించి నీతులు చెప్పలేదు. లోపభూయిష్టమైన వ్యవస్థ. లోపభూయిష్టమైన జవాబుదారీతనం. లోపభూయిష్టమైన ప్రధాని." అని మాణికం ఠాగూర్ మండిపడ్డారు.

### నీట్ ను రద్దు చేసిన ఎన్ టీఏ

అంతకుముందు నీట్ యూజీ-2026 పరీక్ష రద్దు చేస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (టీూూ) వెల్లడించింది. మే 3న జరిగిన నీట్ యూజీ పరీక్ష ప్రశ్నపత్రం రాజస్థాన్‌లో లీకైనట్లు తేలగా పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. నీట్ పరీక్షను మళ్లీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్న టీూూ, త్వరలో తేదీలు ప్రకటిస్తామని తెలిపింది. మరోవైపు ప్రశ్నపత్రం లీకేజీపై కేంద్ర ప్రభుత్వం జదీ× విచారణకు ఆదేశించింది. టీూూ లెక్కల ప్రకారం, భారత్ లోని 551 నగరాల్లో, విదేశాల్లోని 14 నగరాలను కలిపి సుమారు 5,400కు పైగా కేంద్రాల్లో ఈ పరీక్ష జరిగింది. దీనికి దాదాపు 22.79 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు.

# శబరిమల ఆచారాల్లో సంస్కరణ కావాలని ప్రజలు కోరితే- మేము అంగీకరిస్తాం

మొదటి పేజి తరువాయి



దావూదీ బోహ్రాలతో సహా పలు మతాలు పాటిస్తున్న మత స్వేచ్ఛ పరిధి, విస్తృతికి సంబంధించి దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ అహసానుద్దీన్ అమానుల్లా, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్, జస్టిస్ ప్రసన్న బీ వరాలే, జస్టిస్ ఆర్ మహదేవన్, జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చిలతో కూడిన 9 మంది సభ్యుల విస్తృత రాజ్యాంగ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది.

### రుతుక్రమ వయసే అసలు సమస్య

ఈ కేసులో కొన్ని పక్షాల తరఫున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది విజయ్ హన్సరియా కీలక వ్యాఖ్యలు చేశారు. శబరిమల ఆలయం విషయంలో మహిళలపై ఆంక్షలు విధించడానికి గల ముఖ్య కారణం వారి రుతుక్రమ వయసేనని అన్నారు. "నన్ను ఒక 10 ఏళ్ల బాలికగా పరిగణించండి. నేను కుటుంబంతో కలిసి ఆలయానికి వెళ్తున్నాను. రుతుక్రమం వయసొచ్చిన తర్వాత నేను ఆలయానికి వెళ్లడం నిషిద్ధం" అని హన్సరియా వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నాగరత్న ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "మీరు పదేళ్ల వయసులో ఆలయంలోకి ప్రవేశించడాన్ని నిషిద్ధంగా భావిస్తే అది నిషిద్ధమే. అలా భావించకపోతే ఏదీ కాదు. మీరు దానిని ఎలా చూస్తారన్నదే ప్రశ్న. ఒక భక్తుడు, భక్తుడు కానివారు దానిని ఎలా చూస్తారన్నదే దానిపై ఆధారపడి ఉంటుంది. ప్రతి ఒక్కరూ తమ మనస్సాక్షిని అనుసరించాలి" అని జస్టిస్ నాగరత్న వ్యాఖ్యానించారు. తాను ఒక భక్తుడినే అయినా, కొందరు శబరిమల ఆలయంలోకి రుతుక్రమం అయ్యే మహిళలు ప్రవేశించడం నిషిద్ధమని అంటారని సీనియర్ అడ్వొకేట్ విజయ్ హన్సరియా సుప్రీంకోర్టుకు తెలియజేశారు. శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశాన్ని తన మనస్సాక్షి నిషిద్ధంగా గానీ, కళంకంగా గానీ పరిగణించదని అన్నారు. సామాజిక సంక్షేమం కోసం రూపొందించిన రాష్ట్ర చట్టాన్ని, అది మతపరమైన ఆచారాలను ప్రభావితం చేస్తుందన్న ఏకైక కారణంతో కొట్టివేయకుండా సమర్థించాలని సుప్రీంకోర్టును కోరారు. "ఇది ఒక మతపరమైన ఆచారం. దీనికి సామాజిక సంస్కరణ అవసరం. అయినప్పటికీ రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 2(బి) కింద ఒక చట్టం చేసినప్పటికీ అది ఒక ఆవశ్యక మతపరమైన ఆచారం అనే కారణంతో ఆ చట్టాన్ని కొట్టివేయలేం. ఎందుకంటే ఆర్టికల్ 26 (బి), ఆర్టికల్ 25 (1)తో పాటు ఆర్టికల్ 26ను కూడా ఆ ఆచారం అధిగమిస్తుంది" అని విజయ్ హన్సరియా తెలిపారు.

### సీజేఐ కీలక వ్యాఖ్యలు

ఉదాహరణకు, ఏదైనా రాష్ట్రం అన్ని వయసుల మహిళలను ఆలయంలోకి ప్రవేశాన్ని అనుమతిస్తూ చట్టం చేస్తే అది ఆర్టికల్ 26 (బి)ని ఉల్లంఘిస్తోందనే కారణంతో ఆ చట్టాన్ని కొట్టివేయవచ్చా? అని హన్సరియా సుప్రీంకోర్టు ధర్మాసనాన్ని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సమాధానమిచ్చారు. అలాంటప్పుడు భవిష్యత్తులో న్యాయస్థానాలు తీర్పు వెలువరించడానికి సంకోచిస్తాయని అభిప్రాయపడ్డారు. "ఈ దేశ ప్రజలు తమ ద్వారా ఎన్నికైన ప్రజాప్రతినిధుల ద్వారా శబరిమలలో మహిళల ప్రవేశంపై ఆంక్షల సమస్యకు సామాజిక సంస్కరణలు అవసరమని ఏకతాటిపైకి వచ్చినట్లైతే న్యాయస్థానం దానిని ఒక సామాజిక సంస్కరణగా అంగీకరిస్తుంది. కానీ అది ప్రజల కోరికలకు, అభీష్టానికి వ్యతిరేకంగా ఉంటే న్యాయస్థానం జోక్యం చేసుకుంటుంది" అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు.

# బలపరీక్ష వేళ- అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేలతో సీఎం విజయ్ భేటీ

మొదటి పేజి తరువాయి

ఈ మేరకు ఆ పార్టీ అధినేత టీటీవీ దినకరన్ వెల్లడించారు. అధికార టీవీకే పార్టీకి ఏకపక్షంగా మద్దతు తెలిపి, పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు పార్టీలోని అన్ని పదవుల నుంచి, ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగిస్తున్నట్లు వివరించారు. అతడి విజయం కోసం పని చేసిన కార్యకర్తలు, నమ్మకంతో ఓటు వేసిన ప్రజలకు కామరాజ్ ద్రోహం చేశాడని విమర్శించారు. అసెంబ్లీలో సీఎం విజయ్ నేతృత్వంలోని ప్రభుత్వానికి కామరాజ్ మద్దతు ప్రకటించిన కొన్ని గంటలకే ఏఎంఎంకే అధినేత ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

### జ్యోతిష్యుడికి కీలక పదవి

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తన ఆస్థాన జ్యోతిష్యుడికి ప్రభుత్వంలో కీలక పదవిని కట్టబెట్టారు. రాధన్ పండిట్ వెట్రివేల్‌ను ముఖ్యమంత్రి రాజకీయ వ్యవహారాలకు ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. విజయ్ ముఖ్యమైన పనులను చేపట్టే ముందు వెట్రివేల్‌ను సంప్రదిస్తారని తెలుస్తోంది. ఇటీవల మే 10న మధ్యాహ్నం 3 గంటల 45 నిమిషాలకు ప్రమాణ స్వీకారం అనుకున్నప్పటికీ వెట్రివేల్ సూచనతో ముహూర్తాన్ని ఉదయం 10 గంటలకు విజయ్ మార్చుకోవడం విశేషం. తమిళ రాజకీయాల్లో చాలా కాలం నుంచి వెట్రివేల్ చక్రం తిప్పుతున్నారు. దివంగత సీఎం జయలలిత సైతం ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఈయననే




సంప్రదించేవారని రాజకీయ వర్గాల్లో ప్రతీతి. బీజేపీ, కాంగ్రెస్, డీఎంకే, అన్నా డీఎంకే నేతలకు ఈయన ఆస్థాన జ్యోతిష్యుడిగా మారారు. ఎన్నికలకు చాలాకాలం ముందే విజయ్ జాతకాన్ని విశ్లేషించిన వెట్రివేల్, ఆయనకు రాజకీయాల్లో అదృష్టం కలిసివస్తుందని జోస్యం చెప్పినట్లు తెలిసింది.

### ప్రజలకు ఇబ్బంది కలిగించేవారిపై కఠిన చర్యలు: టీవీకే

మరోవైపు ప్రజలకు అసౌకర్యం కలిగించేలా లేదా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో పార్టీల బ్యానర్లు పెట్టడాన్ని నిషేధిస్తున్నట్లు అధికార టీవీకే పార్టీ నిర్ణయించింది. ఎవరైనా ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కార్యకర్తలకు వార్నింగ్ ఇచ్చింది. పార్టీ ప్రచారాల గురించి కాకుండా, ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది.

# వడదెబ్బతో వ్యక్తి మృతి..



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం మొట్లపల్లి గ్రామం లో విషాదం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం తాళ్లపెల్లి రవి వయస్సు(55) కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుండెవాడు రోజు లాగానే మంగళవారం రోజున కూలి పనికి పోయి వడదెబ్బ తగలడంతో ఇంటికి వచ్చి ఉదయం 9 గంటల 30 నిమిషాలకు మృతి చెందడం జరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన రవి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో జాప్యం
## ఆగ్రహించిన అన్నదాతలు రహదారిపై ధర్నా...





**విజేత మామడ:** మండలంలోని న్యూ సాంగ్వి గ్రామంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి నెలరోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోళ్లు లేక గోనె సంచులు,హమాలీ, లారీల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని న్యూ సాంగ్వి, చందారం గ్రామాల రైతులు న్యూ సాంగ్వి ఎక్స్ రోడ్ వద్దమంచిర్యాల నిర్మల్ రహదారిపై రెండు గంటలకు పైగా బైఠాయించి రాస్తారోకో చేయడంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. బస్తాకి నాలుగు కిలోల కోత విధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక తహసీల్దార్ శ్రీనివాసరావు రైతుల వద్దకు చేరుకొని సమస్యలు పరిష్కరించి కొనుగోళ్లు వేగవంతం చేస్తామని హామీ ఇచ్చి రైతులను శాంతిపజేయడంతో సమస్య సద్దుమణిగింది.

## మొగుళ్లపల్లి మార్కెట్ గోధుమును
## సందర్శించిన భూపాలపల్లి ఎమ్మెల్యే..



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలోని మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ గోదాంను సందర్శించిన భూపాలపల్లి శాసనసభ్యులు లి గండ్ర సత్యనారాయణ రావులి .ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రైతులు పండించిన మొక్కజొన్న ధాన్యం రవాణా,నిల్వ,హమాలీ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే ఫోన్ లో మాట్లాడారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మొక్కజొన్న దిగుబడులను సరైన సమయంలో తరలించి నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని,రైతులకు నష్టం వాటిల్లకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. హమాలీ చార్జీలు, రవాణా సమస్యలు,గోదాంల సామర్థ్యం వంటి అంశాలను ప్రత్యేకంగా పరిశీలించి రైతులకు ఎటువంటి ఆలస్యం లేకుండా సేవలు అందించాలని కోరారు.రైతుల కష్టానికి తగిన గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి గుమ్మడి శ్రీదేవి , వైస్ చైర్మన్ ఎండి రఫి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు, (మాజీ సొసైటీ చైర్మన్ ) జిల్లా నాయకులు పోలినేని లింగారావు స్థానిక ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లి. నూతన
## బ్రాంచ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్..



**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన భూపాలపల్లి శాసనసభ్యులు లి గండ్ర సత్యనారాయణ రావులి .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సహకార బ్యాంకులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలుగా నిలుస్తాయని అన్నారు.రైతులు,మహిళా సంఘాలు,చిన్న వ్యాపారులు సులభంగా రుణ సదుపాయాలు పొందేందుకు ఈ కొత్త బ్రాంచ్ ఉపయోగపడుతుందని తెలిపారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలు మరింత చేరువ కావడం ద్వారా ఆర్థికాభివృద్ధికి దోహదం అవుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో సహకార బ్యాంకుల పాత్ర ఎంతో కీలకమని,రైతులకు అవసరమైన సమయంలో ఆర్థిక సహాయం అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.ప్రజలు డిజిటల్ బ్యాంకింగ్ సేవలను వినియోగించుకొని పొదుపు అలవాటు పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి
# చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కలపల్లి రాజు, జిల్లా నాయకులు లింగారావు, మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ-రవీందర్ స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

**విజేత:మొగుళ్ళపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లామొగుళ్ళ పల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 33 మంది లబ్ధిదారులకు 11,21,500/- రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను భూపాలపల్లి శాసనసభ్యులు లి గండ్ర సత్యనారాయణరావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఆపద్బాంధవంగా నిలుస్తోందన్నారు.అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి సహాయం అందించడం జరుగుతోందని తెలిపారు. పార్టీలకతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరుగుతుందన్నారు.గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కేవలం బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలకే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ప్రజల కష్టసుఖాల్లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని,ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో

# మేరు (దర్జీ) కులస్తులంటే ప్రభుత్వానికి ఎందుకింత చిన్నచూపు

**మేరు కులస్తులకు ప్రభుత్వం నుండి ఆసరా కల్పించాలి.**

**ఇబ్రహీంపట్నం కాంగ్రెస్**

**సీనియర్ నాయకులు తాళ్లపల్లి కృష్ణ.**

**విజేత, ఇబ్రహీంపట్నం :-** మేరు కులస్తులు జీవనోపాధి కోల్పోతున్నారని ప్రభుత్వం మేరు కులస్తులని వెంటనే గుర్తించి ఆదుకోవాలని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాళ్లపల్లి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మేరు కులస్తులు జీవనోపాధి కోల్పోవడమే కాకుండా ఆరోగ్యరీత్యా 40 సంవత్సరాలు పైబడితే శారీరక మానసిక అనేక రుగ్మతలకు గురవుతున్నారని కంటిచూపు కోల్పోవడం, కాళ్ల నొప్పులు, వెన్నుముక సమస్య ఇలా అనేక సమస్యలతో బాధపడుతూ జీవనం కొనసాగిస్తున్నారని ప్రభుత్వం మేరు కులస్తులని చిన్నచూపు చూడడమే కాకుండా మేరు కులస్తుల రాజ్యాధికారాన్ని కల వస్తుందని ఇతర కులాలకు కుట్టుమిషన్లు పంచుతూ మేరు కులస్తులను జీవనోపాధి లేకుండా చేసి కించపరిచే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. కాబట్టి వెంటనే మేరు కులస్తులకు ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మిషన్లు పంపిణీ చేసి ప్రభుత్వం మేరు కులస్తులని ఆదుకోవాలని మా వృత్తి బట్టలు కుట్టడం ఒక మనిషి మానాన్ని



కాపాడే వృత్తి మాది వేరొకరు కుట్టకుండా మా కులస్తులు బట్టలు కుట్టుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, మేరు కులస్తులకు బిసి కార్పొరేషన్ తరఫున లోన్లు శాంక్షన్ చేసి వారికి ప్రభుత్వం నుండి చేయూతనివ్వాలని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మేరు కులస్తులు ఒక కుటుంబంలో దర్జీ పని చేసే ప్రతి ఒక్కరు ఎమ్మార్వో ఆఫీస్ లో మిషన్ల కొరకై జీవనోపాధి ఆసరా పింఛన్ల కొరకై దరఖాస్తు చేసుకొని ఆ యొక్క దరఖాస్తులను అక్కడ ఉన్న మేరు సంఘం కుల పెద్దకు ఇస్తే ప్రభుత్వంతో చర్చించి మిషన్లు ప్రభుత్వం నుండి ఇతర ఆసరా ఇప్పించడానికి ముందుకెళ్తామని మేర కులస్తులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు. ప్రభుత్వం మన కుట్టు మిషన్లను మన వృత్తిని ముస్లింలకు, అన్ని కులస్తులకు అందజేస్తూ మన కులస్తులను అవమానపరిచే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. కాబట్టి మనమందరం ఐక్యంగా ఉండి మన మేరు కులం ప్రతి ఒక్కరికి బట్టలు కుట్టి లీడర్లను చేస్తే మనని చిన్నచూపు చూస్తున్నారు. మన విలువలు వాళ్లకు తెలియకుండా ఉన్నాయి. ప్రభుత్వ మాత్రం మనల్ని చిన్నచూపు చూస్తుంది అన్ని కులాలకు మిషిన్లు పంచుతూ మనకు రావలసిన సంపదను ఇతరులు సంపాదించుకునేలా చేసి మనకు అన్యాయం చేస్తున్నందున మనమందరం ఐక్యమత్యంగా ఉండి ఈ కుట్టు మిషన్ల కొరకై దరఖాస్తు చేసుకుందాం ప్రభుత్వం నుండి ఆసరా పొందుదాం అని తాళ్లపల్లి కృష్ణ తెలిపారు.

# అత్యంత వైభవోపేతంగా శ్రీ హనుమాన్ జన్మోత్సవ వేడుకలు



**శ్రీ అభయాంజనేయ స్వామి వారికి విశేష అభికాలు,**

**పత్రపుష్పార్చనలు, ఆరాధనలు..**






**విజేత,జనగామ ప్రతినిధి :** హనుమాన్ జయంతి పురస్కరించుకొని శ్రీరాంనగర్ కాలనీ, మూలబావి శ్రీ హనుమత్ రామనాథ సహిత శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం హనుమాన్ జన్మోత్సవ వేడుకలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు.దేవాలయ ప్రధానార్చకులు డా.మోహనకృష్ణ భార్గవ వైదిక నేతృత్వంలో ప్రాతఃకాల ఆరాధనలతో మొదలుకొని గణపతిపూజ, పుణ్యాఃవచనం, రక్షాబంధన, నవకలశ స్థాపన, కలశారాధనలు, అనంతరం భక్తులతో సామూహికంగా కలశాలతో దేవాలయ పరిక్రమణ, అనంతరం శ్రీ అభయాంజనేయ స్వామి వారికి పంచామృతాలు, ఫలరసాలు, ఓషదులతో, నవకలశాలతో విశేష అభిషేకాన్ని నిర్వహించారు. అభిషేకానంతరం స్వామి వారికి వస్త్రాలంకరణ, పుష్పమాలాంకణలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం స్వామి వారికి చందన పత్రపుష్ప అష్టోత్తర శతనామార్చనలు నిర్వహించారు. దేవాలయ ప్రాంగణమంతా రామనామం, హనుమాన్ నినాదాలతో మారుమ్రోగింది. మహానీరాజనం, మహామంత్రపుష్పం, మహాభోగము అనంతరం భక్తులకు వేద మహాదాశీర్వచనం, తీర్థప్రసాదాలు వితరణ అందించారు.. భక్తులు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పండితులు మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ హనుమాన్ ధైర్యానికి, శక్తికి, పరాక్రమానికి, భక్తికి, సహనానికి, జ్ఞానానికి, చైతన్యానికి ప్రతీక అన్నారు. హనుమాన్ ఆరాధన బుద్ధి, బలం, యశస్సు, కీర్తి పెంపొందుతాయన్నారు. హనుమాన్ జన్మోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందాడి యాదగిరి, యెలసాని కృష్ణమూర్తి, రాంబాబు, తూముకుంట్ల ఉమాకర్, సత్యనారాయణ, రమేష్ తదితరులు మరియు మహిళా భృందం, యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నేలతల్లికి నిప్పు మానవాళి మనుగడకే ముప్పు



**వ్యవసాయ వ్యర్థాల దహనం..**

**అవని అస్తిత్వానికే పెను ప్రమాదం**

**వ్యవసాయం అంటే కేవలం పంట**

పండించడం మాత్రమే కాదు... నేల సారాన్ని కాపాడుకోవడం కూడా. ఆధునిక వ్యవసాయంలో వేగం పెరిగిన కొద్దీ, నేలతల్లి గుండెల్లో మంటలు రాజుకుంటున్నాయి. పంట కోతల అనంతరం మిగిలే గడ్డి, మోడులను తగులబెట్టడం రైతుకు తక్షణ పరిష్కారంలా అనిపించవచ్చు. కానీ దీర్ఘకాలంలో ఇది భూమిని నిస్సారంగా మార్చే ఒక ప్రమాదకర ధోరణి గడ్డి మంటల్లో కాలిపోతున్నది కేవలం వ్యర్థం కాదు; అది భూసారం, సూక్ష్మజీవుల జీవం, రైతు ఆర్థిక భవిష్యత్తు మరియు పర్యావరణ సమతుల్యత. నేలతల్లికి నిప్పు పెట్టడం అంటే మన మనుగడనే బూడిద చేసుకోవడం.

**బూడిదవుతున్న భూసారం**

దేశవ్యాప్తంగా ఏటా సుమారు 50 కోట్ల టన్నుల పంట అవశేషాలు వెలువడుతుంటే, అందులో అధిక భాగం మంటల్లోనే కలిసిపోతోంది. తెలుగు రాష్ట్రాల్లో వరి, మొక్కజొన్న, పత్తి, చెరకు అవశేషాలను కాల్చడం వల్ల వేల కోట్ల విలువైన సేంద్రియ సంపద వృథా అవుతోంది. నష్టం అంచనాబి : ఒక ఎకరం వరి గడ్డిని కాల్చడం వల్ల సుమారు 25 కిలోల నత్రజని, 5 కిలోల భాస్వరం, 60 కిలోల పొటాషియంతో పాటు కీలకమైన సూక్ష్మపోషకాలు గాల్లో



కలిసిపోతాయి.

ఆర్థిక భారం : ఈ పోషకాలను మళ్లీ రసాయన ఎరువుల రూపంలో కొనుగోలు చేయడానికి రైతుకు అదనపు ఖర్చు తప్పదు. అంటే చేతిలో ఉన్న బంగారాన్ని కాల్చేసి, తిరిగి అప్పు చేసి కొనుక్కోవడం లాంటిదే ఈ పరిస్థితి.

**నేల నిర్జీవం దిగుబడిపై ప్రభావంబి**

మంటలు పెట్టినప్పుడు భూమి ఉపరితల ఉష్ణోగ్రత 400శీజ దాటుతుంది.

దీనివల్ల నేలకు జీవం పోసే వానపాములు, హితకారి బ్యాక్టీరియా, శిలీంద్రాలు నాశనమవుతాయి. సూక్ష్మజీవులు లేని నేల 'జీవం లేని శవం' వంటిది. అటువంటి నేలపై ఎంత ఎరువు వేసినా మొక్కలకు పూర్తి స్థాయిలో అందదు, ఫలితంగా దిగుబడి క్రమంగా పడిపోతుంది.

**విషతుల్యమవుతున్న గాలి**

పంట దహనం వల్ల కార్బన్ మోనాక్సైడ్, మీథేన్, నైట్రస్ ఆక్సైడ్ వంటి విషవాయువులు విడుదలవుతాయి.

ఇది గాలి నాణ్యతను దెబ్బతీసి ఆస్తమా, ఊపిరితిత్తుల వ్యాధులు మరియు గుండె సంబంధిత సమస్యలకు దారితీస్తుంది.

మన పొలంలో పెట్టిన మంట వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రజల ఆరోగ్యాన్ని కూడా పణంగా పెడుతోంది.

**రైతు ఎందుకు కాల్చుతున్నాడు ?**

రైతును నిందించే ముందు అతని ఇబ్బందులను అర్థం చేసుకోవాలి:

యంత్రాలతో కోతలు కోసినప్పుడు గడ్డిని తొలగించడానికి కూలీల కొరత. రెండో పంట వేయడానికి సమయం తక్కువగా ఉండటం. గడ్డిని తొలగించే యంత్రాల అద్దె భారంగా మారడం. ఈ అనివార్య పరిస్థితుల్లో 'అగ్గిపెట్టె' అతనికి సులభమైన, చౌకైన మార్గంలా కనిపిస్తోంది.

పరిష్కార మార్గాలు: కాల్చడం వద్దు.. కలిపి దున్నడం ముద్దు!

యంత్రీకరణ : సూపర్ సీడర్, రోటావేటర్, హ్యాపీ సీడర్ వంటి యంత్రాల ద్వారా గడ్డిని నేలలోనే కలిపి దున్నవచ్చు. ప్రభుత్వాలు గ్రామ స్థాయిలో 'కస్టమ్ హైరింగ్ సెంటర్లను' బలోపేతం చేసి, రైతులకు తక్కువ అద్దెకు ఈ యంత్రాలను అందించాలి.

బయో డీకంపోజర్లు : 'పూసా డీకంపోజర్' వంటి బయో ఎంజైమ్‌లను పిచికారీ చేస్తే 15-20 రోజుల్లోనే గడ్డి కుళ్లిపోయి సేంద్రియ ఎరువుగా మారుతుంది. ఇది భూసారాన్ని పెంచుతుంది.ఆదాయ వనరుగా గడ్డి: గడ్డిని బేలర్ల ద్వారా కట్టలుగా కట్టి బయోమాస్ విద్యుత్ కేంద్రాలు, పేపర్ మిల్లులు, పశుగ్రాస పరిశ్రమలకు విక్రయించే వ్యవస్థను అభివృద్ధి చేయాలి. దీనివల్ల రైతుకు అదనపు ఆదాయం లభిస్తుంది.ప్రభుత్వప్రోత్సాహకాలు: పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలిపే రైతులకు ఎకరాకు కొంత నగదు ప్రోత్సాహకం లేదా 'కార్బన్ క్రెడిట్స్' అందించడం ద్వారా వారిని ప్రోత్సహించవచ్చు. జరిమానాలు, కేసులు సమస్యకు శాశ్వత పరిష్కారం కావు. రైతుకు అవగాహన కల్పించడమే కీలకం. భూమి మనకు ఆస్తి మాత్రమే కాదు, అది రాబోయే తరాలకు మనం ఇవ్వాల్సిన జీవనాధారం. ఈరోజు మనం కాల్చేది గడ్డిని కాదు... రేపటి తరాల భవిష్యత్తును పంట అవశేషాలను కాల్చొద్దు..భూమి ప్రాణాన్ని బూడిద చేయొద్దు! జి. అజయ్ కుమార్ వ్యవసాయ నిపుణులు

## జన్మోత్సవాన మళ్ళీ పూజలందుకున్న అంజన్న...



**విజేత మామడ:** మండలంలోని పొన్కల్ గ్రామంలో గోదావరి తీరంలో సదర్మాట్ నిర్మాణంతో ముంపునకు గురైన నాగదేవత, హనుమాన్ మందిరాలు ఎగువన నదీ ప్రవాహం తగ్గిపోవడం వలన ఇటీవల మళ్ళీ బయటకు రావడం జరిగింది. కాగా మంగళవారం రోజున హనుమాన్ పెద్ద జన్మోత్సవం సందర్భంగా బయటకువచ్చిన హనుమాన్ మందిరంలో నంది, శివలింగాలకు అర్చకులు,భక్తులు ప్రత్యేక గోదావరి నదీజలాలతో శుద్ధిగావించి,హనుమాన్ విగ్రహానికి పంచామృత అభిషేకం నిర్వహించి సింధూరం పూసి పూలమాలలు వేసి వేదమంత్రోత్సరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు రవికాంత్ జోషి,రాఘవులు,ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పగంగారెడ్డి, కొరిపెల్లి ముత్యంరెడ్డి, సుధాకరరెడ్డి, కొండ్ర రాజారెడ్డి బాలరాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## బస్ కోసం ధర్నా చేసిన గ్రామస్తులు



**విజేత ఇల్లంతకుంట:** మండలంలోని పెద్దలింగాపురం గ్రామంలో సిరిసిల్ల డిపోకి చెందిన ఆర్టీసీ బస్సును మా గ్రామంలోని బస్టాండ్ కూడలి వద్దకు వచ్చి వెళ్లాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య మాట్లాడుతూ మండలంలోని అతి పెద్ద గ్రామం పెద్దలింగాపూర్ గ్రామానికి గతంలో సిరిసిల్ల డిపోకి చెందిన ఆర్టీసీ బస్సు సిరిసిల్ల నుంచి వయా పెద్దలింగాపూర్ మీదుగా ఇల్లంతకుంట వెళ్లేది.గతంలో వచ్చిన రూట్ మ్యాప్ ప్రకారంగా బస్టాండ్ మీదుగా వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎఐఎంఐఎం, బీజేపీ అప్రకటిత అనుబంధం : ఓట్ల చీలిక రాజకీయాలు

భారత ఎన్నికల రాజకీయాల్లో గత దశాబ్ద కాలంగా ఒక ముఖ్యమైన వ్యూహం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రత్యక్షంగా గెలవలేని ప్రాంతాల్లో ప్రతిపక్ష ఓట్లను చీల్చడం, మైనారిటీ వర్గాల రాజకీయ ఐక్యతను బలహీనపరచడం, ప్రాంతీయ పార్టీల సామాజిక ఆధారాలను దెబ్బతీయడం ద్వారా అధికారాన్ని సాధించే రాజకీయ పద్ధతి బలపడింది. ఈ చర్చలో ఎక్కువగా ప్రస్తావనకు వస్తున్న పార్టీ అల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్, అంటే ఎఐఎంఐఎం. అధికారికంగా ఈ పార్టీ భారతీయ జనతా పార్టీకి తీవ్ర వ్యతిరేకి అని ప్రకటించుకున్నా, ఎన్నికల ఫలితాల విశ్లేషణ చూస్తే అనేక రాష్ట్రాల్లో ఎఐఎంఐఎం పోటీ వల్ల బీజేపీకి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా లాభం జరిగిన ఉదాహరణలు అనేకం పెరుగుతున్నాయి. ఎఐఎంఐఎం 2014కు ముందు ప్రధానంగా హైదరాబాద్ పాతనగరానికి మాత్రమే పరిమితమైన ప్రాంతీయ పార్టీ. అసదుద్దీన్ ఒవైసీ కుటుంబ ఆధిపత్యంలో నడిచే ఈ పార్టీ తెలంగాణ బయట పెద్దగా ప్రభావం చూపలేదు. కానీ 2014 తర్వాత పరిస్థితి ఒక్కసారిగా మారింది. మహారాష్ట్ర, బీహార్, ఉత్తరప్రదేశ్, గుజరాత్, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో పార్టీ వేగంగా అభ్యర్థులను నిలబెట్టడం ప్రారంభించింది. ఈ విస్తరణను పార్టీ "జాతీయ రాజకీయ విస్తరణ"గా ప్రచారం చేసినా, ప్రతిపక్షాలు మాత్రం దీన్ని "ఓట్ల చీలిక వ్యూహం"గా విమర్శించాయి. 2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ఈ చర్చను మరింత వేడెక్కించాయి. ముర్షిదాబాద్, మాల్దా, ఉత్తర్ దినాజ్‌పూర్ వంటి ముస్లిం జనాభా అధికంగా ఉన్న జిల్లాల్లో ఎఐఎంఐఎం అభ్యర్థులు గెలవకపోయినా వేల సంఖ్యలో ఓట్లు సాధించారు. అనేక నియోజకవర్గాల్లో తృణమూల్ కాంగ్రెస్ ఓటమి మార్జిన్ కంటే ఎఐఎంఐఎం సాధించిన ఓట్లు ఎక్కువగా ఉండటం రాజకీయ విశ్లేషణలకు దారి తీసింది. కాండి వంటి నియోజకవర్గాల్లో ఇది స్పష్టంగా కనిపించింది. ఈ పరిస్థితిని ఉపయోగించుకుని బీజేపీ తక్కువ ఓట్ల తేడాతో సీట్లు దక్కించుకుంది. ఇది బెంగాల్‌కే పరిమితం కాదు. 2022 ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో కూడా ఇదే వాదన బలంగా వినిపించింది. బిజ్నార్, నకూర్, కుర్సీ, సుల్తాన్‌పూర్ వంటి నియోజకవర్గాల్లో ఎఐఎంఐఎం సాధించిన ఓట్లు సమాజ్‌వాదీ పార్టీ-రాష్ట్రీయ లోక్ దళ్ కూటమి ఓటమి మార్జిన్ కంటే ఎక్కువగా ఉండటాన్ని రాజకీయ విశ్లేషకులు గుర్తించారు. అనేక సీట్లలో బీజేపీ విజయం చాలా తక్కువ తేడాతో వచ్చిన నేపథ్యంలో, ముస్లిం ఓట్ల విభజన అధికార పార్టీకి లాభించిందనే విమర్శలు కూడా వచ్చాయి. 2020 బీహార్ ఎన్నికల్లో సీమాంచల్ ప్రాంతంలో ఎఐఎంఐఎం ఐదు సీట్లు గెలిచింది. ఇది పార్టీకి ఒక రాజకీయ విజయంలా కనిపించినా, విస్తృత రాజకీయ సమీకరణంలో మాత్రం మహాగట్‌బంధన్‌కు నష్టం జరిగిందని విశ్లేషణలు వెలువడ్డాయి. కిషన్‌గంజ్, అరరియా, పూర్నియా ప్రాంతాల్లో ముస్లిం-దళిత-పేద వర్గాల ఓట్లు విడిపోవడం వల్ల ఎన్‌డిఏ కూటమి పరోక్ష లాభం పొందిందని అప్పట్లో జనతాదళ్ యునైటెడ్, రాష్ట్రీయ జనతాదళ్ నాయకులే విమర్శించారు. ఢిల్లీ ఎన్నికల్లో కూడా ముస్తఫాబాద్ వంటి నియోజకవర్గాల్లో ఇదే ఆరోపణలు వినిపించాయి. ఎఐఎంఐఎం సాధించిన ఓట్లు ప్రత్యక్షంగా ఆమ్ ఆద్మీ పార్టీ లేదా కాంగ్రెస్‌కు తగ్గి, బీజేపీకి ప్రయోజనం చేకూర్చాయనే చర్చ జరిగింది. గుజరాత్ ఎన్నికల్లో కూడా కొన్ని పట్టణ ముస్లిం ప్రాంతాల్లో ఎఐఎంఐఎం పోటీ ప్రతిపక్ష ఓట్ల విభజనకు దోహదపడిందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో అత్యంత ఆసక్తికరమైన ప్రశ్న ఏమిటంటే కేంద్ర దర్యాప్తు సంస్థల వ్యవహారం. దేశంలో కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, ద్రవిడ మున్నేట్ర కళగం, శివసేన, సమాజ్‌వాదీ పార్టీ వంటి దాదాపు అన్ని ప్రతిపక్షాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, ఇన్కమ్ టాక్స్ దాడులు జరిగాయి. కానీ ఎఐఎంఐఎంపై అలాంటి ఒత్తిడి తక్కువగా కనిపించిందనే విమర్శలు ఉన్నాయి. దీనిని ప్రతిపక్షాలు "రాజకీయ ఎంపిక "గా ప్రతిపక్షాలు, రాజకీయ విశ్లేషకులు, సాధారణ ప్రజలు అభివర్ణిస్తున్నారు. అయితే దీనికి ప్రత్యక్ష ఆధారాలు మాత్రం ఇప్పటివరకు బహిర్గతం కాలేదు. అయినప్పటికీ రాజకీయాల్లో "ఎవరిపై దాడి జరుగుతుంది, ఎవరిని వదిలేస్తారు" అనే అంశం కూడా ప్రజల్లో అనుమానాలకు కారణమవుతోంది. బీజేపీ రాజకీయ వ్యూహంలో మరో ముఖ్యమైన అంశం ధ్రువీకరణ రాజకీయాలు. ఒకవైపు హిందుత్వ భావజాలాన్ని బలపరుస్తూ మెజారిటీ ఓటర్లను ఏకం చేయడం, మరోవైపు ముస్లిం రాజకీయ ప్రతినిధిత్వాన్ని ప్రత్యేక గుర్తింపుతో విభజించడం అనే ద్వంద్వ వ్యూహం అనేక ఎన్నికల్లో కనిపించింది. ఈ పరిస్థితిలో ఎఐఎంఐఎం వంటి పార్టీలు బీజేపీకి రాజకీయంగా "సౌకర్యవంతమైన ప్రత్యర్థులు"గా మారుతున్నాయనే అభిప్రాయం కొందరిలో బలపడింది. ఎందుకంటే ముస్లిం గుర్తింపు ఆధారిత రాజకీయాలు పెరిగిన కొద్దీ హిందూ ఓట్ల ధ్రువీకరణ కూడా బలపడే అవకాశం ఉంటుంది. అయితే మరోవైపు ఎఐఎంఐఎం వాదన కూడా పూర్తిగా విస్మరించలేం. తమకు స్వతంత్ర రాజకీయ హక్కు ఉందని, ముస్లింలు కేవలం "వోటు బ్యాంక్" కాదని, తమ స్వరాన్ని తామే



వినిపించుకోవాలని పార్టీ చెబుతోంది. కాంగ్రెస్, తృణమూల్, సమాజ్‌వాదీ పార్టీలు ముస్లింల ఓట్లు తీసుకున్నా సరైన రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వలేదని ఎఐఎంఐఎం ఆరోపిస్తుంది. ఈ వాదనలో కూడా కొంత వాస్తవం ఉంది. ఎందుకంటే అనేక లౌకిక పార్టీలు ముస్లింలను కేవలం ఎన్నికల సమయంలోనే గుర్తు చేసుకుంటున్నాయనే విమర్శ కూడా చాలా కాలంగా వినపడుతుంది. కానీ, భారత రాజకీయ వాస్తవికతలో ఫలితాలే ముఖ్యం. ఒక పార్టీ ఉద్దేశం ఏదైనా కావచ్చు, కానీ దాని రాజకీయ చర్యల వల్ల ఎవరికి లాభం జరుగుతోంది అన్నదే చివరికి కీలకం అవుతుంది. గత దశాబ్దం ఎన్నికల గణాంకాలు పరిశీలిస్తే, ఎఐఎంఐఎం పోటీ చేసిన అనేక ప్రాంతాల్లో బీజేపీ ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా లాభపడిందనే అభిప్రాయానికి బలం లభిస్తోంది. ఇదే కారణంగా "రహస్య మిత్రత్వం" ఆరోపణలు తరచుగా వెలువడుతున్నాయి. భారత ప్రజాస్వామ్యంలో గుర్తింపు రాజకీయాలు, మత ధ్రువీకరణ, ఓట్ల చీలిక వ్యూహాలు పెరిగే కొద్దీ అసలు ప్రజా సమస్యలు వెనుకబడుతున్నాయి. నిరుద్యోగం, ధరల పెరుగుదల, విద్య, ఆరోగ్యం, రైతు సంక్షోభం వంటి అంశాలపై ఎన్నికలు జరగాల్సిన చోట ఇప్పుడు మత సమీకరణాలే ప్రధాన రాజకీయ ఆయుధాలుగా మారుతున్నాయి. ఇదే ప్రజాస్వామ్యానికి పెద్ద ప్రమాదం. డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్. ramkishore.1504@gmail.com..

# సరస్వతి అంత్య పుష్కరాల విద్యుత్ ఏర్పాట్లను పరిశీలించిన ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్..



**విజేత:జయశంకర్ భూపాలపల్లి :** ఈ నెల 21వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విద్యుత్ ఏర్పాట్లను ఈ నెల 15 వరకు పూర్తి చేయాలని తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాళేశ్వరం వద్ద జరుగుతున్న పుష్కరాల ఏర్పాట్లను సీఎండీ స్వయంగా పరిశీలించారు. ఇందులో భాగంగా పుష్కర ఘాట్, బస్టాండ్ ప్రాంతం, పార్కింగ్ ఏరియా భక్తులు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రాంతాలలో జరుగుతున్న విద్యుత్ పనులను నేరుగా పర్యవేక్షించారు. తాత్కాలిక విద్యుత్ లైన్లు, స్ట్రీట్ లైటింగ్, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ భద్రతా చర్యలు, నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం తీసుకుంటున్న చర్యలపై అధికారులతో మాట్లాడారు ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ, పుష్కరాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు నిరంతరాయంగా, సురక్షితంగా విద్యుత్ సరఫరా అందించేందుకు ఎన్‌పీడీసీఎల్ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని తెలిపారు. విద్యుత్ సంబంధిత పనులలో అధిక భాగం ఇప్పటికే పూర్తయ్యాయని, మిగిలిన పనులన్నింటిని ఈ నెల 15వ తేదీ లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాల సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయాలు తలెత్తకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉండాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా విద్యుత్ భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీఎండీ వెంట సీఈ రాజు చౌహన్, ఎస్ఈ ములుగు బేతి బిక్షపతి, కాటారం డీఈ ఆపరేషన్ నాగరాజు, డీఈ టెక్నికల్ జగదీశ్, డీఈ (ఎంఆర్టీ & సి) సదానందం తదితరులు పాల్గొన్నారు

# భౌరంపేట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఘన సన్మానం

### జిల్లా టాపర్‌కు రూ.50 వేల నగదు ప్రోత్సాహకం

### అందజేసిన మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ డివిజన్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల విడుదలైన 10వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ సందర్భంగా శాలువాలతో సత్కరించి నగదు పురస్కారాలు అందజేశారు.మేడ్చల్ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన భౌరంపేట్ ఇందిరమ్మ కాలనీకి చెందిన విద్యార్థి లక్ష్మీనారాయణకు రూ.50,000 నగదు బహుమతి అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే మండల స్థాయిలో మూడో ర్యాంక్ సాధించిన విద్యార్థికి రూ.30,000 నగదు ప్రోత్సాహకాన్ని ప్రదానం చేశారు.అదేవిధంగా 500కు పైగా మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున, 490కు పైగా మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున నగదు బహుమతులు అందజేసి వారి ప్రతిభను కొనియాడారు.ఈ సందర్భంగా నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల, కృషితో చదివితే ఉన్నత శిఖరాలను



అధిరోహించవచ్చని అన్నారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం భౌరంపేట్ ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్తులో కూడా విద్యార్థులకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, నాయకులు మన్నే శేఖర్ ముదిరాజ్, మిద్దెల మల్లారెడ్డి, కటకం విరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం రవాణాకు లారీలు సమకూర్చని కాంట్రాక్టర్ పై కేసు నమోదు

### మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సమావేశం




**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియకు ఆటంకాలు కలిగేలా వ్యవహరిస్తున్న వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. ధాన్యం రవాణాకు లారీలు సమకూర్చని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేయాలని ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో ప్రభుత్వ సలహాదారు, కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల నుండి నిర్దేశిత రైస్ మిల్లులకు ధాన్యం తరలించేందుకు సకాలంలో లారీలు సమకూర్చని ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా పలు చోట్ల రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తోందని, రైతుల ప్రయోజనాలను కాపాడే విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని తేల్చి చెప్పారు. బాల్కొండ సెక్టార్ లో కొనుగోలు కేంద్రాలకు వాహనాలను సమకూర్చడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్ తీరును తీవ్రంగా పరిగణిస్తూ, సదరు కాంట్రాక్టర్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖకు లిఖిత పూర్వకంగా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అన్ని కొనుగోలు కేంద్రాలకు సరిపడా సంఖ్యలో లారీలను సమకూర్చాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా కొనసాగేలా రైస్ మిల్లర్లు కూడా పూర్తి స్థాయిలో సహకరించాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాల్సిన గురుతర బాధ్యత మిల్లర్లపై కూడా ఉందన్నారు. సరిపడా హమాలీలను సమకూర్చుకుని మిల్లుల వద్ద వెంటవెంటనే ధాన్యం అన్ లోడింగ్ జరిగేలా చొరవ చూపాలని మిల్లర్లకు సూచించారు. కడ్తా, తరుగు పేరుతో ఎవరైనా రైతులను నష్టపరిచే చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. అవసరమైతే నిజామాబాద్ మార్కెట్ యార్డులో పని చేస్తున్న హమాలీ కార్మికుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ధాన్యం లోడింగ్, అన్ లోడింగ్ కు ఎక్కడ కూడా ఇబ్బందులు కలుగకుండా ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో పని చేయాలని సూచించారు.



**రైతులు శుభ్రపరచిన ధాన్యాన్ని తేవాలి**

కాగా, కొనుగోలు కేంద్రాలకు రైతులు శుభ్రపరచిన ధాన్యాన్ని తరలించి పూర్తి స్థాయిలో ప్రభుత్వం ప్రకటించిన మేరకు మద్దతు ధర పొందాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి కోరారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి, శుభ్రపరచిన ధాన్యాన్ని తెస్తే, ఎలాంటి తరుగు, కోత లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తారని అన్నారు. ఈసారి రబీలో ఆశించిన దానికంటే ఎక్కువగా మొక్కజొన్న, వరి ధాన్యం దిగుబడులు వచ్చాయని, అయినప్పటికీ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు చేస్తున్నామని అన్నారు. కొంతమంది ప్రజాప్రతినిధులు తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం రైతులను రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి దుయ్యబట్టారు. మొక్కజొన్న కొనుగోలు, ధాన్యం సేకరణ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు ఇబ్బందులు రానివ్వమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, డీసీఓ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, డీటీసీ దుర్గా ప్రమీల, మార్కెటింగ్ శాఖ ఏ.డీ గంగుబాయి, మార్కెట్ కమిటీ కార్యదర్శి అర్చన రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

### గంగాధర క్షేత్రంలో ఘనంగా

# అష్టమ వార్షికోత్సవ వేడుకలు



**విజేత ఇల్లంతకుంట:** మండల కేంద్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన గంగాధర క్షేత్రంలో "అష్టమ వార్షికోత్సవ" వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వేద పండితులు, ఆలయ వ్యవస్థాపకుడు మూగు నాగరాజు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, మహా చండీ హోమం, స్పటిక లింగానికి విశేష ద్రవ్యాలచే అభి షేకాలను నిర్వహించారు. అనంతరం గంగాధర క్షేత్రంలోని మూగు దామోదర శర్మ అన్నదాన సత్రంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ పురోహితులు, వ్యవస్థాపకులు మూగు నాగరాజు శర్మ, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# నూతన గ్రామ పంచాయతీ భవనమును ప్రారంభించిన ఎమ్మెల్యే..



**విజేత:రేగొండ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని పెద్దంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులి ప్రారంభం చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని అన్నారు. ప్రజలకు అన్ని ప్రభుత్వ సేవలు గ్రామస్థాయిలోనే అందుబాటులో ఉండేలా గ్రామపంచాయతీ కార్యాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.గ్రామ ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ నూతన భవనం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వ హయాంలో గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తూ మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు.గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజాప్రతినిధులు,అధికారులు,గ్రామ ప్రజలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సుల సేవలు వెలకట్టలేనివి

### డాక్టర్ అన్నపూర్ణ .జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపరింటెండెంట్




**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ కేంద్ర జిల్లా ఆసుపత్రి నందు మంగళవారం రోజు అంతర్జాతీయ నర్సుల దినోత్సవం వరల్డ్ నర్సెస్ -డే సందర్భంగా నర్సులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నర్సుల సేవలు వెలకట్టలేనివని ఒక అమ్మల, అక్కగా,చెల్లిగా రేయ్‌శీ బగల్లు,వారి ప్రాణాలను సైతం ప్రాణంగా పెట్టి నిస్వార్థ, ఆత్మస్థైర్యంతో అంకితభావంతో వైద్య సేవలు అందించడం చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓస్ డాక్టర్ శ్రీధర్.డాక్టర్ ప్రణీత,హెడ్ నర్స్ ఉమా,రోజులిన్,నర్సింగ్ ఆఫీసర్స్ షబానా,సప్న, షాహిని, నజీర్ ,కవిత, ఉజ్మ, రేఖ,ఎక్ర్సే టెక్నీషియన్ అయేషా మమత,హెడ్ నర్స్ రమేషు రచన జీవన సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మి ,హెడ్ నర్సెస్ ఉమామహేశ్వరి వకుళాదేవి, నిర్మల పుష్ప ,ఈసీజీ టెక్నీషియన్ రాజు,ఆరోగ్యశ్రీ సురేందర్,సంతోష్ పారామెడికల్ సిబ్బంది, శానిటరీ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మజ్జిగ అరటి పండ్లు పంపిణీ



**విజేత చొప్పదండి:** చొప్పదండి మండలంలోని మంగళపల్లి గ్రామంలో ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రంలో మంగళవారం స్థానిక సర్పంచ్ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో హమాలీలకు, రైతులకు మజ్జిగ ప్యాకెట్ తో పాటు అరటి పండ్లు పంపించేశారు.ఈ కార్యక్రమంలో మంగళపల్లి సర్పంచ్ పెద్దెల్లి శారద - సురేష్, ఉప సర్పంచ్ వెల్మ ఏవన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెల్మ బాలకృష్ణ రెడ్డి,వార్డు సభ్యులు కళ్లెం జైపాల్ రెడ్డి,గాండ్ల లచ్చయ్య,ఐకెపి సిఏ నిర్మల, రైతులు ,హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుగా చిట్యాల శ్వేత

### హర్షం వ్యక్తం చేసిన మార్కూక్ రజక సంఘం మండల నాయకులు పాపోల్ల రాజు.



**విజేత గజ్వేల్ :** వీరనారి చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేత తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలుగా ప్రభుత్వం నియమించడం పట్ల మార్కుక్ రజక సంఘం మండల నాయకులు పాపోల్ల రాజు హర్షం వ్యక్తం చేశారు. మార్కుక్ మండల రజక సంఘం నాయకులు పాపోల్ల రాజు మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన చిట్యాల శ్వేతకు పదవి దక్కడం రజక సామాజిక వర్గానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామని, మహిళా హక్కుల పరిరక్షణలోనూ వారి సమస్యల పరిష్కారంలోను వారు చురుకైన పాత్ర పోషిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. భూమికోసం భుక్తి కోసం పోరాడిన ఐలమ్మ స్పూర్తిని కొనసాగిస్తూ ఆమె మనమరాలికి ఈ అవకాశం కల్పించడం సంతోషదాయకమని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్



**విజేత గజ్వేల్ :** జగదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జంగంరెడ్డిపల్లి గ్రామంలో కులం పేరుతో దూషించి, చెప్పులతో దాడి చేసిన ఘటనకు సంబంధించి నమోదైన ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసును గజ్వేల్ ఏసీపీ కె. నర్సింహులు పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టి నిందితులైన బోయిని పోచయ్య బోయిని భాస్కర్ రుద్రారం గణేష్‌లను మంగళవారం రోజు12వ తేదీన అరెస్ట్ చేశారు. అనంతరం వారిని న్యాయస్థానం ముందు హాజరుపరచగా న్యాయస్థానం వారిని జ్యూడిషియల్ రిమాండ్‌కు పంపింది. ఈ సందర్భంగా ఏసీపీ కె. నర్సింహులు మాట్లాడుతూ కులం లేదా మతం పేరుతో దూషించడం, దాడులకు పాల్పడడం వంటి చర్యలను పోలీసులు ఏమాత్రం సహించరని నేరస్థులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలందరూ కుల మత భేదాలను విడనాడి సోదరభావంతో మెలగాలని ఎటువంటి వివాదాలైనా చట్టబద్ధంగాపరిష్కరించుకోవాలని నేరాలు జరిగిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# రామకోటి ఉగాది పురస్కార గ్రహీత గుడ్డోజు లక్ష్మీ ఇకలేరు

50లక్షల రామ నామాలు లిఖించిన గొప్ప భక్తురాలు

శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు నివాళి



**విజేత గజ్వేల్ :** రామ నామమే ప్రాణమని గత 20 సంవత్సరాలనుండి 50లక్షల పై చిలుకు రామ నామాలు లిఖించి అందించిన గొప్ప రామ భక్తురాలును కోల్పోవడం చాలా బాధాకరం అని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 50లక్షల రామ నామాలు లిఖించి సందర్భంగా ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి తో రామకోటి ఉగాది పురస్కారం అందుకున్నారన్నారు. అను క్షణం రామ నామాన్ని స్మరించిన భక్తురాలిని కోల్పోవడం రామకోటి సంస్థకు తీరని లోటు అన్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ సందర్భంగా రామకోటి సంస్థ ఘన నివాళి అర్పించింది.

# ధాన్యం తరలింపునకు లారీలను సిద్ధం చేయాలి

గంజాల్ టోల్‌ప్లాజా వద్ద కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ

రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశం





**విజేత మామడ:**జిల్లాలో కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న వరి, మొక్కజొన్న ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు తరలించేందుకు అవసరమైన లారీలను సమకూర్చుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం సోన్ మండలం గంజాల్ టోల్‌ప్లాజా వద్ద లారీల సేకరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు. టోల్‌ప్లాజా మీదుగా వెళ్తున్న ఖాళీ లారీలను గుర్తించి, వాటిని ధాన్యం రవాణాకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లారీ డ్రైవర్లు, యజమానులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి ప్రస్తుత పరిస్థితిని వివరించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పెరగకుండా వెంటనే వాహనాలను అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. అనంతరం మామడ మండలం న్యూ సాంగ్వి గ్రామ రహదారి వద్ద లారీల సేకరణ తీరును పరిశీలించిన కలెక్టర్, సిబ్బందికి పలు సూచనలు చేశారు. లారీల సేకరణ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగేందుకు షిఫ్టుల వారీగా సిబ్బందిని నియమించాలని తెలిపారు. విధుల్లో ఉన్న సిబ్బందికి టెంట్లు, కుర్చీలు, త్రాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వాహనాలను ఆపిన వెంటనే సంబంధిత అధికారుల సమన్వయంతో అవసరమున్న కొనుగోలు కేంద్రాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు పండించిన పంటను రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ధాన్యం రవాణాలో ఎలాంటి జాప్యాన్నీ సహించబోమని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, తహసీల్దార్లు సంతోష్, సరిత, శ్రీనివాస్, రెవెన్యూ, రవాణా, పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బీసీ గురుకులాల్లో సీఈసీ గ్రూపును యధా స్థానం

రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యకు పాలాభిషేకం



**విజేత. దేవరకొండ :** రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య కు పాలాభిషేకం కృతజ్ఞతలు తెలిపిన సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి. శ్రీనివాస్ గౌడ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గం లో బిసి గురుకులాలైన బాలుర, బాలిక లలో సీఈసీ గ్రూపును గురుకుల సెక్రెటరీ సైదులు తొలగించి వేరే కళాశాలకు మార్చగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆందోళన చేసి రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య విజ్ఞప్తి చేయగా విజ్ఞప్తి మేరకు గురుకుల సెక్రటరీ తో మాట్లాడి సిఇసి గ్రూపును యధా స్థానంలో తీసుకువచ్చినందుకు దీనితోపాటు జిల్లాలో ఉన్నటువంటి అన్ని బీసీ గురుకులాల్లో తొలగించినటువంటి గ్రూపులన్నింటినీ యదా స్థానంలో తీసుకొచ్చినందుకు ఆర్. కృష్ణయ్య కు పాలాభిషేకం చేయడం జరిగింది. ఆయనకు దేవరకొండ నియోజకవర్గం, జిల్లా ప్రజల ప్రక్షాళన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సామాజికవేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో బీసీ గురుకులాలకు ఆయన చేసిన సేవలు పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ప్రోత్సహించే విధంగా సహకరించారని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేష్ నేత, చేరుపెల్లి జయలక్ష్మి ,ఎండి రంజాన్ బేగ్, చిలువేరు ముత్తమ్మ, బీమగోని శివ గౌడ్, పెరికేటి శ్రీనివాస్ చారి, లైబ్రరీ శారద, శివ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి మన అందరి బాధ్యత





**విజేత గజ్వేల్ :** కలిసి కట్టుగా పనిచేద్దాం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేద్దాం అని గ్రామ సర్పంచ్ సంధ్య శ్రీనివాస్ అన్నారు.మంగళవారం జగదేవపూర్,మండలం లోని తిగుల్ నర్సాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ సంధ్య శ్రీనివాస్, ఉప సర్పంచ్ స్వామి ఆధ్వర్యంలో బాల వికాస ఆధ్వర్యంలో ఆదర్శ గ్రామ నిర్మాణానికై గ్రామ నాయకులతో కలిసి ఈసమావేశంలో గ్రామంలోనీ 30 మంది ముఖ్య నాయకులతో ఆదర్శ గ్రామ నిర్మాణం పై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలోబాల వికాస గత 40 సంవత్సరాలుగా తెలంగాణలోనే కాక 8 పొరుగు రాష్ట్రాల్లోను పలు గ్రామాభివృద్ధి పథకాలను ప్రారంబించి వాటిని కొనసాగిస్తూ లక్షలాది మందికి లబ్ధిని చేకూరుస్తుంది. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఒక్కరితో సాధ్యం కాదని, గ్రామ పౌరులందరూ ఒకే ఆశయం కొరకు పనిచేస్తే గ్రామంలో మార్పు సాధ్యం అవుతుందని సూచించారు. గ్రామాల్లో స్థిరమైన మార్పు కొరకు నాయకులంత కలిసి పనిచేయాలని ప్రజలను కలుపుకొని గ్రామాభి వృద్ధిని సాధించాలని, ఒక్కరుగా చేయలేనిది అందరు కలిస్తే సాధ్యం అవుతుంది. గ్రామం ఆదర్శ గ్రామంగా మారాలంటే నాయకులంత ఐకమత్యంతో పార్టీలకు కుల మత వర్గాలకు అతీతంగా కలిసి పనిచేయాలి. గ్రామం మనందరి బాధ్యత మనదే అనే ఉద్దేశంతో ప్రజలలో అవగాహన పెంచుతూ చైతన్యం పెంచవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆదర్శ గ్రామ నిర్మాణ పథకం మేనేజర్ తెలియజేసారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంధ్య శ్రీనివాస్ మాట్లాడుతూ సంస్థ మా గ్రామాన్ని దత్తత తీసుకున్నందుకు మాకు సంతోషంగా ఉందని, మా గ్రామం లోని ప్రతి వీదిలో నుండి ప్రజలు ఈ పథకం లో సంస్థ మా గ్రామాన్ని దత్తత బాగస్వాములు అయ్యే విదంగా చూసుకుంటామని తెలియజేసారు. గ్రామ పంచాయతి నుండి పూర్తి సహకారం అందిస్తామని, గ్రామ సభకు ప్రతి కుటుంబం కనీసం ఒక్కరైనా హాజరు కావడానికి ప్రయత్నం చేస్తామని. మా గ్రామంలో సంస్థ ద్వారా నిర్వహించే ప్రతి కార్యక్రమం లో ప్రజలను బాగాస్వాములను చేస్తామని. ప్రలందరినీ కలుపుకొని మార్పు దిశగా అడుగులు వేస్తామని తెలియజేసారు.అనంతరం ఉప సర్పంచ్ స్వామి మాట్లాడుతూ మన గ్రామం అభివృద్ధి బాధ్యత మనదే అని ఆయన అన్నారు, అందరం కలిసి ఊరు కోసం పని చేయడానికి సిద్ధం గా ఉన్నామని తెలియజేసారు. సంస్థ మా గ్రామానికి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ సమావేశంలో వార్డు సభ్యులు,గ్రామంలోని ముఖ్య నాయకులు పంచాయతి సెక్రెటరీ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిర్యానీలో ఈగలు పిస్తా హౌస్‌లో కస్టమర్‌తో వాగ్వాదం












**విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల పరిధిలోని తుక్కుగూడలో ఉన్న పిస్తా హౌస్‌లో ఆహార నాణ్యతపై మరోసారి విమర్శలు వెల్లువెత్తాయి. తుక్కుగూడకు చెందిన అంగోత్ సందీప్ తన కుటుంబ సభ్యులతో కలిసి హోటల్‌కు వెళ్లి జఫ్రాని చికెన్ బిర్యానీ ఆర్డర్ చేశారు. బిర్యానీ తింటుండగా అందులో ఈగలు కనిపించడంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. దీనిపై హోటల్ సిబ్బందిని ప్రశ్నించగా, సమస్యను పరిష్కరించాల్సిందిపోయి కస్టమర్‌తో వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. బిల్ తప్పనిసరిగా చెల్లించాలని యాజమాన్యం ఒత్తిడి తెచ్చిందని బాధితుడు ఆరోపించాడు. ఈ ఘటనతో కొంతసేపు హోటల్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇదే పిస్తా హౌస్‌లో గతంలో కూడా ఆహారంలో పురుగులు, బొద్దింకలు వచ్చిన ఘటనలు వెలుగులోకి వచ్చినప్పటికీ యాజమాన్యం తీరు మారడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు హోటల్‌పై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పశువుల అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు

సమన్వయంతో పని చేస్తూ సమస్యలు తలెత్తకుండా చూడాలి

బక్రీద్ సందర్భంగా సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్, సీ.పీ






**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు గట్టి నిఘా కొనసాగించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అధికారులను ఆదేశించారు. బక్రీద్ వేడుకను పురస్కరించుకుని కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జంతు సంక్షేమం, గోవధ నిషేధంపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పశువుల అక్రమ రవాణా నిరోధం, జంతు సంక్షేమ నియమాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్, సీ.పీ సమీక్షించారు. బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. జంతు సంక్షేమం కోసం ఉద్దేశించిన చట్టాల ఉల్లంఘన జరగకుండా చూడాలని అన్నారు. గోవధ నిషేధ చట్టం ప్రకారం గోవులను వధించడంపై నిషేధం ఉందని, తెలంగాణాలో ఒంటెలను కూడా వధించకుండా నిషేధం అమలులో ఉందని సూచించారు. ఈ విషయాలపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తూ, ఎక్కడ కూడా గోవులు, ఒంటెలను వధించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పశువులను స్లాటర్ హౌజ్ లలోనే వధించాలని, రోడ్లపై ఎక్కడబడితే అక్కడ వధించరాదని సూచించారు. పశువులను తరలించడానికి, వాటిని వధించడానికి ముందు తప్పనిసరిగా పశు వైద్యాధికారిచే ధ్రువీకరణ పొందాలని అన్నారు. బక్రీద్ పండుగ దృష్ట్యా వెటర్నరీ వైద్యులు అన్ని చోట్ల సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లాలోని కందకుర్తి, సాలూర, పోతంగల్, ఖండ్ గావ్ అంతర్రాష్ట్ర చెక్ పోస్టులతో పాటు, సాటాపూర్, యంచ, ఇందల్వాయి, ఉమ్మెడ, జన్నెపల్లి, మామిడిపల్లి తదితర ప్రాంతాల వద్ద ప్రత్యేకంగా అంతర్ జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని సీ.పీ తెలిపారు. రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖలకు చెందిన అధికారులు నిరంతరం నిఘా ఉండేలా పర్యవేక్షణ జరపాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పశువులను తరలిస్తే వెంటనే సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పశువుల అక్రమ రవాణాకు సంబంధించి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలని, క్షేత్రస్థాయికి వెళ్లి శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా సంయమనంతో వ్యవహరిస్తూ అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు హితవు పలికారు. సీజ్ చేసిన పశువులకు తగిన షెల్టర్ కల్పిస్తూ, వాటికి పశుగ్రాసం, నీటి వసతి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సాటాపూర్, ఇందల్వాయి తదితర చోట్ల కొనసాగే పశువుల వారాంతపు సంతలలో నిబంధనలకు అనుగుణంగా, పశు సంరక్షణ చట్టానికి లోబడి క్రయవిక్రయాలు జరిగేలా చూడాలన్నారు. వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పారవేయకుండా చూడాలని, వ్యర్థాలను వెంటదివెంట జనావాసాలకు దూరంగా తరలించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులకు సూచించారు. సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో బక్రీద్ వేడుక జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీ శుభం ప్రకాష్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, బోధన్ ఆర్డీఓ విజయలక్ష్మి, నిజామాబాద్, ఆర్మూర్ ఏసీపీ లు ప్రకాష్ యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, డిప్యూటీ ట్రాన్స్ పోర్టు కమిషనర్ దుర్గా ప్రమీల, ఎంవీఐ లు శ్రీనివాస్, కిరణ్, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ గంగాధరయ్య, పోలీస్, రెవెన్యూ, పశు సంవర్ధక, పంచాయతీ, మున్సిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపును వేగవంతం చేయండి

కొనుగోలు చేసిన వెంటనే మిల్లులకు చేర్చాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి





**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యం తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. పెర్కిట్ శివారులో మెప్మా, సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. రోజువారీగా ఎంత ధాన్యం సేకరిస్తున్నారు, రైస్ మిల్లులకు ఎన్ని లోడ్ ల లారీలు వెళ్తున్నాయి, ట్రక్ షీట్లు వెంటవెంటనే తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేస్తున్నారా, హమాలీలు సరిపడా సంఖ్యలో ఉన్నారా అని ఆరా తీశారు. ధాన్యం సేకరణ, మిల్లులకు తరలింపు వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు. అకాల వర్షాలు కురిస్తే ధాన్యం తడిసిపోయే అవకాశం ఉన్నందున జాప్యానికి తావు లేకుండా ధాన్యం తరలింపును వేగంగా చేపట్టాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. అవసరమైతే హమీలీల సంఖ్యను పెంచాలని, ధాన్యం రవాణాకు సరిపడా లారీలను సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. 17శాతానికి లోబడి తేమ ఉన్న ధాన్యాన్ని రైతులు కేంద్రాలకు తెచ్చిన వెంటనే తూకం జరిపెంచాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసర కాలయాపన కాకుండా, రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలని హితవు పలికారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యాన్ని వెంటవెంటనే అన్ లోడ్ చేసుకుంటున్నారా లేదా అన్నది క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా ట్యాబ్ ఎంట్రీలను వేగంగా జరిపించాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్డీఓ సాయన్న, డీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీఎం ప్రవీణ్, డీసీఓ ఎన్.శ్రీనివాస్ రావు, తహసీల్దార్ సత్యానారాయణ తదితరులు ఉన్నారు.

# నెరవేరనున్న విద్యాకుసుమాల దశాబ్దాల కల

**ముస్తాబైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతనభవనం.**

**నేడు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం.**




**విజేత, ఇబ్రహీంపట్నం :-** వేలాది విద్యార్థుల అక్షర కోవెల, భవిష్యత్తుకు బంగారుబాటలు వేసే నూతన విద్యాసౌధం ఎట్టకేలకు ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. దశాబ్దాలుగా నిర్లక్ష్యపు నీడలో నిలబడి, నేతల అసమర్థత నిదర్శనంగా నిలిచిన ఇబ్రహీంపట్నం డిగ్రీ కళాశాల భవనం అత్యాధునిక హంగులతో రూపుదిద్దుకుంది. అద్దె భవనాలు, అరకొర వసతులు, షిఫ్ట్ పద్ధతి తరగతులతో ఏళ్ల పాటు సాగిన ఈ కళాశాల ప్రస్థానం ఇక సరికొత్త మైలురాయిని చేరుకుంది. ఆచార్య వినోభాబావె నడయాడిన చోట సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకున్న నూతన ఉన్నత విద్యాకేంద్రం ప్రారంభోత్సవం నేడు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ఘనంగా జరిగనుంది. 2008లో కాంగ్రెస్ హయాంలో డిగ్రీ కళాశాలను మంజూరు చేశారు. నాటి నుంచి బీఆర్ఎస్ రెండు దఫాలుగా ప్రభుత్వం ఏర్పాటు చేసినా భవనం మంజూరుకు పదేళ్లు పట్టింది. గత 18ఏళ్లుగా సరైన భవనం లేక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం పూట డిగ్రీ కళాశాల విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తూ వస్తున్నారు. ఎండలో వేచి చూడటం, సాయంత్రం వేళల్లో రవాణా సౌకర్యం లేక గ్రామీణ ప్రాంత విద్యార్థినులు పడ్డ ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. 2017లో వినోభానగర్ లో నూతన భవన నిర్మాణానికి రూ.3.25కోట్లతో ప్రారంభోత్సవం చేసి, పదేళ్లుగా పనులు చేస్తూ వచ్చారు. అలా వదిలేసిన డిగ్రీ కళాశాల భవనానికి ఇక శాశ్వత పరిష్కారం లభించింది. ప్రస్తుతం డిగ్రీ కళాశాలలో 550మంది విద్యనభ్యసిస్తుండగా బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఈ కళాశాలలో 20 మంది భోదన సిబ్బంది ఉండగా, నలుగురు గెస్ట్ ఫ్యాకల్టీ, మరో పది మంది వరకు భోదనేతర సిబ్బంది ఉన్నారు. చుట్టూ ప్రశాంతమైన వాతావరణం, విశాలమైన గదులు, డిజిటల్ ల్యాబ్స్, 12 తరగతి గదులు, 3 ల్యాబ్స్, ఎన్ సీసీ రూం, అధ్యాపకులకు హాల్, స్పోర్ట్స్ రూం, విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు, మూత్రశాలలు, విశాలమైన క్రీడాప్రాంగణం, ఆకట్టుకునే గ్రీన్ ప్లాంటేషన్ తో అద్భుతంగా తీర్చిదిద్దారు. కళాశాలకు కేటాయించిన స్థలం ఆక్రమణలకు గురికాకుండా ఎమ్మెల్ మల్ రెడ్డి రంగారెడ్డి ప్రత్యేకంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేయించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించింది. ధనిక, పేద అనే తారతమ్యం లేకుండా తెలంగాణ భవితకు బంగారుబాటలు వేసేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యనందించేందుకు కృషిచేస్తున్నాం. ఇందులో భాగంగానే ఇన్నాళ్లు పాలకుల నిర్లక్ష్యానికి గురైన ఇబ్రహీంపట్నం డిగ్రీ కళాశాల భవనం పూర్తిచేశాం. కళాశాలలో అత్యున్నత విద్యనందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తాం. కార్పొరేట్ విద్య అంటూ లక్షల రూపాయలు వృథా చేసుకోకుండా ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యను ఉపయోగించుకోవాలి.

# సత్తుపల్లి లో మళ్లీ అక్రమ మట్టి తవ్వకాలు..ప్రజల ప్రాణాలతో చెలగాటమా..?







**అర్ధరాత్రి మట్టిని త్రవ్వి, వందలాది టిప్పర్లతో మట్టిని తరలిస్తున్న వైనం.**

**చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం**

**వెంటనే చర్యలు తీసుకోవాలంటూ సత్తుపల్లి బీజేపీ పట్టానాధ్యక్షులు బానోత్ విజయ్ డిమాండ్.**

**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి ప్రాంతంలో కొద్ది రోజుల క్రితం జరిగిన నిర్లక్ష్యపూరిత అక్రమ మట్టి తవ్వకాల కారణంగా ఇద్దరు అమాయక చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన ఇంకా ప్రజల మనసుల్లో చెరగని ముద్రగా మిగిలి ఉంది. బాధిత కుటుంబాల కన్నీళ్లు ఇంకా ఆరని పరిస్థితిలోనే, మళ్లీ అదే తరహా అక్రమ తవ్వకాలు కొనసాగుతుండటం ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రాణనష్టం జరిగినా అధికారులు పాఠం నేర్చుకోకపోవడం దురదృష్టకరం అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరి అక్రమ సంపాదన కోసం భూమిని విచక్షణారహితంగా తవ్వేస్తూ, గ్రామాల భద్రతను ప్రమాదంలోకి నెడుతున్నారని ఆరోపిస్తున్నారు. "ఈ అక్రమ తవ్వకాలు అధికారులకు తెలియకుండా జరుగుతున్నాయా..? లేక అధికారుల కనుసన్నల్లోనే మట్టి మాఫియా రెచ్చిపోతుందా..?" అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. "ఇంకెంతమంది అమాయకులు బలైతే ప్రభుత్వం స్పందిస్తుంది..?" అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ సత్తుపల్లి పట్టణ అధ్యక్షుడు బానోత్ విజయ్ పలు డిమాండ్లు చేశారు. సత్తుపల్లి పరిధిలో జరుగుతున్న అన్ని అక్రమ మట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని, మట్టి మాఫియా, సంబంధిత కాంట్రాక్టర్లు మరియు బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో చిన్నారుల మరణాలకు కారణమైన వారిపై వేగంగా విచారణ పూర్తి చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రమాదకరంగా మారిన తవ్వకాల గుంతలను వెంటనే పూడ్చివేసి ప్రజల భద్రతను కాపాడాలని కోరారు. ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్న అక్రమ మాఫియాపై ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ ప్రజా ఉద్యమానికి కూడా వెనుకాడబోమని బానోత్ విజయ్ హెచ్చరించారు. అక్రమ మట్టి తవ్వకాలను తక్షణమే ఆపాలి... ప్రజల ప్రాణాలను కాపాడాలి... మట్టి మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి.. అని ఆయన డిమాండ్ చేశారు.

# ఆస్తిడబ్బు కోసం వృద్ధ మహిళ ను మనవడు అతని భార్య హత్య

**గణపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ కర్ణాకర్ రావు**





**విజేత, గణపురం :** గణపురం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. తేదీ 09-05-2026 న గణపురం మండలం గోల్లుపల్లి గ్రామంలో ఆస్తి మరియు డబ్బు వివాదాల కారణంగా పెంద్యాల ఐలమ్మ (వయసు సుమారు 60 సంవత్సరాలు) అనే వృద్ధ మహిళను ఆమె మనవడు పెంద్యాల జకిందర్, అతని భార్య అనుకృతి కలిసి దారుణంగా హత్య చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది.ఈ మేరకు గణపురం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయబడింది.ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసి, శవ పరీక్ష నిర్వహించారు. దర్యాప్తులో నిందితులు ఆస్తి మరియు రూ.40,000/- నగదు విషయంలో వివాదం కారణంగా ముందస్తు ప్రణాళికతో కర్రతో దాడి చేసి హత్య చేసినట్లు తేలింది. పోలీసులకువిశ్వసనీయ సమాచారంతో పోలీసులు గోల్లుపల్లి గ్రామ శివారులో నిందితులు ఎ-1) పెంద్యాల జాకేందర్ ०/శీ సంపత్, వయస్సు: 36 సంవత్సరాలు, కులం: ముదిరాజ్ ఆటోడ్రైవర్, ఎ-2) పెంద్యాల సైనీ అనుకృతి, భర్త :జాకేందర్, వయస్సు: 32 వృత్తి: గృహిణి గొల్లపల్లి గ్రామం అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించారు.వారి చూపిన ప్రదేశం నుండి రక్తపు మరకలతో ఉన్న కర్ర (నేరానికి ఉపయోగించిన ఆయుధం) .మరియు బట్టలను పోలీసులుస్వాధీనం చేసుకున్నారు. అనంతరంఅరెస్టు చేసి,జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపారు. నిందితులను కోర్టులో హాజరు పరచగా14 రోజుల న్యాయ పరమైన రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో మరింత దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# మేరు కార్పొరేషన్ ఏర్పాటు కల నెరవేరింది









**మేరు కులస్తుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా**

**కార్పొరేషన్ చైర్మన్ సంఘు వెంకట్ రాజం**

**విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** గత 20 సంవత్సరాల నుండి మేరు కులానికి కార్పొరేషన్ ఏర్పాటు కోసం గత ప్రభుత్వలకు ప్రధాన డిమాండ్ గా విన్నవించుకున్నప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో మేరు కులానికి కార్పొరేషన్ ప్రకటించడంతో మేరు కులస్తుల నెరవేరిందని చైర్మన్ గా సంఘు వెంకట్ రాజం, వైస్ చైర్మన్ గా మాడిశెట్టి లక్ష్మినారాయణలు తెలిపారు. నిజామాబాద్ మేరు భవనంలో నూతనంగా నియమింపబడిన చైర్మన్, వైస్ చైర్మన్ లను మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సోమ హన్మంత్ రావు సభా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటరాజం మాట్లాడుతూ మేరు కులానికి ఫెడరేషన్ ఏర్పాటు చేస్తూ, 50 కోట్ల నిధులను మంజూరు చేసినందుకు యావత్ తెలంగాణ రాష్ట్ర మేరు కులస్థుల పక్షాన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ జిల్లాలోని,అన్ని పట్టణ,మండల కార్యవర్గాలు, నిర్మల్ జిల్లా,కామారెడ్డి జిల్లా, జగిత్యాల జిల్లా కార్యవర్గాలు, పక్క రాష్ట్రమైన మహా రాష్ట్రంలోని,ముంబై, పూణే,నాందేడ్ అధ్యక్ష కార్యవర్గాలు హాజరై ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేరు కులస్తుల సమస్యలపై డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం ఉచితంగా బీసీ మహిళలకు నియోజకవర్గం నకు 1000 కుట్టు మిషన్ ల పంపనిలో కనీసం 50 శాతం మేరు కుల మహిళలకు అందే విధంగా చూడాలి. రజక,నాయి బ్రాహ్మణ దుకాణాలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత కరెంటు వసతిని మేరు కుల వృత్తి దుకాణాలకు కూడా వర్తింప చేయాలన్నారు. ప్రభుత్వం బట్టలు కుట్టించే ప్రతి విభాగంలో యూనిఫాంలలో కాంట్రాక్టు లను మేరు కులస్థులకు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనిపై చైర్మన్ స్పందించి మూడు డిమాండ్లు తప్పకుండ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సోమ హన్మంత్ రావు తో పాటు నగర మేరు సంఘం అధ్యక్షులు వెన్ను దేవానంద్, జిల్లా ఉపాధ్యక్షులు కొట్టూర్ చంద్రకాంత్, జిల్లా కోశాధికారి కొక్కు రాజేశ్వర్ ,జిల్లా సంయుక్త కార్యదర్శి గట్ల నరేందర్, తాళ్ల నర్సింలు, నగర ఉపాధ్యక్షులు పుట్టకోట పాండు,కొట్టూర్ సురేష్, నగర సంయుక్త కార్యదర్శి రాచర్ల అరుణ్ చంద్,తాళ్ల శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు సేంద్రియ సాగుపై అవగాహన



**విజేత :తుర్కపల్లి :** తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు రానున్న వాన కాలం సాగుకు సంబంధించిన వ్యవసాయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు .ఈ సందర్భంగా సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ కే మధుబాబు మాట్లాడుతూ రసాయనిక ఎరువులను మోతాదుకు మించి వాడకూడదని సేంద్రీయ ఎరువులను తప్పకుండా వాడడం అలవర్చుకోవాలని అన్నారు. విత్తనాలు ఎరువులు పురుగుల మందుల రసీదులను భద్రపరుచుకోవాలని అన్నారు. సాగు నీటిని వృధా చేయకుండా చూడాలని, వరిలో రైతులు వరి విత్తనాన్ని వారే తయారు చేసుకోవచ్చని తెలిపారు. చెట్లు భూగర్భ జలాల నిలువ నీటి వనరులను నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ,కాబట్టి చెట్లను నాటాలని వివరించారు .వరిలో గట్ల నిండా నీరు పెట్టి సాగు చేయడం వలన దిగుబడులు తక్కువ అవుతాయని అనవసర నీటి వినియోగం వృధా ఖర్చు నష్టం అని వివరించారు .పురుగుమందులను విచక్షణతో వాడి ఆరోగ్యంలో పురుగుమందు అవశేషాలు లేకుండా చూడాలన్నారు. అనవసర రసాయన ఎరువులు వాడడం తగ్గించి భూమి ఆరోగ్యాన్ని పరిరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ బి భారతి, ప్రధాన శాస్త్రవేత్త రాకేష్, వ్యవసాయ విస్తరణ అధికారి తిరుమలరావు, ఉపసర్పంచ్ బాలరాజు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్, కనకయ్య, గణేష్, నరసింహులు, బిక్షపతి, వెంకటేశం, ముత్యాలు, నరసింహులు, కనకయ్య, పద్మ, లక్ష్మీ, రైతులు పాల్గొన్నారు

# శతాధిక వృద్దురాలు మృతి



**విజేత ఇల్లంతకుంట :** మండలంలోని రేపాక గ్రామానికి చెందిన శతాధిక వృద్దురాలు మీసాల(మందపెల్లి ) మల్లవ్వ మృతిచెందింది, వృద్దురాలు మల్లవ్వ వయస్సు 102 సంవత్సరాలు ఉంటుందని కుటుంభ సభ్యులు తెలిపారు.గత సంవత్సర కాలం నుండి మల్లవ్వ చురుకుగా కనిపించట్లేదు గాని ఇప్పటి వరకు దృఢమైన దంతాలను కలిగి ఉంది, సూదిలో దారం సులభంగా ఎక్కించ గలదు. కాగా అనారోగ్యంతో మృతిచెందిన మల్లవ్వకు నర్సయ్య, కనకయ్య అనే ఇద్దరు కొడుకులున్నారు.

# 10వ తరగతి ఫెయిల్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు




**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్)లో ఇటీవల 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. కోర్సు కోఆర్డినేటర్, ప్రధానోపాధ్యాయులు జాడీ దేవాజీ తెలిపిన వివరాల ప్రకారం, జూన్ 3 వరకు కాగజ్ నగర్, సిర్పూర్(టి), కౌటాల మండలాల విద్యార్థులకు ప్రతిరోజూ ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తరగతులు జరుగుతాయి. మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాగజ్ నగర్ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక శిక్షణ



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం విద్యా వారోత్సవాల సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి తూడూరు దత్తాత్రేయ ఆధ్వర్యంలో యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. యోగా గురువు కొంగ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల సిబ్బందికి యోగా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాగజ్ నగర్ జాబ్ మేళాలో 30 మందికి ఇంటర్వ్యూలు




**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జిల్లా ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుద్ర హాస్పిటల్, ఎస్ఐసీ సంస్థల ప్రతినిధులు 30 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఎంపికైన అభ్యర్థులకు త్వరలోనే సమాచారం అందిస్తామని ఉపాధి కల్పనా అధికారి కిరణ్ తెలిపారు. యువత ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన కోరారు.

# మంత్రి పొంగులేటి ని కలిసిన చైర్‌పర్సన్ రెహానా బేగం

**సత్తుపల్లి మున్సిపల్ అభివృద్ధి, వార్డు సమస్యల పరిష్కారానికై మంత్రితో చర్చ.**



**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ రెహానా కమల్ పాషా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార ఒ పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి పట్టణానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యలపై మంత్రితో చర్చించారు. ప్రత్యేకంగా పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల విడుదలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లి, లబ్ధిదారులకు త్వరితగతిన నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ హకీమ్ తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో ఘనంగా

# సుందరకాండ ప్రవచనం జ్ఞాన యజ్ఞం ముగింపు



**విజేత, కరీంనగర్ :** కరీంనగర్లో వావిలాల పల్లిలోని ఆల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో ఐదు రోజుల పాటు జరిగిన సుందరకాండ ప్రవచన జ్ఞాన యజ్ఞం విజయవంతంగా ముగిసింది అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుందరకాండ ప్రవచనం ద్వారా శ్రీరాముని గుణాలను ఆంజనేయుని ధైర్య సాహసాలను అలవర్చుకోవాలని అన్నారు

# అనుమతి లేకుండా మొరం తవ్వకాలు

### జేసీబీ సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు



**విజేత నిజాంసాగర్ ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా మహమ్మద్‌నగర్ మండలంలోని హసన్‌పల్లి గ్రామ శివారులో గల 70 సర్వే నంబర్ ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మొరం తవ్వకాలు నిర్వహిస్తున్న జేసీబీని రెవెన్యూ అధికారులు పట్టుకొని సీజ్ చేశారు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్నాయనే పక్కా సమాచారం అందడంతో అధికారులు అక్కడికి చేరుకుని తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొరం తవ్వకాల కోసం ఉపయోగిస్తున్న జేసీబీని స్వాధీనం చేసుకుని మహమ్మద్‌నగర్ తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు.ఒక రైతు ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసేందుకు మొరం మట్టిని తవ్వించి విక్రయిస్తూ డబ్బులు సంపాదిస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న అక్రమ తవ్వకాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# టియుడబ్ల్యూజే (ఐజేయు)

# జిల్లా మహాసభను విజయవంతం చేయాలి



**విజేత ,వెంకటాపూర్ (రామప్ప):-** ఈనెల 15న ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ జిల్లా మహాసభ సందర్భంగా వెంకటాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షఫీ మాట్లాడుతూ.. జిల్లా మహాసభను విజయవంతం చేయాలని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బేతి సతీష్, శ్రీనివాస్, ఒద్దుల మురళి, ఆలుగొండ రమేష్, పోశాల చంద్రమొగిలి, మునిగాల రాజు, ఆకుల రామకృష్ణ, బానోత్ యోగి, దేశిని వినీల్, మామిడిశెట్టి ధర్మతేజ, ఎండి రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై పోలీసుల

# కఠిన చర్యలు ముగ్గురికి జైలు శిక్ష

20 మందికి రూ.20 వేల జరిమానా.

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు.

బజార్ హత్నూర్ పోలీసుల ప్రత్యేక వాహన తనిఖీలు.

**విజేత, బజార్ హత్నూర్ ప్రతినిధి :** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక వాహన తనిఖీలలో గత వారం రోజులుగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వ్యక్తులపై పోలీసులు చర్యలు చేపట్టారు. పట్టుబడిన వారిని బోథ్ కోర్టుకు తరలించగా, సందీప్ విచారణ నిర్వహించి 20 మందికి రూ.1000 చొప్పున మొత్తం రూ.20,000 జరిమానా విధించారు. అదేవిధంగా నిబంధనలు ఉల్లంఘించిన ముగ్గురు వ్యక్తులకు జైలు శిక్ష విధించినట్లు పోలీసులు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజలు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు. ప్రజల ప్రాణ భద్రత కోసం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతాయని, వాహనదారులు బాధ్యతగా వ్యవహరించాలని హెచ్చరించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్

# పేదల కు వరం చిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



**విజేత మహేశ్వరం :** సీఎంర్ఫ్ చెక్కులతో రోగుల కుటుంబాలకు ఆర్థిక స్వాంతన ప్రభుత్వానికి భారమైనా సీఎం రేవంత్, వెనకడుగు వేయరు, పేదల ఆరోగ్యానికి భద్రతగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. ఇవాళ తుక్కుగూడ కార్యాలయంలో 50 మందికి సీఎంర్ఫ్ చెక్కులను రోగులు, వారి బంధువులకు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి, మాట్లాడుతూ... ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో పేద, మధ్య తరగతి ప్రజలు వైద్య చికిత్స తీసుకున్నా... సీఎంర్ఫ్ తో కొంత ఆర్థిక చేయూత అందిస్తున్నామని కె ఎల్ ఆర్, తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్థిక భారమైన పేదల వైద్యానికి ఎంత ఖర్చయినా... భరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ అందించటం సంతోషమని కాంగ్రెస్ నేతలు, రోగుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యేక డెస్క్ పెట్టి సీఎంర్ఫ్ చెక్కులు అందించేందుకు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు, రోగులు, వారి బంధువులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలి



**విజేత : తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలో జనరల్ బాడీ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. నాబార్డ్ డీడీఎం ఝాన్సీ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి హార్దిక సాధికారత దిశగా ముందడుగు వేయాలని అన్నారు. సంఘాల ద్వారా కొత్త ఆలోచనలు ప్రాజెక్టులు ప్రతిపాదిస్తే నాబార్డ్ వాటిని సాలుకూలంగా స్పందించి సహకారం అందిస్తుందని అన్నారు. మురళి రాజ్ మాట్లాడుతూ ప్రస్తుత వ్యవసాయంలో పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో ఉంచుకొని రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మల్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా ఉత్పత్తి ఖర్చులు తగ్గి నేల ఆరోగ్యం మెరుగు పడుతుందని దీర్ఘకాలంలో రైతులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని అన్నారు. రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకత్వం అందించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు పిలుపు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు జనార్దన్ మాట్లాడుతూ సంఘాలు బలోపేతం కావాలంటే సభ్యులు ఆర్థికంగా విద్యాపరంగా ఎదగాల్సిన అవసరం ఉందని అన్నారు. స్వయంపాలన దిశగా సంఘాలు పనిచేస్తే మహిళలు రైతులు సమగ్ర అభివృద్ధి సాధించగలరని అన్నారు. ముఖ్యంగా మహిళా సంఘాలు బలపడడం ద్వారా గ్రామీణ సమాజంలో సామాజిక ఆర్థిక మార్పులు తీసుకురావచ్చు అని అన్నారు. రైతు స్వరాజ వేదిక నాయకులు, కొండల్ రెడ్డి మాట్లాడుతూ రైతులతోపాటు రైతు కూలీలు కౌలు రైతుల సమస్యలపై కూడా సంఘాలు దృష్టి పెట్టాలని అన్నారు కవులు రైతులకు గుర్తింపు సామాజిక భద్రత పెన్షన్ సదుపాయాలు కుటుంబ ప్రయోజన పథకాలు అందేలా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజా సంఘాలు ఈ అంశంపై చర్చించి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిలుపు సంస్థ సిబ్బంది ,మహిళలు పాల్గొన్నారు

# రెండవ విడత మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళ కు యువతకు ఆహ్వానం

3 మండలాల యువత, ప్రజలు ఈ నెల 16 వరకు వివరాలను పోలీస్ స్టేషన్ లో నమోదు చేసుకోవాలి

వాహన నియమ నిబంధనలు పాటించేలా చర్యలు.

ఉట్నూర్, ఇంద్రవెల్లి, బజార్ హత్నూర్ మండలాల యువతకు సదవకాశం.

ఆధార్ కార్డు, టెన్త్ క్లాస్ మెమో లేదా అడ్రస్ ప్రూఫ్ జిరాక్స్ లను పోలీస్ స్టేషన్ నందు అందజేయాలి.

మొదటి విడతలో 205 డ్రైవింగ్ లైసెన్సులు డీజీపీ చే అందజేత.

ఆన్లైన్ నందు లేదా మీసేవ సెంటర్లలో రుసుములు చెల్లించాలి.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.



**విజేత, ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:** ఆదిలాబాద్ జిల్లా లోనూ అరైవ్ అలైవ్, లో భాగంగా యువతీ, యువకులు, ప్రజలు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు వాహన నియమ నిబంధనలు పాటించడానికి ప్రత్యేకంగా జిల్లా పోలీసు యంత్రాంగం మొదటి విడతలో 5 మండలాల లోని ప్రజలకు డ్రైవింగ్ లైసెన్స్ మేళా ప్రారంభించి, 205 మంది యువతి, యువకులకు, ఆదివాసీలకు లైసెన్స్ లను అందజేయడం జరిగింది. అదేవిధంగా ఈరోజు నుండి రెండవ విడత డ్రైవింగ్ లైసెన్స్ మేళా ప్రారంభం కానున్న సందర్భంలో మూడు మండలాలలో మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభిస్తున్నారు. ఈ సందర్భంగా, ఈ 3 మండలాలు ఉట్నూర్, ఇంద్రవెల్లి, బజార్ హత్నూర్ లలో యువత, ప్రజలు తమ యొక్క ఆధార్ కార్డు మరియు అడ్రస్ ప్రూఫ్, లేదా టెన్త్ క్లాస్ మెమో జిరాక్సు లను సంబంధిత పోలీసు స్టేషన్ల నందు అందించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వీరూ మొదటగా ఆన్లైన్ నందు లేదా మీసేవ కేంద్రాల్లో లర్నింగ్ లైసెన్స్ కై 600 రూపాయల రుసుము చెల్లించవలసిందిగా ఉంటుందని, తదుపరి లర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్ వచ్చిన తర్వాత నెల రోజుల నుండి ఆరు నెలల లోపు పర్మినెంట్ లైసెన్స్ కొరకు 1200 రూపాయల రుసుమును ప్రభుత్వానికి చెల్లించవలసింది ఉంటుందని తెలియజేశారు. ఈ మెగా డ్రైవింగ్ లైసెన్స్ మేళా ను ప్రజలు, యువత పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈనెల 16వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యువత ప్రజలు వాహన నియమనిబంధనలు పాటించాలని ప్రమాదాలకు గురి కాకుండా లైసెన్సులు నియమాలు ఉపయోగపడతాయని సూచించారు. యువత లైసెన్స్ కలిగి ఉండడం వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నట్లు తెలిపారు.

# మహేశ్వరం గ్రామంలో సమస్యల పరిష్కరించాలని

# కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు



**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,కి మహేశ్వరం గ్రామంలో 12వ వార్డు 13వ వార్డు . 14వ వార్డు. బేడ బుడగ జంగాల బస్తీ లలో తీవ్ర నీటి సమస్య మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ. మరియు సీసీ రోడ్డు. నిధులు మంజూరు చేయించాలని కోరడం జరిగింది. మహేశ్వరం గ్రామంలో ఇల్లు లేని వారికి డబల్ బెడ్ రూములు. ఇప్పించాలని కోరడంతో కేఎల్ఆర్ స్పందించి త్వరలో అధికారులచే లబ్ధిదారుల ఎంపిక చేయించి అర్హులైన వారికి డబల్ బెడ్ రూములు అందజేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒత్తుల రఘుపతి. శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్.కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్.మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా. శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్లు పేయ్యల దేవేందర్. ఒగ్గు శంకర్ . కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం మండల అధ్యక్షులు శెట్టి అశోక్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్. 14 వార్డు ఇంచార్జ్ పుట్లగారి చందు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోతే యాదయ్య. గగనం ఆంజనేయులు. యువ నాయకులు పినమౌని శ్రీకాంత్ ముదిరాజ్. తదితరులు వినతి పత్రం అందించారు,

# ఈ ప్రాంతం మీద ఎందుకంత చిన్నచూపు ఎమ్మెల్యే గారూ?

ఈ ప్రాంతం వలసల జనాబాతొ నిండిపోతుంది::

నిత్యం ట్రాఫిక్ తొ సతమత మవుతుంది::

ఒకవైపు పార్కింగ్ వాహనాలు మరోప్రక్క ట్రాఫిక్ సమస్య:



**విజేత గోపాలపట్నం::** ఈ ప్రాంతం వలసవస్తున్న కుటుంబాలతొ క్రిక్కిరిసిపోతుంది,మరోపక్క నిత్యం ట్రాఫిక్ తొ నలిగిపోతుంది,పక్కా కమర్షియల్ గా రూపాంతరం చెందింది,పాలకులకు కంచుకోటగా మారింది,అయినా ఈ ప్రాంత ప్రజాప్రతినిధికి ఎందుకంత చిన్నచూపో అన్నది జనానికి అంతుచిక్కని ప్రశ్న గా మారింది,ఈ ప్రాంతం 89 వ వార్డు కొత్తపాలెం, చంద్రనగర్,ఎల్లపువానిపాలెం తదితర ప్రాంతాలు వలస ప్రజలతొ నిండిపోతున్నాయి, విశాఖ చుట్టుపక్కల జిల్లాల నుండి పొట్ట చేత పట్టుకుని వచ్చిన ప్రతీ ఒక్కరికీ ఈప్రాంతాలె అనువుగా ఉండటంతో ఈ ప్రాంతాలలొనె పిల్లా పాపలతో నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు, ఒకప్పుడు పక్కా పల్లెటూరు వాతావరణం తొ ఉన్న ఈ ప్రాంతం అటు పల్లెటూరు ఇటు పట్నం వాతావారణం కాకుండా ఉంది, కారణం ప్రధానంగా ప్రధాన రహదారి విస్తరణకు నోచుకోకపోవటం,గత నెల మొదటివారంలో అధికారులు తొ సమీక్షా సమావేశం నిర్వహించారు,ఈ సమావేశంలో కొత్తపాలెం రోడ్డు విస్తరణ పనులు లొ ఎందుకు జాప్యం జరుగుతోంది, తక్షణమే పనులు ప్రారంభించాలంటూ ఈ ప్రాంత ప్రజా ప్రతినిధి అధికారులకు హుకుం జారీ చేశారు,నేటికీ అది ఆచరణ యోగ్యం కాలేదు, ఎమ్మెల్యే ఆదేశించినప్పటినుండి నేటివరకూ సుమారు పదిసార్లు కొలతలు వేసారు కాని విస్తరణ పనులు ప్రారంభం కాలెదు, కొలతలు వేసిన ప్రతీసారీ ఈ ప్రాంత ప్రజలు కొలతలు వేస్తున్న సిబ్బంది వైపు చూస్తూ ఇది జరిగె పనేనా అంటూ వింతగా చూస్తున్నారు,వస్తరణ ఎప్పుడంటూ ఆశగా ఎదురు చూస్తున్నారు, విస్తరణ లొ భాగంగా నా ఇంటినె మొదట కొట్టేయండి అని లెక్చర్లు ఇచ్చిన నాయకులు నేడు విస్తరణ లొ తన నివాసం స్థలం కాపాడుకునెందుకు ప్రయత్నాలు చేస్తున్నారని,దీనిలొ బాగంగానె విస్తరణ లొ జాప్యం జరుగుతోందని జనం గుసగుసలాడుకుంటున్నారు,పాలకులకు కంచుకోట గా ఉన్న ఈ ప్రాంతం పై ఎందుకంత చిన్నచూపో అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు,పోని రోడ్డు విస్తరణ ప్రక్కన పెట్టి నిత్యం ట్రాఫిక్ తొ సతమత మవుతున్న కొత్తపాలెం అపోలొ ఫార్మసీ కూడలి వద్ద ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్ ను లేదా హోంగార్డు ను గాని నియమించి ఈ నరకం నుండి మిమ్మల్ని తప్పించాలని, అలాగే కొత్తపాలెం అండర్ పాస్ వె వద్ద శివాలయం కు ఎదురుగా ఉన్న వైన్ షాప్ ను తొలగించమని ఎన్నిసార్లు సంబంధిత అదికారులకూ, స్థానిక ప్రజాప్రతినిధికి విన్నవించినా పట్టించుకున్న పాపాన పోవటం లేదని, వైన్ షాప్ ఎదురుగా గల రోడ్డు నిత్యం మందుబాబులతోను వారివాహనాల పార్కింగ్ తోను నిండిపోవడంతో అటువైపు గా సాయంత్రం కాలేజీలనుండి,పనులు నుండి,ఇల్లకు చేరుకునె మహిళలు, విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు,ఈ విషయం ఎన్నిసార్లు చెప్పినా ఇటు నాయకులు గాని అధికారులు గాని పట్టుంచుకోవటంలేదని స్థానికులు వాపోతున్నారు, ఇకనైనా అభివృద్ధి చెందుతున్న కొత్తపాలెం కు ప్రధాన సమస్యలుగా ఉన్న రోడ్డు విస్తరణ, అలాగే వైన్ షాప్ తొలగింపు పైన సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధి ధృష్టి సారించాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు.

# ఉదయాన్నే కాఫీ, టీకి బదులు

# మజ్జిగ తాగి చూడండి మీ ఆరోగ్యానికి తిరుగుండదు!



మనలో చాలా మందికి బెడ్ టీ తాగనిదే రోజు గడవదు. ఉదయం లేవగానే టీ లేదా కాఫీ కడుపులో పడకపోతే, ఏ పనీ సాగదు కొందరికి. కానీ దీనివల్ల ఎసిడిటీ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అందుకే ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఖాళీ కడుపుతో కెఫీన్ తీసుకోవడం కంటే సహజ సిద్ధమైన మజ్జిగ తీసుకోవడం వల్ల శరీరానికి అమృతం లాంటి లాభాలు కలుగుతాయి. ఉదయాన్నే టీ లేదా కాఫీకి బదులుగా ఖాళీ కడుపుతో మజ్జిగ (దీబ్‌వతీఎఅశ్రీఎ) తాగడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా వేసవి కాలంలో ఇది ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అవేంటో ఇక్కడ తెలుసుకోండి. జీర్ణక్రియకు అమృతం: ఖాళీ కడుపుతో గ్లాసు మజ్జిగ తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మజ్జిగలో ఉండే ప్రోబయోటిక్స్ కడుపులోని మంచి బ్యాక్టీరియాను పెంచి, మలబద్ధకం, గ్యాస్ సమస్యలను దూరం చేస్తాయి. మజ్జిగలో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. ఉదయాన్నే దీనిని తాగడం వల్ల కడుపు ఉబ్బరం, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. జీర్ణక్రియకు అమృతం: ఖాళీ కడుపుతో గ్లాసు మజ్జిగ తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. మజ్జిగలో ఉండే ప్రోబయోటిక్స్ కడుపులోని మంచి బ్యాక్టీరియాను పెంచి, మలబద్ధకం, గ్యాస్ సమస్యలను దూరం చేస్తాయి. మజ్జిగలో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. ఉదయాన్నే దీనిని తాగడం వల్ల కడుపు ఉబ్బరం, ఎసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. శరీరానికి చల్లదనం: వేసవి కాలంలో శరీరం త్వరగా వేడెక్కుతుంది. మజ్జిగ ఒక సహజ సిద్ధమైన కూలెంట్‌లా పనిచేస్తుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రించి, వడదెబ్బ తగలకుండా కాపాడుతుంది. ఉదయాన్నే నిద్రలేచిన తర్వాత పరగడుపున మజ్జిగ లేదా నీళ్లు తాగడం శరీరానికి మంచిది. ఇది శరీరాన్ని చల్లబరుస్తుంది. తాజాగా అనిపించేలా చేస్తుంది. శరీరానికి చల్లదనం: వేసవి కాలంలో శరీరం త్వరగా వేడెక్కుతుంది. మజ్జిగ ఒక సహజ సిద్ధమైన కూలెంట్‌లా పనిచేస్తుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రించి, వడదెబ్బ తగలకుండా కాపాడుతుంది. ఉదయాన్నే నిద్రలేచిన తర్వాత పరగడుపున మజ్జిగ లేదా నీళ్లు తాగడం శరీరానికి మంచిది. ఇది శరీరాన్ని చల్లబరుస్తుంది. తాజాగా అనిపించేలా చేస్తుంది. ఎముకల బలం: ఇందులో క్యాల్షియం, విటమిన్ బి12, పొటాషియం పుష్కలంగా ఉండటం వల్ల ఎముకలు దృఢంగా మారుతాయి. మజ్జిగలో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. పాలు తాగడానికి ఇష్టపడని వారు మజ్జిగ తీసుకోవడం ద్వారా ఎముకల సాంద్రతను పెంచుకోవచ్చు. ఇది దంతాల ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. మీరు సన్నగా ఉన్నారు కాబట్టి మజ్జిగ తాగడం చాలా మంచిది. ఎందుకంటే మజ్జిగలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది మీకు మంచి శక్తిని ఇస్తుంది. ఎముకల బలం: ఇందులో క్యాల్షియం, విటమిన్ బి12, పొటాషియం పుష్కలంగా ఉండటం వల్ల ఎముకలు దృఢంగా మారుతాయి. మజ్జిగలో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. పాలు తాగడానికి ఇష్టపడని వారు మజ్జిగ తీసుకోవడం ద్వారా ఎముకల సాంద్రతను పెంచుకోవచ్చు. ఇది దంతాల ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. మీరు సన్నగా ఉన్నారు కాబట్టి మజ్జిగ తాగడం చాలా మంచిది. ఎందుకంటే మజ్జిగలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది మీకు మంచి శక్తిని ఇస్తుంది. బరువు తగ్గడానికి సహకారం: మజ్జిగలో క్యాలరీలు చాలా తక్కువ, పోషకాలు ఎక్కువ. ఇది తాగడం వల్ల కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. దీనివల్ల మీరు అనవసరమైన స్నాక్స్ తీసుకోకుండా ఉంటారు. ఫలితంగా బరువు తగ్గడం సులభమవుతుంది. మజ్జిగ అనేది పెరుగు నుండి తయారు చేయబడిన, నీటి శాతం అధికంగా ఉండే ఒక ప్రోబయోటిక్ ఆహారం. పాలలో ఉండే అన్ని పోషకాలు మజ్జిగలో ఉంటాయి. బరువు తగ్గడానికి సహకారం: మజ్జిగలో క్యాలరీలు చాలా తక్కువ, పోషకాలు ఎక్కువ.

## ఒంటరిగా ఉన్నప్పుడు గుండెపోటు..

## ఇలా చేస్తే సెకన్లలోనే ప్రాణాలు సేఫ్



ఒంటరిగా ఉన్నప్పుడు గుండెపోటు వస్తే భయపడకుండా కొన్ని తక్షణ చర్యలు తీసుకోవడం ప్రాణాపాయం నుండి బయటపడటానికి సహాయపడుతుంది. వెంటనే అంబులెన్స్‌కు కాల్ చేసి, ఆస్ప్రిన్ టాబ్లెట్ వేసుకోవడం మర్చిపోవద్దు. ప్రశాంతంగా ఉండి, నెమ్మదిగా శ్వాస తీసుకోవడం ముఖ్యం. ఇలా మరికొన్ని జాగ్రత్తలు తీసుకుని ప్రాణాలను కాపాడుకోవచ్చు. అవేంటో తెలుసుకుందాం.. ఈ మధ్యకాలంలో గుండెపోటు అందరినీ భయపెడుతుంది. ఏజ్‌తో సంబంధం లేకుండా చిన్న నుంచి పెద్ద వరకు అందరినీ ఇది కబళిస్తుంది. ముఖ్యంగా గుండెపోటుతో యువత ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తుంది. గుండెపోటుకు తక్షణ వైద్య సహాయం అవసరం. ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు గుండెపోటు వస్తే తట్టుకోవడం మరింత కష్టం. కానీ భయపడకుండా, సరైన సలహాలను పాటిస్తే ప్రాణాపాయం నుండి బయటపడవచ్చు. గుండెపోటు సమయంలో ఆందోళన, భయం కలగడం సహజమే అయినప్పటికీ.. జాగ్రత్తగా వ్యవహరించడం చాలా ముఖ్యం.

**అతి ముఖ్యమైన మొదటి అడుగులు**

మీకు గుండెపోటు వచ్చిందని అనిపిస్తే వెంటనే అంబులెన్స్‌కు కాల్ చేయండి. ఆ తర్వాత మీకు ఆస్ప్రిన్ అలర్జీ లేకపోతే ఆస్ప్రిన్ ట్యాబ్లెట్ వేసుకోండి. ఇది మీకు రిలీఫ్ ఇస్తుంది. ఈ సమయంలో ఆందోళన పడకుండా ప్రశాంతంగా ఉండటం ముఖ్యం. విశ్రాంతి తీసుకుని, సౌకర్యవంతమైన స్థితిలో కూర్చోండి. మీకు ఇప్పటికే గుండె సమస్య ఉంటే మీ అత్యవసర మందులను దగ్గరలో ఉంచుకోవడం మంచిది. రక్తంలో ఆక్సిజన్‌ను నిర్వహించడానికి నెమ్మదిగా శ్వాస తీసుకోండి. ఈ సమయంలో ఎలాంటి శారీరక శ్రమ చేయకూడదు. పరిస్థితి మరింత క్లిష్టతరం కాకుండా ఉండటానికి ఏదైనా తినడానికి లేదా త్రాగడానికి ప్రయత్నించవద్దు.

**గుండెపోటు అంటే ఏమిటి?**

గుండెపోటు లేదా మైయోకార్డియల్ ఇన్ఫార్క్షన్ అనేది చాలా ప్రమాదకరమైన పరిస్థితి. మీ గుండె కండరాల భాగాలకు తగినంత రక్త ప్రవాహం లేనప్పుడు ఇది సంభవిస్తుంది. ఇది సాధారణంగా గుండెలోని ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ధమనులలో అడ్డంకి కారణంగా జరుగుతుంది. రక్త ప్రసరణ లేకపోతే ప్రభావితమైన గుండె కండరం చనిపోవడం ప్రారంభమవుతుంది. రక్త ప్రసరణ త్వరగా పునరుద్ధరించకపోతే అది మరణానికి దారితీస్తుంది.

**గుండెపోటు సంకేతాలు లక్షణాలు**

ఛాతీలో అసౌకర్యం: ఛాతీ మధ్యలో కొన్ని నిమిషాల కంటే ఎక్కువసేపు ఉండే లేదా వచ్చి వెళ్ళిపోయే అసౌకర్యం. ఇది బరువుగా, నిండుగా, పిండడం లేదా నొప్పిగా అనిపించవచ్చు. శరీరంలో అసౌకర్యం: చేతులు, వీపు, మెడ, దవడ లేదా కడుపు వంటి పై శరీరంలో నొప్పి లేదా సాధారణ అసౌకర్యం. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది: ఇది ఛాతీలో అసౌకర్యంతో లేదా లేకుండా రావచ్చు. అసాధారణ అనుభూతులు: చల్లని చెమటలు, వికారం, వాంతులు లేదా తలతిరగడం వంటివి కలగడం. పురుషుల కంటే స్త్రీలు ఈ లక్షణాలను అనుభవించే అవకాశం ఎక్కువగా ఉందని వైద్యులు అంటున్నారు.

## ఈ పండును నారింజ కంటే బెస్ట్ అని ఎందుకంటారో తెలుసా?.. ప్రయోజనాలు తెలిస్తే షాకే!




కివి పండు చిన్నగా, చూడటానికి ఆకర్షణీయంగా కనిపించినా, ఇది ఆరోగ్య ప్రయోజనాల పవర్‌హౌస్‌గా చెప్పవచ్చు. ఇందులో విటమిన్ సి, ఫైబర్ శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది కేవలం రుచికి మాత్రమే కాదు, మన శరీరంలోని ప్రతి భాగానికి మేలు చేస్తుంది. ప్రతిరోజూ కివి పండు తినడం అలవాటు చేసుకుంటే మీ జీవితంలో ఎలాంటి అద్భుతమైన ఆరోగ్య మార్పులు జరుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం. అనేక విదేశీ పండ్లలో కివి ఒకటి. దీని బయటి భాగం కొద్దిగా గరుకుగా ఉన్నా, లోపల ఆకుపచ్చని రంగు, నల్లటి గింజలతో అద్భుతమైన రుచిని, పోషకాలను అందిస్తుంది. వైద్యులు కూడా డెంగ్యూ వంటి రోగాల సమయంలో ప్లేట్‌లెట్స్‌ను పెంచడానికి కివి తినమని సిఫార్సు చేస్తుంటారు. విటమిన్ సి యొక్క అపారమైన మూలమైన కివిని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం వలన, మీ నిద్ర నాణ్యత మెరుగుపడుతుంది, జీర్ణ సమస్యలు మటుమాయమవుతాయి మరియు గుండె జబ్బుల నుండి రక్షణ లభిస్తుంది. ఈ పండు అందించే టాప్ 10 ఆరోగ్య ప్రయోజనాల జాబితాను వివరంగా చూద్దాం.

**కివి పండు తినడం వలన కలిగే 10 ప్రధాన ప్రయోజనాలు**

1. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది

కివి పండు రక్తపోటును తగ్గించడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో ఉండే పొటాషియం రక్త నాళాలను సడలించి, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది.

2. రోగనిరోధక శక్తిని పెంచుతుంది

కివి పండులో నారింజ పండు కంటే ఎక్కువ విటమిన్ సి ఉంటుంది. ఇది మీ రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసి, జలుబు, ఫ్లూ వంటి సాధారణ అంటువ్యాధుల నుండి రక్షిస్తుంది.

3. జీర్ణక్రియకు సహాయపడుతుంది

కివి పండులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. దీనిలోని 'యాక్టినిడైన్' అనే ఎంజైమ్ ఆహారంలోని ప్రోటీన్లను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది, తద్వారా అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి.

4. నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది

నిద్రలేమితో బాధపడేవారు రోజూ నిద్రపోయే ముందు ఒకటి లేదా రెండు కివి పండ్లను తింటే మంచిది. కివిలో సెరోటోనిన్ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి నిద్రను ప్రేరేపించే హార్మోన్లను పెంచి, నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తాయి.

5. చర్మ ఆరోగ్యం యవ్వనం

కివిలో ఉండే విటమిన్ సి మరియు యాంటీఆక్సిడెంట్లు కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. ఇది చర్మాన్ని యవ్వనంగా, మృదువుగా ఉంచడంలో సహాయపడుతుంది మరియు ముడతలను తగ్గిస్తుంది.

6. కంటి చూపును మెరుగుపరుస్తుంది

కివిలో లుటిన్ జియాక్సంతిన్ అనే రెండు శక్తివంతమైన సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి వయస్సు సంబంధిత మస్క్యులర్ డిజెనరేషన్ నుండి కళ్ళను రక్షించడంలో సహాయపడతాయి.

7. రక్తంలో చక్కెర నియంత్రణ

కివి పండు గ్లైసెమిక్ ఇండెక్స్ (%+×%) తక్కువగా ఉన్న పండు. దీనిని తినడం వలన రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా విడుదలవుతాయి, ఇది డయాబెటిస్ ఉన్నవారికి లేదా రక్తంలో చక్కెరను నియంత్రించాలనుకునే వారికి మంచిది.

8. రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తుంది

కివి పండులో రక్తం గడ్డకట్టడాన్ని నిరోధించే లక్షణాలు ఉన్నాయి. రోజూ కివి తినడం వల్ల రక్తంలో కొవ్వు (ట్రైగ్లిజరైడ్స్) స్థాయిలు తగ్గుతాయి మరియు రక్తం పల్చగా ఉండటానికి సహాయపడుతుంది.

9. వాపు తగ్గిస్తుంది

దీర్ఘకాలిక వాపును తగ్గించడంలో కివి సహాయపడుతుంది. దీనిలోని యాంటీఆక్సిడెంట్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు శరీరంలో ఏర్పడే వాపును, నొప్పిని తగ్గిస్తాయి.

10. గర్భధారణ సమయంలో ప్రయోజనకరం

కివిలో ఫోలేట్ అధికంగా ఉంటుంది. ఇది గర్భిణీ స్త్రీలకు చాలా ముఖ్యం, ఎందుకంటే ఇది పిండం మెదడు నాడీ వ్యవస్థ అభివృద్ధికి తోడ్పడుతుంది ఏదైనా ఆహార అలవాటును ప్రారంభించే ముందు లేదా మీకు ఏదైనా వైద్యపరమైన సమస్య ఉంటే, వైద్య నిపుణుడిని సంప్రదించడం మంచిది.

## 2 వారాల పాటు మెంతులు తీసుకుంటే ఏమవుతుందో తెలుసా?



మెంతి గింజల్లో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే కడుపులో చికాకు, మలబద్ధకం తదితర సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. అందుకే మెంతిగింజలు తీసుకోవడం వల్ల మంచి ప్రయోజనం లభిస్తుంది. ఒక టేబుల్ స్పూన్ మెంతులు గింజలను.. మెంతులు ఆరోగ్యానికి మంచిదనే విషయం అందరికీ తెలిసిందే. మెంతుల్లోని ఫైబర్, ప్రోటీన్, ఐరన్, కాల్షియం, సోడియం, పొటాషియం, విటమిన్-డి, విటమిన్- సి తదితర పోషకాలు ఉంటాయని, మెంతులో ఆరోగ్యానికి ఎంతో మంచివని నిపుణులు సూచిస్తున్నారు. అయితే అయితే వరుసగా రెండు వారాల పాటు మెంతులు తింటే ఏమవుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**రక్తహీనతను తొలగిస్తుంది:** మెంతి గింజలు శరీరంలోని రక్తహీనతను తొలగించడంలో బాగా పని చేస్తాయి. ఇందులో కరిగే ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిని స్థిరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది: డయాబెటిస్ ఉన్నవారికి ఇది మంచి ఔషధమని నిపుణులు చెబుతున్నారు. మెంతులు పేగుల్లో కొలెస్ట్రాల్‌ను తగ్గించేందుకు పని చేస్తుంది. అలాగే కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉండడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. అలాగే రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.

**జీర్ణక్రియ:** మెంతి గింజల్లో అధికంగా ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అలాగే కడుపులో చికాకు, మలబద్ధకం తదితర సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుంది. అందుకే మెంతిగింజలు తీసుకోవడం వల్ల మంచి ప్రయోజనం లభిస్తుంది. ఒక టేబుల్ స్పూన్ మెంతులు గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టి. మరుసటి రోజు ఉదయం ఖాళీ కడుపుతో వాటిని తింటే అద్భుతమైన ప్రయోజనాలు ఉంటాయంటున్నారు.

**అధికం తీసుకుంటే కూడా ప్రమాదమేనట:** మెంతులను అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల కొన్నిసార్లు అలెర్జీ వంటి సమస్యలు తలెత్తవచ్చు. కొంతమందిలో విరోచనాలు, వికారం, తల తిరగడం వంటి సమస్యలు కనిపించవచ్చు.

**అలర్జీ ఉన్నవారు:** అలెర్జీలు ఉన్న వారు మెంతి గింజలు తినే ముందు వైద్యుడిని సంప్రదించి సలహాలు తీసుకోవడం ఉత్తమమని వైద్యులు సూచిస్తున్నారు. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.

## చలికి దుప్పటి నిండా కప్పుకుని నిద్రపోతున్నారా.. ఈ విషయం తెలిస్తే మళ్లీ ఆ తప్పు చెయ్యరు..



చలికాలంలో దుప్పటితో ముఖం కప్పుకుని నిద్రపోవడం వలన శ్వాస వ్యవస్థకు, ఆరోగ్యానికి ప్రమాదం. ఇది ఆక్సిజన్ తగ్గి, కార్బన్ డయాక్సైడ్ పెంచి మెదడు, గుండెపై ఒత్తిడి పెంచుతుంది. ఇన్ఫెక్షన్లు, నిద్రలేమి, అలసటకు దారితీస్తుంది. ముఖాన్ని కప్పకుండా వెచ్చని దుస్తులు ధరించి, దుప్పటిని మెడ వరకు మాత్రమే ఉంచి, హీటర్‌ను జాగ్రత్తగా వాడటం ద్వారా సురక్షితమైన నిద్రను పొందవచ్చు. చలికాలం వచ్చిందంటే చాలా మంది చలి నుండి రక్షణ కోసం దుప్పటి లేదా బెడ్‌షీట్‌తో ముఖం మొత్తం కప్పుకుని వెచ్చగా నిద్రపోవడానికి ఇష్టపడతారు. ఆ సమయంలో అది సౌకర్యంగా అనిపించినప్పటికీ ఈ అలవాటు మీ శ్వాస వ్యవస్థకు, మొత్తం ఆరోగ్యానికి చాలా హానికరం. ఈ పద్ధతి మీ ఊపిరితిత్తులకు అందే తాజా గాలి పరిమాణాన్ని తగ్గిస్తుంది. ఇది అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.

**ఆక్సిజన్ తగ్గి కార్బన్ డయాక్సైడ్ పెరుగుదల**

మీరు మీ ముఖాన్ని దుప్పటితో కప్పుకున్నప్పుడు, మీరు వదిలేసిన గాలి దుప్పటి లోపల చిక్కుకుపోతుంది. తదుపరి శ్వాస తీసుకున్నప్పుడు మీరు కార్బన్ డయాక్సైడ్ అధికంగా ఉన్న గాలినే మళ్ళీ పీల్చుకుంటారు. శరీరంలో ఆక్సిజన్ కొరత ఏర్పడటం వల్ల మీ మెదడు, గుండెపై తీవ్ర ఒత్తిడి పడుతుంది. ఆక్సిజన్ తక్కువగా ఉండి ఎక్కువగా ఉన్న గాలిలో నిద్రపోవడం వల్ల ఉదయం తలనొప్పి, అలసట, నోరు ఎండిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. 12 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో ఈ ప్రమాదం మరింత అధికంగా ఉంటుంది.

**ఇన్ఫెక్షన్ గుండెపై ప్రభావం**

ఈ అలవాటు కేవలం నిద్ర నాణ్యతను తగ్గించడమే కాకుండా, కొన్ని ఇతర ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది.

**అలెర్జీలు, ఇన్ఫెక్షన్లు:** నోటి నుండి వచ్చే తేమ దుప్పటి లోపల చిక్కుకుపోయి, అక్కడ వెచ్చని, తేమతో కూడిన వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఇది బూజు పెరుగుదలకు, అలెర్జీ కారకాలకు అనుకూలమైన వాతావరణాన్ని ఇస్తుంది. ఫలితంగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, అలెర్జీల ప్రమాదం పెరుగుతుంది.

**నిద్ర నాణ్యత:** ఆక్సిజన్ లేకపోవడం వల్ల మెదడు రాత్రంతా విశ్రాంతి లేకుండా ఉండి గాఢ నిద్రకు ఆటంకం కలుగుతుంది. ఇది రోజంతా బద్ధకాన్ని పెంచుతుంది.

**గుండెపై ఒత్తిడి:** అధికంగా పీల్చుకోవడం వల్ల రక్త నాళాలపై ఒత్తిడి పెరిగి, హృదయ స్పందన రేటు, రక్తపోటు ప్రభావితమవుతాయి.

**చలిలో నిద్రించడానికి సరైన మార్గం**

సురక్షితమైన, ఆరోగ్యకరమైన నిద్ర కోసం మీ ముఖం కప్పుకునే అలవాటును పూర్తిగా మానుకోవాలి. దీనికి బదులుగా ఈ సరైన పద్ధతులను పాటించండి.

**వెచ్చని వస్త్రాలు:** చలిని నివారించడానికి వెచ్చని బట్టలు, టోపీ, సాక్స్ ధరించి నిద్రపోండి. ఎందుకంటే శరీరంలోని వేడి ప్రధానంగా తల, కాళ్ళ ద్వారా విడుదలవుతుంది.

దుప్పటి స్థానం: దుప్పటిని మీ మెడ వరకు మాత్రమే ఉంచండి, ముఖానికి దూరంగా ఉంచండి.

**హీటర్ వాడకం:** పడుకునే ముందు గదిని వెచ్చగా చేయడానికి హీటర్‌ను ఉపయోగించండి. కానీ నిద్రించే ముందు దాన్ని తప్పకుండా ఆపివేయండి. ఆరోగ్యకరమైన నిద్ర కోసం, చలికాలంలో సరైన జాగ్రత్తలు తీసుకోవడం అత్యవసరం.

## బేకింగ్ సోడాను బెడ్ కింద పెడితే ఏమవుతుంది.. ఈ రహస్యం తెలిస్తే అవాక్కే..



బేకింగ్ సోడా వంటతో పాటు ఇప్పుడు మీ నిద్ర నాణ్యత, గది గాలి శుభ్రతను మెరుగుపరచడానికి కొత్త ట్రెండ్‌గా మారింది. సోడియం బైకార్బోనేట్ దుర్వాసనలను గ్రహించి, గాలిని తాజాగా మారుస్తుంది. ఇది పడకగదిలో శ్వాస సమస్యలను తగ్గించి, నిద్రను మెరుగుపరుస్తుంది. దీనిని ఎలా ఉపయోగించాలి అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. వంటగదిలో కేకులు, అప్పాలు చేయడానికి లేదా కొన్ని మొండి మరకలను తొలగించడానికి మాత్రమే ఉపయోగించే బేకింగ్ సోడా ఇప్పుడు కొత్త ట్రెండ్‌గా మారింది. ఈ రోజుల్లో చాలా మంది ప్రజలు తమ నిద్ర నాణ్యత, గదిలోని గాలి శుభ్రత గురించి ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యకు బేకింగ్ సోడా చాలా చవకైన, ప్రభావవంతమైన పరిష్కారం అని నిపుణులు, సోషల్ మీడియా వినియోగదారులు చెబుతున్నారు.

**బేకింగ్ సోడా రహస్యం ఏమిటి?**

బేకింగ్ సోడాలో ఉండే సోడియం బైకార్బోనేట్ అనేది తేలికపాటి ఆల్కలీన్ స్వభావం కలది. దీని ముఖ్యమైన లక్షణం ఏమిటంటే.. ఇది గాలిలోని దుర్వాసనలను గ్రహించే అద్భుతమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

**గాలి నాణ్యత మెరుగుదల**

బేకింగ్ సోడా గదిని పరిమళభరితంగా చేయకపోయినా దుర్వాసనను తొలగించి గాలిని తాజాగా మారుస్తుంది. పడకగదిలోని కాలుష్యం లేదా దుమ్ము కారణంగా మీకు ఊపిరాడనట్లు అనిపించినప్పుడు, బేకింగ్ సోడా ఉపయోగపడుతుంది.

**నిద్ర సమస్యలకు పరిష్కారం**

రాత్రిపూట ముక్కు మూసుకుపోవడం లేదా ఊపిరాడకపోవడం వల్ల నిద్ర పట్టడంలో ఇబ్బంది పడేవారికి బేకింగ్ సోడా ఒక చవకైన ఉపశమన మార్గం. ఇది చిన్నపాటి శ్వాస సమస్యలను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. ముఖ్య గమనిక: తీవ్రమైన అలెర్జీలు లేదా శ్వాస సమస్యలు ఉన్నవారికి బేకింగ్ సోడా ఎయిర్ ప్యూరిఫైయర్‌కు లేదా డాక్టరు సలహాకు ప్రత్యామ్నాయం కాదు.

**బేకింగ్ సోడాను ఎలా ఉపయోగించాలి?**

మీరు పడకగదిలో గాలి నాణ్యతను మెరుగుపరచడానికి బేకింగ్ సోడాను ఉపయోగించాలనుకుంటే.. ఈ సాధారణ పద్ధతిని అనుసరించండి.. గిన్నె ఎంచుకోండి: శుభ్రమైన గాజు పింగాణీ లేదా మందపాటి ప్లాస్టిక్ కప్పు లేదా చిన్న గిన్నెను తీసుకోండి.

**పొడిని చల్లండి:** ఈ గిన్నెలో బేకింగ్ సోడా పొడిని చదునైన ఉపరితలంపై పడేలా తేలికగా చల్లండి.

**ఉంచాల్సిన స్థలం:** ఆ గిన్నెను ఎవరూ తన్నకుండా లేదా నెట్టకుండా సురక్షితంగా మంచం కింద ఉంచండి. చాలా మంది దీనిని మంచం మధ్యలో ఛాతీకి దగ్గరగా ఉన్న ప్రాంతాన్ని ప్రభావితం చేయడానికి ఉంచుతారు. గాలి నాణ్యతను మెరుగ్గా ఉంచడానికి ప్రతి 3 నుండి 4 వారాలకు ఒకసారి ఆ పాత పొడిని తీసివేసి, కొత్త బేకింగ్ సోడాను మార్చడం చాలా ముఖ్యం. వంటకు మించి ఇంటి వాతావరణాన్ని మెరుగుపరచడంలో బేకింగ్ సోడా చూపించే ప్రభావం దానిపై మీ దృక్పథాన్ని ఖచ్చితంగా మారుస్తుంది.

## తరచూ దురద ఇబ్బంది పెడుతుందా.. లైట్ తీసుకోవద్దు.. ఆ విటమిన్ లోపాలకు సంకేతం కావచ్చు..



కొన్ని సార్లు మనకు ఊరికే దురదపెడుతుంది. దాన్ని గోర్లతో గీరడం ద్వారా అది మరింత తీవ్రం అవుతుంది. అయితే ఇది సాధారణ సమస్య అనుకొని లైట్ తీసుకుంటే పెద్ద పొరపాటే. ఎందుకంటే ఇది దీర్ఘ కాలంలో తీవ్రమైన అనారోగ్యానికి లేదా శరీరంలో పోషకాహార లోపానికి సంకేతం కూడా కావచ్చు. కాబట్టి ఏ విటమిన్ లోపం కారణంగా ఇలాంటి సమస్య వస్తుందో తెలుసుకుందాం పదండి. చాలా మంది తరచూ దురదపెట్టడం అనే సమస్యను ఎదుర్కొంటారు. చాలా మంది ఇది సాధారణ సమస్య, అలర్జీల కారణంగా వస్తుందని అనుకుంటారు. అలా అనుకుంటే పొరపాటే. ఎందుకంటే ఇది దీర్ఘకాలంలో తీవ్ర అనారోగ్యానికి దారి తీయవచ్చు, ఇది శరీరంలోని పోషకాహార లోపానికి సంకేతం కావచ్చు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, శరీరంలో కొన్ని విటమిన్ల లోపం ఉన్నప్పుడు ఇలాంటి దురద పెడుతుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ఏ విటమిన్ లోపం కారణంగా ఇలాంటి సమస్య వస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.

శరీరంలో దురద పెంచేందుకు కారణమయ్యే విటమిన్ లోపాలు ఇవే

**విటమిన్ ఎ:** ఎవరికైనా ఏ విటమిన్ లోపం ఉంటే వారికి తరచూ దురద పెడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ విటమిన్ లోపం వల్ల శరీరం పొరిబారడం, దురద పెట్టడం జరుగుతుందని చెబుతున్నారు. చలికాలంలో ఈ సమస్య మరింత తీవ్రతరం అవుతుందని.. ఎవరైనా ఇలాంటి సమస్య బారీన పడితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

**విటమిన్ బి12:** విటమిన్ బి12 లోపం వల్ల కూడా శరీరంలో దురద సమస్య ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ లోపం వల్ల చేతులు, కాళ్లలో ఎక్కువ దురద పెడుతుంది. ఇదే కాకుండా విటమిన్ బి3 లోపం వల్ల కూడా దురద పెడుతుంది. ఈ విటమిన్ లోపాన్ని నియాసిన్ అని కూడా అంటారు.విటమిన్ ఈ, సి: మీకు తెలుసా?

# ఒక్క ఏడాదిలోనే ఎన్ని లక్షల ట్రాక్టర్లు అమ్ముడయ్యాయో తెలుసా? కంపెనీలతో పాటే దేశానికి లాభమేంటంటే?



2025లో గ్రామీణ భారత్‌లో రికార్డు స్థాయిలో ట్రాక్టర్ అమ్మకాలు జరిగాయి, ఇది బలమైన ఆర్థిక వ్యవస్థను సూచిస్తుంది. వ్యవసాయ ఆదాయం పెరగడం, మంచి పంటలు రైతుల కొనుగోలు శక్తిని పెంచాయి. మహీంద్రా వంటి కంపెనీలు అధిక లాభాలు పొందాయి. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామీణ భారత్ గ్రాఫ్ వేగంగా మారుతోంది, దాని ప్రత్యక్ష ప్రభావం ట్రాక్టర్ మార్కెట్‌లో స్పష్టంగా కనిపిస్తుంది. 2025లో రికార్డు స్థాయిలో ట్రాక్టర్ అమ్మకాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ గతంలో కంటే బలంగా మారుతున్నాయని సూచిస్తున్నాయి. వ్యవసాయ ఆదాయం, మెరుగైన పంటలు, నగదు ప్రవాహం రైతుల విశ్వాసాన్ని పెంచడమే కాకుండా ట్రాక్టర్ కంపెనీలకు, వాటి అనుబంధ స్టాక్‌లకు కూడా ప్రోత్సాహాన్ని అందించాయి. ఖీూణూ డేటా ప్రకారం.. 2025 క్యాలెండర్ సంవత్సరంలో దేశవ్యాప్తంగా సుమారు 9.97 లక్షల ట్రాక్టర్లు అమ్ముడయ్యాయి. ఈ సంఖ్య 2024తో పోలిస్తే 11 శాతానికి పైగా పెరుగుదలను సూచిస్తుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పంట పరిస్థితులు మెరుగుపడుతున్న సమయంలో రైతుల కొనుగోలు శక్తి పెరిగిన సమయంలో ఈ అమ్మకాలు జరిగాయి. ట్రాక్టర్లకు డిమాండ్ పెరగడానికి అతిపెద్ద కారణం గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక పరిస్థితి బలోపేతం కావడం. ఖరీఫ్ పంట బాగా ఉండటం, వాతావరణం అనుకూలంగా ఉండటం, జలాశయాల్లో నీరు పుష్కలంగా ఉండటం వల్ల రబీ పంటలు నాటడానికి ప్రోత్సాహం లభించింది. దీనివల్ల రైతులకు నగదు అందింది, పెద్ద వ్యవసాయ పరికరాల కొనుగోలు పెరిగింది. అందుకే ట్రాక్టర్ మార్కెట్లో డిమాండ్ సంవత్సరం చివరి నాటికి మరింత పెరిగింది. మహీంద్రా అండ్ మహీంద్రా ట్రాక్టర్ మార్కెట్లో తన నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసుకుంది. 2025లో కంపెనీ అత్యధిక ట్రాక్టర్లను విక్రయించి, దాదాపు 24 శాతం మార్కెట్ వాటాను చేరుకుంది. స్వరాజ్ ట్రాక్టర్లు, ఇంటర్నేషనల్ ట్రాక్టర్లు కూడా అగ్రశ్రేణి ఆటగాళ్లలో ఉన్నాయి. సాుఖీజు, ఎస్కార్ట్స్ కుబోటా, జాన్ డీర్ ఇండియా, ఐషర్ ట్రాక్టర్లు కూడా బలమైన అమ్మకాలను నమోదు చేశాయి.

### స్టాక్ మార్కెట్ కూడా లాభపడుతోంది

ట్రాక్టర్ అమ్మకాలు స్టాక్ మార్కెట్‌లో కూడా ప్రతిబింబిస్తున్నాయి. గ్రామీణ భారతదేశంలో బలమైన ఉనికిని కలిగి ఉన్న కంపెనీల షేర్లపై పెట్టుబడిదారులు ఆసక్తిని పెంచుకున్నారు. బలమైన అమ్మకాలు, మెరుగైన మార్జిన్లు, భవిష్యత్ వృద్ధి అంచనాలు ఈ స్టాక్‌లకు మద్దతు ఇచ్చాయి. గత మూడు నెలల్లో కంపెనీ పనితీరును పరిశీలిస్తే, దాని షేర్లు 6.14 శాతం లాభపడ్డాయి. ప్రస్తుతం కంపెనీ షేర్లు రూ.3,724 వద్ద ట్రేడవుతున్నాయి. ఇంకా గత మూడు నెలల్లో ఐషర్ మోటార్స్ స్టాక్ 8.5 శాతం రాబడిని ఇచ్చింది. ప్రస్తుతం కంపెనీ షేర్లు రూ.7,551 వద్ద ట్రేడవుతున్నాయి.

# దేశ +ఆూ వృద్ధి రేటు అంచనాపై SBI సంచలన రిపోర్ట్..! 2026లో ఎలా ఉంటుందో చెప్పేసింది..!




ప్రభుత్వం కొత్త బేస్ ఇయర్‌ను (2022-23) ఆమోదిస్తే,ిి26లో భారతదేశ ఆర్థిక వృద్ధి ప్రస్తుత 7.4 శాతం అంచనాలను మించవచ్చు. సాదీ× ప్రకారం, కొత్త బేస్ ఇయర్‌తో ఇది 7.5 శాతం పైన ఉండవచ్చు. సేవా రంగం ప్రధాన చోదక శక్తిగా నిలుస్తుంది. ప్రభుత్వం కొత్త +ఆూ బేస్ సంవత్సరాన్ని ఆమోదించినప్పుడు, 2026 ఆర్థిక సంవత్సరంలో భారతదేశ ఆర్థిక వృద్ధి ప్రస్తుత అధికారిక అంచనాల కంటే ఎక్కువగా ఉండవచ్చు. ప్రస్తుతం జాతీయ గణాంక కార్యాలయం అంచనా 26కి వాస్తవ +ఆూ వృద్ధి 7.4 శాతంగా ఉంది. ఇదిి25లో 6.5 శాతంగా ఉంది. అంచనాలు స్థూల విలువ ఆధారిత వృద్ధిని 7.3 శాతంగా అంచనా వేస్తుండగా, నామమాత్రపు +ఆూ వృద్ధిని 8 శాతంగా అంచనా వేస్తున్నాయి. బేస్ ఇయర్‌ను 2022-23కి మార్చిన తర్వాత వృద్ధి వేగం వేగవంతం కావచ్చని సాదీ× అంచనా వేసింది. 26లో +ఆూ వృద్ధి 7.5 శాతానికి దగ్గరగా ఉండవచ్చని, కొత్త బేస్ ఇయర్ ప్రవేశపెట్టిన తర్వాత మరింత పెరిగే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. మరిన్ని డేటా, మార్పులను కలిగి ఉన్న రెండవ ముందస్తు అంచనాను ఫిబ్రవరి 27, 2026న విడుదల చేయనున్నట్లు బ్యాంక్ పేర్కొంది. బేస్ ఇయర్‌లో మార్పు కారణంగా వచ్చిన మార్పులను ఈ అంచనాలు ప్రతిబింబిస్తాయని భావిస్తున్నారు. గత ధోరణులను ప్రస్తావిస్తూ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (చీూూ) +ఆూ వృద్ధి అంచనాల మధ్య వ్యత్యాసం ఎల్లప్పుడూ 20-30 బేసిస్ పాయింట్ల ఇరుకైన పరిధిలో ఉందని నివేదిక పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రకారం.. చీూూ ప్రస్తుత వృద్ధి అంచనా 26కి 7.4 శాతం సహేతుకంగా కనిపిస్తుందని, చాలా అంచనాలకు అనుగుణంగా ఉందని పేర్కొంది. ఆదాయ స్థాయిలలో మెరుగుదలలను కూడా నివేదిక హైలైట్ చేసింది, తలసరి జాతీయ ఆదాయం 26లో సంవత్సరానికి రూ.16,025 పెరిగి రూ.247,487కి చేరుకుంటుందని అంచనా వేయబడింది, ఇది వృద్ధి అంచనా వేగాన్ని ప్రతిబింబిస్తుంది. రంగాల వారీగా అంచనాలు వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాలలో మందగమనాన్ని సూచిస్తున్నాయి, గత సంవత్సరం 4.6 శాతంతో పోలిస్తేి26లో వృద్ధి 3.1 శాతంగా అంచనా వేయబడింది. సేవల రంగం మొత్తం వృద్ధిని నడిపిస్తుందని అంచనా వేయబడింది, 26లో వృద్ధి 9.1 శాతంగా అంచనా వేయబడింది, ఇది గత సంవత్సరం 7.2 శాతం కంటే గణనీయంగా ఎక్కువ.

# నీళ్లు, పాల కంటే పెట్రోల్ వెరీ చీప్.. లీటర్ వాటర్ బాటిల్ ఎంతో తెలిస్తే అవాక్కవడం పక్కా.. ఎక్కడంటే..?




ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలు ఉన్న దేశం.. కానీ అక్కడ లీటరు పెట్రోల్ కంటే లీటరు తాగునీటి ధర ఐదు రెట్లు ఎక్కువ. ఒకప్పుడు సిరిసంపదలతో తులతూగిన దేశం, నేడు తిండి కోసం చెత్తకుప్పలను వెతుక్కునే స్థితికి ఎలా చేరింది..? అసలు వెనిజులా ఎందుకు కుప్పకూలింది? మదురో పతనం వెనుక ఉన్న అసలు కారణాలేంటి అనేది తెలుసుకుందాం.. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలు కలిగిన దేశం, ఒకప్పుడు లాటిన్ అమెరికాలోనే అత్యంత సంపన్నమైన దేశంగా వెలుగొందిన వెనిజులా నేడు తీవ్ర సంక్షోభంలో ఉంది. అధ్యక్షుడు నికోలస్ మదురో అరెస్టుతో ఆ దేశంలో 13 ఏళ్ల సుదీర్ఘ పాలన అకస్మాత్తుగా ముగిసింది. అయితే ఈ రాజకీయ మార్పు వెనుక దశాబ్దాల కాలపు ఆర్థిక విధ్వంసం, ఆకలి కేకలు, అణచివేత దాగి ఉన్నాయి. వెనిజులా ఆర్థిక పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే.. అక్కడ నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తులో ఉన్నాయి. ఆశ్చర్యకరంగా.. లీటరు పెట్రోల్ ధర కంటే లీటరు తాగునీటి ధర ఐదు రెట్లు ఎక్కువగా ఉంది.

### రేట్లు ఇలా

**పెట్రోల్ 1 లీటరు రూ. 45.10**
**పాలు 1 లీటరు రూ. 160.60**
**వాటర్ బాలిట్ ఉ రూ. 223.70**
**వంట నూనె ఉ రూ. 315 ఉ 405**

చమురు నిల్వలు పుష్కలంగా ఉన్నా.. అమెరికా ఆంక్షలు, సరఫరా గొలుసు దెబ్బతినడంతో స్వచ్ఛమైన తాగునీరు అక్కడ ఒక విలాసవంతమైన వస్తువుగా మారిపోయింది.

### ఆర్థిక పతనానికి కారణాలేంటి?

నికోలస్ మదురో నాయకత్వంలో వెనిజులా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడానికి ప్రధానంగా మూడు కారణాలు కనిపిస్తున్నాయి: చమురుపై అతిగా ఆధారపడటం: వ్యవసాయం, తయారీ రంగాలను విస్మరించి కేవలం చమురుపైనే దేశం ఆధారపడింది. 2010లో చమురు ధరలు పడిపోవడంతో ఆదాయం ఒక్కసారిగా ఆగిపోయింది. పతనం: ప్రభుత్వ చమురు సంస్థ ూణఙూూ రాజకీయీకరణకు గురైంది. నైపుణ్యం లేని విధేయులకు పదవులు ఇవ్వడం, నిర్వహణ లోపం వల్ల ఉత్పత్తి భారీగా క్షీణించింది. అధిక ద్రవ్యోల్బణం: ఆదాయం లేక ప్రభుత్వం విచ్చలవిడిగా కరెన్సీని ముద్రించింది. దీనివల్ల బొలివర్ కరెన్సీ విలువ సున్నాకి పడిపోయింది. 2021లో ప్రభుత్వం కరెన్సీ నోట్లపై ఏకంగా ఆరు సున్నాలను తొలగించాల్సి వచ్చింది. ఒక కిలో చికెన్ కొనాలన్నా సంచులతో డబ్బులు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

### ఆకలి చావులు ఉ సామూహిక వలసలు

2021 నాటి నివేదికల ప్రకారం.. వెనిజులాలో 94శాతం జనాభా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. ఆహారం దొరకక ప్రజలు చెత్త కుప్పల్లో వెతుక్కునే దుస్థితి నెలకొంది. ఈ కష్టాలు భరించలేక దాదాపు 60 లక్షల మంది ప్రజలు కొలంబియా, బ్రెజిల్ వంటి పొరుగు దేశాలకు వలస వెళ్ళిపోయారు. ఇది ఆధునిక చరిత్రలోనే అతిపెద్ద మానవతా సంక్షోభాలలో ఒకటిగా నిలిచింది.

### వివాదాలు.. అణచివేత

2013లో హ్యూగో చావెజ్ మరణం తర్వాత పగ్గాలు చేపట్టిన మదురో, అధికారాన్ని నిలబెట్టుకోవడానికి ప్రజాస్వామ్య విలువలని తుంగలో తొక్కారనే విమర్శలు ఉన్నాయి. 2018, 2024 ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని అంతర్జాతీయ సమాజం మదురో ప్రభుత్వాన్ని గుర్తించడానికి నిరాకరించింది. ప్రతిపక్షాలను అణచివేయడం, మీడియాపై ఆంక్షలు విధించడం ఆయన పాలనలో సర్వసాధారణంగా మారాయి. అమెరికా దళాల చేతిలో మదురో చిక్కడంతో వెనిజులాలో ఒక చీకటి అధ్యాయం ముగిసిందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడం, ప్రజల ఆకలి తీర్చడం ఇప్పుడు రాబోయే నాయకత్వానికి ఉన్న అతిపెద్ద సవాలు.

# 75 శాతం సంపద సమాజానికే..! కొడుకు మరణంతో వేదాంత గ్రూప్ అధినేత సంచలన నిర్ణయం!




వేదాంత గ్రూప్ ఛైర్మన్ అనిల్ అగర్వాల్ కుమారుడు అగ్నివేష్ అగర్వాల్ 49 ఏళ్ల వయస్సులో కన్నుమూశారు. స్కీయింగ్ ప్రమాదం తర్వాత కోలుకుంటుండగా గుండెపోటు రావడంతో ఆయన మరణించారు. అనిల్ అగర్వాల్ ఈ విషాద వార్తను పంచుకుంటూ, తన 75 శాతం సంపదను సమాజ సేవకు అంకితం చేస్తానని ప్రకటించారు. వేదాంత గ్రూప్ ఛైర్మన్ అనిల్ అగర్వాల్ కుమారుడు అగ్నివేష్ కన్నుమూసిన విషయం తెలిసిందే. అనిల్ అగర్వాల్ స్వయంగా తన కొడుకు మరణ వార్తను పంచుకున్నారు. ఒక పోస్ట్‌లో నా ప్రియమైన కుమారుడు అగ్నివేష్ చాలా త్వరగా మమ్మల్ని విడిచిపెట్టాడు. అతనికి కేవలం 49 సంవత్సరాలే, ఆరోగ్యంగా, జీవితం, కలలతో నిండి ఉంది. యునైటెడ్ స్టేట్స్‌లో స్కీయింగ్ ప్రమాదం తర్వాత న్యూయార్క్‌లోని మౌంట్ సినాయ్ ఆసుపత్రిలో కోలుకుంటూ ఉండగా గుండెపోటు రావడంతో అగ్నివేష్ మరణించినట్లు ఆయన తెలిపారు.

### 75 శాతం సంపాదన సమాజానికి..

ఏ బిడ్డ ఆకలితో నిద్రపోకూడదని, ఏ బిడ్డ విద్యకు దూరం కాకూడదని, ప్రతి స్త్రీ తన కాళ్లపై నిలబడాలని, దేశంలోని ప్రతి యువతకు అర్థవంతమైన పని ఉండాలని మేం కలలు కన్నాం. మనం సంపాదించే ప్రతిదానిలో 75 శాతం కంటే ఎక్కువ సమాజానికి ఇస్తామని నేను హామీ ఇచ్చాను. ఈ రోజు నేను ఆ వాగ్దానాన్ని పునరుద్ఘాటిస్తున్నాను అని అనిల్ అగర్వాల్ అన్నారు. అనిల్ అగర్వాల్‌కు అగ్నివేశ్‌తో పాటు కుమార్తె ప్రియ ఉన్నారు. ఆమె వేదాంతా లిమిటెడ్ బోర్డు మెంబర్. హిందుస్థాన్ జింక్ లిమిటెడ్‌కు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. వేదాంతా అనుబంధ సంస్థ తల్వండి సోబో పవర్ లిమిటెడ్‌కు అగ్నివేశ్ ఛైర్మన్. అనిల్ అగర్వాల్ నికర సంపద 330 కోట్ల డాలర్లు.

# పండగ వేళ అందనంత స్థాయికి నాటుకోడి ధరలు.. కేజీ ఎంతో తెలిస్తే షాక్.. రూ.వేలు ఖర్చు పెట్టాల్సిందే



చికెన్ ధరలు తగ్గనంటున్నాయి. ఇప్పటికే బాయిలర్ చికెన్ ధరలు ఆమాంతం పెరిగాయి. కేజీ చికెన్ ధర రూ.320 వరకు పెరిగాయి. వీటికి పోటీగా నాటుకోళ్ల ధరలు కూడా ఆకాశాన్నంటున్నాయి. పండుగ వేళ ఏకంగా కేజీ నాటుకోడి రూ.2,500 వరకు పెరిగింది. సంక్రాంతి పండుగ వస్తుండటంతో తెలుగు రాష్ట్రాల్లో నాటుగోళ్లకు ఫుల్ డిమాండ్ పెరిగింది. పండుగ సందర్భంగా ప్రజలు మాంసం ఎక్కువ తింటూ ఉంటారు. బాయిలర్ చికెన్ కంటే నాటుకోడి చికెన్ తినేందుకు ఆసక్తి చూపిస్తారు. అలాగే పండుగ సందర్భంగా కనుమ రోజు గ్రామ దేవతలకు నాటుకోళ్లను మొక్కులుగా చెల్లిస్తారు. అలాగే ఇంటికొచ్చే అతిధులకు నాటుకోళ్లతో రకరకాల వంటకలు వడ్డిస్తారు. దీంతో ప్రతీసారి సంక్రాంతి పండుగ సమయంలో నాటుకోళ్లకు బాగా డిమాండ్ ఉండటంతో వీటి ధరలు విపరీతంగా పెరుగుతూ ఉంటాయి. సాధారణ రోజుల్లో కేజీ రూ.వెయ్యి ఉండే నాటుకోడి ధర.. పండుగ సమయాల్లో రూ.వెయ్యి నుంచి రూ.1500 వరకు ఉంటుంది. ఈ సారి చికెన్ రేట్లు పెరగడం, నాటుకోళ్లను పెంచేవారు గ్రామాల్లో తగ్గిపోవడంతో వీటి ధర మరింతగా పెరిగింది.

### కేజీ నాటుకోడి రూ.2 వేలు

ప్రస్తుతం సంక్రాంతి డిమాండ్ దృష్ట్యా కేజీ నాటుకోడి ధర రూ.2 వేల నుంచి రూ.2,500 వరకు పలుకుతోంది. నాటుకోళ్లను పెంచేవాళ్లు తగ్గిపోవడంతో వీటి ఉత్పత్తి తగ్గిపోయింది. దీని వల్ల డిమాండ్ ఎక్కువగా ఉండటంతో నాటుకోళ్ల ధర భారీగా పలుకుతోంది. కేజీ మటన్ రూ.800 పలుకుతుండగా.. దానికి మించి నాటుకోళ్ల ధర ఉండటం విశేషం. పండక్కి నాటుకోడి మాంసం తినడం ఒక సంప్రదాయంగా భావిస్తారు. ఇక గ్రామాల్లోనే కాదు పట్టణాల్లో కూడా నాటుకోడి ధరలు పెరిగాయి. కేజీ రూ.వెయ్యి వరకు చేరుకుంది. గ్రామాల్లో నాటుకోళ్లు దొరక్కపోవడంతో ఎక్కడ దొరుకుతాయో అని తెలిసినవారిని ఆరా తీస్తున్నారు. పుంజు కంటే పెట్టలను కొనుగోలు చేసేందుకు పోటీ పడుతున్నారు.

### వైరస్ ప్రభావంతో ఎఫెక్ట్

ఇటీవల కోళ్లు వైరస్ బారిన పడి మరణిస్తున్నాయి. నాటుకోళ్లకు కూడా ఈ వైరస్‌లు సోకి మృత్యువాత పడుతున్నాయి. దీంతో పల్లెల్లో కోళ్లను పెంచేందుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. దీని వల్ల కూడా వాటి రేట్లు పెరుగుతున్నాయి. అటు పండుగ కారణంగా సరఫరా ఎక్కువగా ఉండటంతో బాయిలర్ చికెన్ ధరలు కూడా పెరుగుతున్నాయి. ప్రస్తుతం కేజీ స్కిన్‌లెస్ ధర రూ.320గా ఉంది. పండుగ సమయాల్లో రూ.350 వరకు కూడా చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# 5 స్టాక్స్‌తో రూ. 4 కోట్లు..! ఉద్యోగంతో పన్లేదిక.. దెబ్బకు తలరాతే మారుతుంది..



స్టాక్ మార్కెట్‌లో ఎక్కువగా నష్టాలే వస్తాయి. అస్సలు దాని జోలికి వెళ్లకపోవడమే మంచిదని అంటుంటారు. అయితే 90 శాతం మంది నష్టపోవడానికి ట్రేడింగ్ వర్సెస్ ఇన్వెస్టింగ్‌పై అవగాహన లేకపోవడం, మల్టీబ్యాగర్ స్టాక్స్‌ను గుర్తించడం, స్టాప్ లాస్ మరవడం లాంటివి ప్రధాన కారణాలు.. స్టాక్ మార్కెట్ అంటేనే చాలామందికి డబ్బు పోతుందనే భయం ఉంటుంది. అయితే లక్ష రూపాయలతో స్టాక్ మార్కెట్‌లో ఇన్వెస్ట్‌మెంట్ మొదలుపెట్టి.. సరైన అవగాహనతో లక్షలు, కోట్లు సంపాదించవచ్చునని బిజినెస్ నిపుణులు అంటున్నారు. స్టాక్ మార్కెట్‌లో 90 శాతం మంది డబ్బు కోల్పోవడం వెనుక చాలా కారణాలు ఉన్నాయి. మార్కెట్‌ను సరిగ్గా అర్థం చేసుకోకపోవడం, సరైన జ్ఞానం లేకపోవడం ఇందుకు ప్రధాన కారణాలని బిజినెస్ నిపుణుడు గణేష్ కుమార్ అట్లూరి అన్నాడు. స్టాక్ మార్కెట్ అంటే వ్యాపారంపై వ్యాపారం చేయడమని, కంపెనీల వ్యాపారాన్ని మనం అర్థం చేసుకోవాలని సూచించాడు. చాలామంది పెట్టుబడిదారులు దీర్ఘకాలిక ఆలోచనతో వచ్చినా, తక్కువ సమయంలోనే రోజువారీ ట్రేడింగ్‌కు మారి భావోద్వేగాలకు లోనవుతారని వివరించాడు. స్టాక్ మార్కెట్‌లో దీర్ఘకాలిక పెట్టుబడులు చాలా ఎక్కువగా ఉంటాయని.. మీరు ఏ పొలిటికల్ లీడర్ లేదా పలువురు సెలబ్రిటీల పోర్ట్‌ఫోలియోలు చూసినా.. అలాగే ఏస్ ఇన్వెస్టర్లను గమనించినా.. వారంతా ఇప్పుడు ధనవంతులుగా మారారు. 20-30 సంవత్సరాల క్రితం కొన్న స్టాక్స్‌ను అట్టిపెట్టుకోవడం ద్వారా ఈ సంపదను సంపాదించారని చెప్పుకొచ్చాడు. ఎణఖీజ బ్యాంక్, ఇన్ఫోసిస్, ఎజూ, టైటాన్, రిలయన్స్, బజాజ్ ఫైనాన్స్, విప్రో లాంటి స్టాక్స్ కూడా ఒకప్పుడు తక్కువ ధరలో ఉండి, కాలక్రమేణా భారీగా పెరిగాయని చెప్పాడు. స్టాక్ కొనే ముందు, ఆ కంపెనీ, అది పనిచేసే రంగం వృద్ధి సామర్థ్యాన్ని అర్థం చేసుకోవాలని సూచించాడు. బ్యాంకింగ్ రంగం వంటి పెద్ద సెక్టార్లలో వృద్ధికి ఎక్కువ అవకాశం ఉంటుందని అన్నాడు. కోవిడ్ సమయంలో తన కుమార్తె డీమ్యాట్ ఖాతాలోని రూ. 2.75 లక్షల విలువైన స్టాక్స్‌ను(డిక్సన్ టెక్నాలజీస్, లారస్ ల్యాబ్స్ లాంటివి) అమ్మేయడంతో ఇప్పుడు రూ. 75 లక్షల విలువైన పోర్ట్‌ఫోలియోను కోల్పోయానని అతడు తెలిపాడు. మంచి స్టాక్స్‌ను కొన్నప్పుడు పానిక్ అవ్వకూడదనేది కచ్చితంగా నేర్చుకోవాల్సిన పాఠం అని చెప్పుకొచ్చాడు.

# 2026-27 బడ్జెట్‌కు డేట్ ఫిక్స్! ఈ సారి బడ్జెట్‌తో చరిత్ర సృష్టించనున్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్




2026-27 కేంద్ర బడ్జెట్ తేదీలు ఖరారయ్యాయి. ఫిబ్రవరి 1న లోక్‌సభలో ప్రవేశపెడతారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి బడ్జెట్‌ను సమర్పిస్తారు. జనవరి 28న రాష్ట్రపతి ప్రసంగంతో పార్లమెంటు సమావేశాలు మొదలవుతాయి. ఈ బడ్జెట్‌లో బీమా రంగం గురించి కీలక అంశాలు ఉండొచ్చు. 2026ఉ27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికి డేట్ ఫిక్స్ అయింది. వచ్చే నెల అంటే ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. జనవరి 29న ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టనున్నారు. ఈ బడ్జెట్‌తో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. జనవరి 28న సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించడంతో పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభమవుతాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర అగ్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు రాష్ట్రపతి ప్రసంగానికి హాజరు కానున్నారు. ఆదివారం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఇది రెండోసారి మాత్రమే. గతంలో ఫిబ్రవరి 28, 1999న అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా 1999ఉ2000 సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.

### బీమా రంగం..

2026 కేంద్ర బడ్జెట్ దగ్గర పడుతున్న కొద్దీ బీమా రంగం కూడా అధిక కేటాయింపులు లేదా పన్ను ప్రోత్సాహకాలు వంటి స్వల్పకాలిక చర్యలకు మించి తన అంచనాలను మారుస్తోంది. దీర్ఘకాలిక వృద్ధిని నడిపించే నిర్మాణాత్మక సంస్కరణల కోసం చూస్తోంది. బీమా వ్యాప్తిని విస్తరించడం, పదవీ విరమణ భద్రతను బలోపేతం చేయడం, అన్ని విభాగాలలో రిస్క్ రక్షణను మెరుగుపరచడంపై ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరిని పరిశ్రమ వాటాదారులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

## ఈ పండు ఎక్కడ కనిపించినా వదలకండి..! ఎన్నో ఆరోగ్య సమస్యలకు ఛూమంత్రం



శీతాకాలంలో మార్కెట్‌కు అనేక రకాల పండ్లు దర్శనమిస్తాయి. అలాంటి పండ్లలో స్టార్ ఫ్రూట్ ఒకటి. దీనిని ధరేహులి (స్టార్ ఫ్రూట్), కరంబల పండు, కరాంబోలా, కర్బల, కరిమదల, కామరాద్రాక్షి, నక్షత్ర హులి వంటి పలు పేర్లతో పిలుస్తారు. ఈ పండు ఆక్సిడేసి కుటుంబానికి చెందినది. దీని శాస్త్రీయ నామం అవెర్రోవా కారాంబోలా.. సాధారణంగా శీతాకాలంలో మార్కెట్‌కు అనేక రకాల పండ్లు దర్శనమిస్తాయి. అలాంటి పండ్లలో స్టార్ ఫ్రూట్ ఒకటి. దీనిని ధరేహులి (స్టార్ ఫ్రూట్), కరంబల పండు, కరాంబోలా, కర్బల, కరిమదల, కామరాద్రాక్షి, నక్షత్ర హులి వంటి పలు పేర్లతో పిలుస్తారు. ఈ పండు ఆక్సిడేసి కుటుంబానికి చెందినది. దీని శాస్త్రీయ నామం అవెర్రోవా కారాంబోలా. మీరు స్టార్ ఫ్రూట్ చాలా సార్లు చూసి ఉంటారు. దీని రుచి కూడా అద్భుతంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి కూడా అంతే ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ స్టార్ ఫ్రూట్ కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుందని పోషకాహార నిపుణులు అంటున్నారు. కాబట్టి ఈ పండ్లు ఆరోగ్యానికి ఎంత ప్రయోజనకరంగా ఉంటాయో, ఏ సమస్యలకు నివారిణిగా పనిచేస్తాయో ఇక్కడ తెలుసుకుందాం..

### స్టార్ ఫ్రూట్ ఆరోగ్య ప్రయోజనాలు

స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ బి6 ఉంటుంది. ఇది శరీర జీవక్రియను పెంచడంలో సహాయపడుతుంది. ఫలితంగా కేలరీలు త్వరగా కరిగిపోతాయి. కొవ్వు తగ్గుతుంది. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. అంతే కాదు ఇది కాలానుగుణ వ్యాధుల నుంచి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి త్వరగా ఉపశమనం కలిగిస్తుంది. అదనంగా ఈ పండ్లలో ఉండే విటమిన్ సి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మం పొడిబారకుండా నిరోధిస్తుంది. సుమారు 100 గ్రాముల స్టార్ ఫ్రూట్‌లో దాదాపు 2.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, ఆమ్లత్వం వల్ల కలిగే సమస్యల నుంచి ఉపశమనం అందించడం ద్వారా మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. నాడీ వ్యవస్థ కూడా మెరుగుపడుతుంది. నరాల బలహీనత తగ్గుతుంది. మెడ, భుజం నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. స్టార్‌ఫ్రూట్‌లో విటమిన్ ఎ కూడా పుష్కలంగా ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా, ఇది కళ్ళను కూడా రక్షిస్తుంది. అంతే కాదు ఇది దృష్టిని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ఈ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కళ్ళలో కంటిశుక్లం రాకుండా చేస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇందులో ఉండే విటమిన్ బి6 మెదడు పనితీరును పెంచి ఆరోగ్యంగా ఉంచుతుంది.

## స్టైల్?గా కనిపించేందుకు స్మార్ట్? వాచీ పెట్టుకుంటున్నారా.. ఈ విషయం తెలుసుకోండి!



ఈ రోజుల్లో స్మార్ట్‌వాచ్‌లు కేవలం సమయం చూడటానికి మాత్రమే కాదు, హార్ట్? బీట్?, నడిచే దూరం, ఒంట్లో ఖర్చయ్యే కాలరీలు, నిద్ర ట్రాకింగ్ వంటి ఆరోగ్య సమాచారాన్ని అందించి మనుషుల జీవితాల్లో ముఖ్యమైన భాగంగా మారాయి. అయితే, ఈ సాంకేతికత ఆకర్షణలో దాగి ఉన్న .. ఈ రోజుల్లో స్మార్ట్‌వాచ్‌లు కేవలం సమయం చూడటానికి మాత్రమే కాదు, హార్ట్? బీట్?, నడిచే దూరం, ఒంట్లో ఖర్చయ్యే కాలరీలు, నిద్ర ట్రాకింగ్ వంటి ఆరోగ్య సమాచారాన్ని అందించి మనుషుల జీవితాల్లో ముఖ్యమైన భాగంగా మారాయి. అయితే, ఈ సాంకేతికత ఆకర్షణలో దాగి ఉన్న కొన్ని సైడ్ ఎఫెక్ట్స్ మన ఆరోగ్యానికి ఆటంకం కలిగించవచ్చు. ముఖ్యంగా కళ్ల ఒత్తిడి, చర్మ ఇరిటేషన్, ఏకాగ్రత తగ్గడం వంటి సమస్యలు సాధారణం. స్మార్ట్? వాచీల వల్ల వచ్చే సైడ్? ఎఫెక్ట్స్? ఏంటో వాటికి తీసుకోవల్సిన జాగ్రత్తలేంటో తెలుసుకుందాం.. స్మార్ట్‌వాచ్‌ల స్క్రీన్‌లు చిన్నవి, %బాజుణ% లైట్‌లతో పని చేస్తాయి. దీర్ఘకాలం ఫిట్‌నెస్ ట్రాకింగ్, నోటిఫికేషన్లు చూస్తూ ఉండటం వల్ల కళ్లపై ఒత్తిడి పెరిగి డ్రై అయ్యి, తలనొప్పి వచ్చే అవకాశం ఉంది. ఇది డిజిటల్ ఐ స్ట్రెయిన్‌లో భాగం. ప్రతి 20 నిమిషాలకు 20 సెకన్ల పాటు 20 అడుగుల దూరాన్ని చూడటానికి 20-20-20 రూల్ పాటించాలి. బ్లూ లైట్ ఫిల్టర్ ఆప్షన్ ఆన్ చేయాలి. రాత్రి సమయంలో బ్రైట్‌నెస్ తగ్గించాలి. స్మార్ట్‌వాచ్‌ను గంటల తరబడి పెట్టుకోవడం వల్ల చర్మానికి గాలి ఆడకపోవటం, ఇరిటేషన్, ర్యాష్‌లు వచ్చే అవకాశం ఉంది. మెటల్ బ్యాండ్‌లు లేదా రబ్బర్ మెటీరియల్స్‌లోని నికెల్ వంటి మెటల్స్ అలర్జీలకు కారణమవుతాయి. దీన్ని "స్మార్ట్‌వాచ్ డెర్మటైటిస్"గా పిలుస్తారు. రాత్రిపూట వాచీ తీసి, చర్మం శ్వాస తీసుకునేలా చేయాలి. హైపోఅలర్జెనిక్ బ్యాండ్‌లు ఎంచుకోవాలి. ధరించిన చోట మెత్తని క్లాత్‌తో రోజూ క్లీన్ చేయాలి. స్మార్ట్‌వాచ్ నోటిఫికేషన్లు కాల్స్, మెసేజెస్, అలర్ట్స్ క్రమం తప్పకుండా వచ్చి, మన దృష్టిని భంగపరుస్తాయి. ఇది పని సమయంలో ప్రొడక్టివిటీ తగ్గించి, స్ట్రెస్ పెంచుతుంది. రీసెర్చ్ ప్రకారం, ఇలాంటి డిజిటల్ డిస్ట్రాక్షన్ మెదడు ఫంక్షన్‌ను ప్రభావితం చేస్తుంది. నోటిఫికేషన్లు కస్టమైజ్ చేసి, అవసరమైనవి మాత్రమే ఆన్ చేయాలి. 'డూ నాట్ డిస్టర్బ్' మోడ్ ఉపయోగించాలి. పని సమయంలో వాచ్‌ను సైలెంట్‌లో పెట్టాలి. స్మార్ట్‌వాచ్‌లు నిద్ర ట్రాకింగ్ చేస్తాయి కానీ, పెట్టుకుని నిద్రపోతే వైబ్రేషన్ అలర్ట్స్, బ్లూ లైట్ నిద్ర రిథమ్‌ను భంగపరుస్తాయి. ఇది ఇన్సామ్నియా, డే టైర్డ్‌నెస్‌కు దారితీస్తుంది. నిద్రపోయే ముందు వాచ్‌ను తీసేయాలి. స్క్రీన్ టైమ్ తగ్గించి, బెడ్‌రూమ్‌లో ఎలక్ట్రానిక్స్ వాడటం మానేయండి. స్మార్ట్‌వాచ్‌లు స్క్రీనింగ్ టూల్స్ మాత్రమే, రోగ నిర్ధారణ సాధనాలు కావు. హార్ట్ రేట్, బ్లడ్ ఆక్సిజన్ వంటి రీడింగ్స్ తప్పవచ్చు, ఇది తప్పుడు అలర్ట్స్ ఇచ్చి పానిక్ కలిగిస్తుంది. రేడియేషన్ (బ్లూటూత్, వైఫై) వల్ల తలనొప్పి, వికారం వచ్చే అవకాశం ఉంది. అలర్ట్ వచ్చినప్పుడు డాక్టర్ సలహా తీసుకోవాలి.- మెడికల్ గ్రేడ్ డివైస్‌లు మాత్రమే వాడాలి. రేడియేషన్ తగ్గడానికి బ్లూటూత్ ఆఫ్ చేయాలి. స్మార్ట్‌వాచ్‌లు మన జీవితాన్ని సులభతరం చేస్తాయి కానీ, అతి వాడకం వల్ల అనారోగ్య సమస్యలు పెరిగే అవకాశం ఉంది. ఈ సైడ్ ఎఫెక్ట్స్‌ను గుర్తించి, సరైన జాగ్రత్తలు పాటించడం వల్ల వాటి ప్రయోజనాలను పూర్తిగా పొందవచ్చు. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది %-% స్మార్ట్‌గా ఎంచుకోండి!

## వామ్మో.. వాటిని పచ్చిగానే తినేస్తున్నారా..? అవి పాము విషంకన్నా డేంజర్..!



కూరగాయలు, పండ్లు 'పచ్చిగా తింటేనే ఆరోగ్యం' అని చాలామంది నమ్ముతారు. అని ఎంతమంది చెబుతారో కానీ ఒక్కోసారి ఆ పచ్చటి పండ్లూ కూరగాయలూ పాము కాటు కంటే వేగంగా ప్రాణం తీసేస్తాయని తెలుసా? కానీ కొన్ని పండ్లు, కూరగాయల్లో సహజంగానే శరీరానికి హానికరమైన .. కూరగాయలు, పండ్లు 'పచ్చిగా తింటేనే ఆరోగ్యం' అని చాలామంది నమ్ముతారు. అని ఎంతమంది చెబుతారో%ొ% కానీ ఒక్కోసారి ఆ పచ్చటి పండ్లూ కూరగాయలూ పాము కాటు కంటే వేగంగా ప్రాణం తీసేస్తాయని తెలుసా? కానీ కొన్ని పండ్లు, కూరగాయల్లో సహజంగానే శరీరానికి హానికరమైన టాక్సిన్స్ ఉంటాయి. వీటిని పచ్చిగా తింటే జీర్ణవ్యవస్థ దెబ్బతినడం, విషప్రయోగం, కిడ్నీ సమస్యలు, రక్తహీనత, గుండె సమస్యలు కూడా రావచ్చు. పాము విషం కంటే కూడా కొన్ని ఆహారపదార్థాల్లో ఎక్కువ విషపూరితమైన టాక్సిన్స్? ఉంటాయంటున్నారు నిపుణులు. ఇంట్లో రోజూ వాడే కొన్ని ఆహారాల్లో సహజంగానే సయానైడ్, సోలనైన్, లెక్టిన్ వంటి ఘోరమైన విషాలు దాగుంటాయి. ఏ పండ్లు, కూరగాయలను పచ్చిగా తినకూడదో తెలుసుకుందాం.. చిన్న అరటిపండ్లు పూర్తిగా పండనప్పుడు చాలా టానిన్స్ ఉంటాయి. ఇవి ఒక రకమైన టాక్సిన్. ఎక్కువ మొత్తంలో తింటే నోటి పుండ్లు, గొంతు మంట, తీవ్రమైన అజీర్తి, వాంతులు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. మార్కెట్‌లో దొరికే 'పచ్చి కాజు' అసలు పచ్చివి కావు %-% వాటిని ఆవిరితో లేదా కాల్చి టాక్సిన్ తొలగించి అమ్ముతారు. నిజంగా పచ్చి కాజు తింటే అందులో ఉండే యురుషియాల్ అనే రసాయనం పాయిజన్ ఐవీ కంటే పది రెట్లు ప్రమాదం. చర్మం మీద పడితే బొబ్బలు, లోపల తింటే గొంతు వాపు, శ్వాస తీసుకోలేనంత స్థితి కలుగుతుంది. పచ్చి బంగాళదుంపలో సోలనైన్? అనే గ్లైకోఅల్కలాయిడ్ టాక్సిన్ ఉంటుంది. ముఖ్యంగా మొలకెత్తిన బంగాళదుంపల్లో ఇది భారీ మోతాదులో ఉంటుంది. తలనొప్పి, వికారం, డయేరియా, నరాల దెబ్బతినడం, తీవ్రమైన కేసుల్లో మరణం కూడా సంభవించింది.

## అరటి పండ్లు ఎప్పుడు తింటే మంచిది.. అపోహలు కాదు అసలు నిజాలు తెలుసుకోండి..




అరటిపండు శక్తినిచ్చే, పోషక విలువలు గల పండు. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ అధికం. గుండె ఆరోగ్యానికి, జీర్ణక్రియకు సహాయపడుతుంది. అరటిపండు తినే సమయం మీ అవసరాలపై ఆధారపడి ఉంటుంది. శరీరానికి ఎక్కువ పోషకాలు అందాలంటే ఏ సమయంలో తినడం మంచిది..? నిపుణులు ఏమంటున్నారు..? అనేది తెలుసుకుందాం.. అరటిపండు అనేది చవకైనది, శక్తివంతమైనది, అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న పండు. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్‌తో సహా మానవ శరీరానికి అవసరమైన ప్రతిదీ ఉంటుంది. తక్షణ శక్తి కోసం, జిమ్‌కు వెళ్లేవారు లేదా రాత్రిపూట తేలికపాటి ఆహారం కోరుకునే వారికి ఇది మొదటి ఎంపికగా ఉంటుంది. అయితే అరటిపండును ఎప్పుడు తింటే అత్యంత ప్రభావవంతమైన ఫలితం ఉంటుందనేది చాలా మందిలో వచ్చే ప్రశ్న.

### తినడానికి సరైన సమయం

హాస్పిటల్ చీఫ్ డైటీషియన్ డాక్టర్ అఫ్రీన్ షేక్ ప్రకారం.. అరటిపండు తినే సమయం మీ శారీరక అవసరాలపై ఆధారపడి ఉంటుంది. ముఖ్యంగా వ్యాయామం చేసే ముందు అరటిపండు తినడం వల్ల త్వరగా శక్తి పెరుగుతుంది. ఎందుకంటే ఇది కడుపుకు బరువుగా అనిపించదు. జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది మీ ఆకలిని కూడా అదుపులో ఉంచుతుంది. మీ శక్తిని పెంచడానికి, ఏదైనా కఠినమైన వ్యాయామం ప్రారంభించడానికి 30%-%60 నిమిషాల ముందు అరటిపండు తినడం ఉత్తమ మార్గం.

### అరటిపండుతో అద్భుత ప్రయోజనాలు

అరటిపండు అనేక రకాలుగా శరీరానికి మేలు చేస్తుంది. ఇందులో పొటాషియం సమృద్ధిగా ఉండటం వల్ల, ఇది రక్తపోటును నియంత్రించడంలో, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల ఇది జీర్ణ ప్రక్రియను సులభతరం చేయడానికి, మలబద్ధకం వంటి సమస్యలను నివారించడానికి సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల, ఇది ఆకలిని నియంత్రించడంలో, బరువు పెరగకుండా నిరోధించడంలో కూడా సహాయపడుతుంది.

### మానసిక ఇతర ప్రయోజనాలు

అరటిపండులో ఉండే ట్రిప్టోఫాన్ అనే సమ్మేళనం సెరోటోనిన్‌గా మారుతుంది. ఇది మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నిరాశ, ఆందోళనను తగ్గిస్తుంది. అలాగే ఇందులో ఉండే విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యానికి, మెరుపుకు చాలా మంచివి. విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నందున అరటిపండ్లు ఎముకల బలానికి కూడా తోడ్పడతాయి.

### అదనపు చిట్కాలు

అరటిపండు ఆరోగ్యకరమైనదే అయినప్పటికీ మైగ్రేన్ ఉన్నవారు లేదా రాత్రి ఆలస్యంగా తినడం మానుకోవాలి. ఎందుకంటే ఇది కఫాన్ని పెంచే అవకాశం ఉంది. మీ శరీర లక్ష్యాలకు అనుగుణంగా సరైన సమయంలో అరటిపండును ఆహారంలో చేర్చుకోవడం ద్వారా దాని ప్రయోజనాలను మీరు రెట్టింపు చేసుకోవచ్చు. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించడం ఉత్తమం.

## రాత్రిపూట పెరుగు తింటున్నారా?.. ఈ రహస్య ప్రయోజనం గురించి మీకు తెలుసా?




రైతా రూపంలో అయినా, మజ్జిగ రూపంలో అయినా, లేదంటే సాధారణ పెరుగు రూపంలో అయినా మన భారతీయ వంటకాలలో పెరుగు ఒక ముఖ్యమైన ఆహార పదార్థం. దీని ఆరోగ్య ప్రయోజనాల గురించి అందరికీ తెలిసినప్పటికీ, రాత్రిపూట పెరుగు తినడం మంచిదా, కాదా? అనే ప్రశ్న చాలా మంది మనస్సుల్లో మెదులుతూనే ఉంటుంది. అయితే ఈ రహస్య ప్రయోజనం గురించి మీకెవరూ చెప్పి ఉండరు.. మన పెద్దలు తరచుగా రాత్రిపూట పెరుగు తినవద్దని హెచ్చరిస్తారు. దీనివల్ల జలుబు, శ్లేష్మం ఏర్పడటం లేదా అజీర్తి వంటి సమస్యలు వస్తాయని చెబుతారు. అయితే, ఆధునిక పోషకాహార నిపుణులు శాస్త్రీయ అధ్యయనాలు దీనికి భిన్నంగా చెబుతున్నాయి. పెరుగు సరైన విధంగా తింటే జీర్ణక్రియకు మద్దతు ఇస్తుంది, నిద్రను మెరుగుపరుస్తుంది బరువు నియంత్రణకు కూడా సహాయపడుతుంది. కాబట్టి, సూర్యాస్తమయం తర్వాత పెరుగు గిన్నెను తీసుకుంటే నిజంగా ఏమి జరుగుతుంది? రాత్రిపూట పెరుగు తినడం చుట్టూ ఉన్న వాస్తవాలను తెలుసుకుందాం.

### పెరుగులోని పోషకాలు

పెరుగులో ప్రోటీన్, కాల్షియం ప్రోబయోటిక్స్ (జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి తోడ్పడే సజీవ బ్యాక్టీరియా) పుష్కలంగా ఉంటాయి. మీరు ఎప్పుడు తీసుకున్నా ఈ పోషకాలు అలాగే ఉంటాయి. ప్రోబయోటిక్స్ ఆరోగ్యకరమైన మైక్రోబయోమ్‌ను నిర్వహించడానికి సహాయపడతాయి. ఇది జీర్ణక్రియకు మరియు రోగనిరోధక శక్తికి చాలా ముఖ్యమైనది. 'న్యూట్రియంట్స్' లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, కెసిన్ వంటి పాల ఉత్పత్తులలోని ప్రోటీన్లు నిద్రవేళకు ముందు తీసుకున్నప్పుడు రాత్రిపూట కండరాల మరమ్మతుకు సహాయపడతాయి. అందువల్ల, ఫిట్‌నెస్ ఔత్సాహికులకు పెరుగు మంచి ఎంపిక.

### రాత్రిపూట పెరుగు తినడం వలన కలిగే ప్రయోజనాలు

**జీర్ణక్రియకు మద్దతు:**

పోషకాహార నిపుణుడు శిల్పా అరోరా ప్రకారం, రాత్రిపూట పెరుగు అజీర్తిని కలిగిస్తుందనే అపోహకు విరుద్ధంగా, పెరుగులోని ప్రోబయోటిక్స్ మీ జీవక్రియ రేటు నెమ్మదిగా ఉన్నప్పటికీ గట్ బ్యాక్టీరియాను సమతుల్యం చేసి, జీర్ణక్రియకు సహాయపడతాయి. ఇది భారీ విందు తర్వాత వచ్చే అసిడిటీ, ఉబ్బరం అసౌకర్యాన్ని తగ్గిస్తుంది.

### మెరుగైన నిద్రకు:

పెరుగులో ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం ఉంటుంది. ఇది నిద్రను నియంత్రించే సెరోటోనిన్ మెలటోనిన్ అనే హార్మోన్లను ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. పులియబెట్టిన పాల ఉత్పత్తులు మెలటోనిన్ ఉత్పత్తిని పెంచడం ద్వారా నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తాయని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

### ఎక్కువ సేపు కడుపు నిండుగా:

ప్రోటీన్లతో నిండి, తక్కువ కేలరీలతో ఉండే పెరుగు, అర్ధరాత్రి ఆకలిని నియంత్రించి, అనారోగ్యకరమైన చిరుతిండి తినకుండా నిరోధిస్తుంది. బరువు తగ్గాలని లక్ష్యంగా పెట్టుకున్న వారికి ఇది గొప్ప ఎంపిక.

### రోగనిరోధక శక్తి పెంపు:

మీరు నిద్రిస్తున్నప్పుడు మీ రోగనిరోధక వ్యవస్థ తిరిగి శక్తిని పుంజుకుంటుంది. పెరుగులోని ప్రోబయోటిక్స్ గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ద్వారా ఈ ప్రక్రియకు మద్దతు ఇస్తాయి. బలమైన గట్ మైక్రోబయోమ్ మెరుగైన రోగనిరోధక శక్తితో ముడిపడి ఉంటుంది. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ లోని ఒక అధ్యయనం, పెరుగు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుందని పేర్కొంది.

### రాత్రిపూట పెరుగు తినడం వలన కలిగే నష్టాలు

పెరుగు సాధారణంగా సురక్షితమే అయినప్పటికీ, ఆయుర్వేదం ప్రకారం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పెరుగును చల్లని ఆహారంగా పరిగణిస్తారు, ఇది కొంతమంది వ్యక్తులలో శ్లేష్మం ఏర్పడటానికి శ్వాసకోశ అసౌకర్యానికి దారితీస్తుంది. ఉబ్బసం, సైనస్ సమస్యలు లేదా లాక్టోస్ అసహనం ఉన్నవారు రాత్రిపూట పెరుగును నివారించాలి. లేదా మజ్జిగ వంటి తేలికపాటి ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలి. మీరు యాసిడ్ రిఫ్లక్స్ తో బాధపడుతుంటే, పెరుగు దాని ఆమ్ల స్వభావం కారణంగా లక్షణాలను మరింత తీవ్రతరం చేయవచ్చు.


### రాత్రిపూట సురక్షితంగా పెరుగు తినడం ఎలా?

చిన్న మొత్తంలో తీసుకోండి: కొన్ని చెంచాలు లేదా ఒక చిన్న గిన్నె సరిపోతుంది. మసాలా లేదా తేనె కలపండి: పెరుగులోని చల్లదనాన్ని సమతుల్యం చేయడానికి నల్ల మిరియాలు లేదా వేయించిన జీలకర్ర పొడి లేదా కొద్దిగా తేనె కలపండి.

**సాదా పెరుగు ఎంచుకోండి:** చక్కెర కలిపిన లేదా రుచికరమైన రకాలను నివారించండి, ఎందుకంటే అవి రక్తంలో చక్కెరను పెంచుతాయి.

**సరైన దానితో జత చేయండి:** తేలికగా జీర్ణమయ్యే విధంగా కిచిడీ లేదా ఆవిరిలో ఉడికించిన కూరగాయలు వంటి తేలికపాటి భోజనంతో కలిపి తినండి. చాలా మందికి రాత్రిపూట పెరుగు తినడం హానికరం కాదు. నిజానికి, మితంగా తీసుకుంటే ఇది జీర్ణక్రియ, నిద్ర మొత్తం ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుంది. అయినప్పటికీ, వ్యక్తిగత సహనం ముఖ్యం. మీకు శ్వాసకోశ సమస్యలు, అలెర్జీలు లేదా జీర్ణ రుగ్మతలు ఉంటే, దానిని రాత్రిపూట అలవాటు చేసుకునే ముందు వైద్య నిపుణుడిని సంప్రదించండి.

## రెండేళ్లుగా నీళ్లు తాగని మహిళ.. ఆమె చెప్పిన కారణం తెలిస్తే అవాక్కవడం పక్కా..



యూకే ఇన్‌ఫ్లుయెన్సర్ విక్టోరియా ఎవరెస్ట్ తాను రెండేళ్లుగా నీళు తాగకుండా, కేవలం పండ్ల రసాలతోనే జీవిస్తున్నానని ప్రకటించింది. నీటికి బదులు పండ్లు, కూరగాయల రసాలు మెరుగైన హైడ్రేషన్ ఇస్తాయని వాదిస్తూ దీన్ని వ్యాపారంగా మార్చింది. ఆమె చెప్పింది నిజమేనా..? 2 ఏళ్లు నీళ్లు తాగకపోతే ఆరోగ్యంగా బతకగలరా..? నిపుణులు ఏమంటున్నారు అనేది తెలుసుకుందాం.. మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే నీరు ఎంతో ముఖ్యం. నీళ్లు లేకపోతే మనిషి బతకడం కష్టం. డాక్టర్లు సైతం నీళ్లు ఎక్కువగా తాగమని చెబుతుంటారు. యూకే ఇన్‌ఫ్లుయెన్సర్ చెప్పిన ఓ విషయం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. విక్టోరియా ఎవరెస్ట్ అనే మహిళ తాను గత రెండు సంవత్సరాలుగా నీరు తాగడం లేదని, అయినప్పటికీ సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నానని తెలిపింది. ఆమె ప్రకటన అనేక మందిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది.

### నీరు తాగకుండా ఎలా జీవిస్తోంది?

ఆరోగ్య సంబంధిత వీడియోల చేస్తూ బాడీ-కోచ్‌గా చెప్పుకునే విక్టోరియా.. నీటికి బదులుగా పండ్లు, కూరగాయల రసాలు మాత్రమే తీసుకుంటున్నట్లు వివరించింది. "మనం తాగే నీరు నిర్జీవమైన %ఎ2బా%. కానీ పండ్లు, కూరగాయలలోని నీటికే జీవం ఉంటుంది. దీనిని నేను %ఎ3బా2% అని పిలుస్తాను. నేను తాగేది ఈ జీవంతో కూడిన నీటినే" అని ఆమె తెలిపింది. ఆమె అభిప్రాయం ప్రకారం.. పండ్లు, కూరగాయల రసాలలో విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఈ రసాలు శరీరానికి బాటిల్ వాటర్ కంటే ఎక్కువ హైడ్రేషన్‌ను అందిస్తాయి. బాటిల్ వాటర్‌లో టాక్సిన్స్, మైక్రోప్లాస్టిక్‌లు ఉండే అవకాశం ఉందని, అయితే రసాలు తాగడం వల్ల తన చర్మం ప్రకాశవంతంగా ఉందని, జీర్ణక్రియ సాఫీగా ఉందని, శక్తి స్థాయి తగ్గలేదని విక్టోరియా తెలిపింది.

### వ్యాపారం మొదలుపెట్టి..

విక్టోరియా ఈ పద్ధతిని కేవలం వ్యక్తిగత జీవనశైలిగా ఉంచకుండా దీనిని ఒక వ్యాపారంగా మార్చింది. ఆమె తన అనుచరుల కోసం దీనికి సంబంధించిన సలహాలు, సూచనలు ఇవ్వడానికి ఫీజు వసూలు చేస్తోంది.

## వారం రోజుల్లో బంగారం ధర ధమాల్ ఒకేసారి ఎంత తగ్గిందంటే..?



గత వారం రోజుల్లో బంగారం ధర తగ్గింది. ఏకంగా రూ.వెయ్యి మేర పడిపోగా.. సిల్వర్ రేట్లు మాత్రం పెరిగాయి. యూఎస్ డాలర్ బలపడటం, ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లపై అనిశ్చితి నెలకొనడంతో రేట్లు తగ్గుతున్నాయి. మరికొద్ది రోజుల పాటు పతనం కొనసాగే అవకాశముంది. గత వారం రోజులుగా బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు నమోదువుతున్నాయి. గోల్డ్ రేట్లు తగ్గుతుండగా.. వెండి రేట్లు మాత్రం పెరుగుతున్నాయి. ఇలా ఈ రెండు లోహాల వద్ద భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. గత వారం రోజుల్లో 10 గ్రాముల బంగారం ధర రూ.1260 తగ్గగా.. వెండి ధర రూ.5 వేలకుపైగా పెరిగింది. ఈ రెండు లోహాల మధ్య ఉన్న డిమాండ్ కారణంగా ధరల్లో మార్పులు చోటుచేసుకుంటున్నట్లు నిపుణులు చెబుతున్నారు. వెండికి ఆభరణంగానే కాకుండా పారిశ్రామిక అవసరాల కోసం ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలు, డేటా సెంటర్ల ఏర్పాటులో వెండి వినియోగిస్తున్నారు. దీంతో వెండికి పారిశ్రామికంగా డిమాండ్ పెరిగినట్లు చెబుతున్నారు.

### పతనమైన బంగారం ధరలు

వారం ప్రారంభంలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,53,070 వద్ద ఉండగా.. మే 2 నాటికి రూ.1,51,810కి పతనమైంది. అంటే వారం రోజుల్లో రూ.1260 తగ్గింది. ఏప్రిల్ 29వ తేదీన ఒకేసారి రూ.1.50 లక్షల మార్క్ కంటే దిగువకు పడిపోయింది. ఆ తర్వాత మళ్లీ స్వల్పంగా పుంజుకుంది. ఇక వెండి ధరలు మాత్రం భిన్నంగా ఉన్నాయి. బంగారం తగ్గుతుండగా.. వెండి ధరల్లో మాత్రం పెరుగుదల నమోదవుతోంది. గత వారంలో వెండి ధర రూ.5060 పెరిగింది. ఏప్రిల్ 26న కిలో వెండి రూ.2,46,110గా ఉండగా.. మే 2 నాటికి రూ.2,51,170కి పెరిగింది. అయితే ఈ ఏడాది జనవరిలో గోల్డ్, సిల్వర్ ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. 10 గ్రాముల బంగారం ధర రూ.1.80 లక్షల వద్ద ఉండగా.. వెండి ధర కిలో రూ.4 లక్షలు దాటింది.

### కారణాలు ఇవే..

ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి, ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లపై ఆందోళనల క్రమంలో గత వారంలో బంగారం ధరలు 0.81 శాతం తగ్గాయి. అమెరికా-ఇరాన్ మధ్య చర్చల్లో పురోగతి లేకపోవడం, ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్ల కోతలపై అంచనాలను తగ్గించడం పసిడిపై ఒత్తిడి పడింది. ఇక ముడి చమురు ధరలు పెరగడం, డాలర్ బలపడటంతో బంగారం ధరలు తగ్గుతున్నాయి. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు ప్రారంభమైన దగ్గర నుంచి ధరలు 14 శఆతం పడిపోయాయి. ఇక హర్మూజ్ జలసంధి ఆందోళనలు కొనసాగడం, చమురు సరఫరాలో అంతరాయాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల క్రమంలో పసిడి ధరలు తీవ్రమైన హెచ్చుతగ్గులకు లోనవుతోంది.

## ఇన్సూరెన్స్ తీసుకోవాలనుకుంటున్న వారికి గుడ్‌న్యూస్..! ఇక మరింత చౌకగా బీమా




భారత ప్రైవేట్ భీమా కంపెనీలలో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు కేంద్రం అనుమతించింది. ఆటోమేటిక్ రూట్ ద్వారా వచ్చే ఈ పెట్టుబడులు భీమా రంగంలో పోటీని పెంచి, వినియోగదారులకు మెరుగైన సేవలను అందిస్తాయి. ౫×జకి మాత్రం 20 శాతం పరిమితి కొనసాగుతుంది.భారత బీమా రంగంలో విదేశీ పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊతమిచ్చే కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై భారతీయ ప్రైవేట్ భీమా కంపెనీలలో 100 శాతం వరకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకుఅనుమతి లభించనుంది. ఈ పెట్టుబడులు ఆటోమేటిక్ రూట్ ద్వారా రావచ్చు. అంటే ముందస్తు ప్రభుత్వ అనుమతి అవసరం లేకుండానే విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టగలవు. అయితే నియంత్రణ సంస్థల ఆమోదం మాత్రం తప్పనిసరి. ఈ నిర్ణయాన్ని డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ అధికారికంగా ప్రకటించింది. అయితే ఈ కొత్త నిబంధనలు కు వర్తించవని ప్రభుత్వం స్పష్టం చేసింది. లో విదేశీ పెట్టుబడుల పరిమితి ప్రస్తుతం ఉన్న 20 శాతంగానే కొనసాగుతుంది. దీంతో ప్రభుత్వ రంగ బీమా దిగ్గజానికి ప్రత్యేక వ్యవస్థ కొనసాగనుంది. ప్రభుత్వం తీసుకొచ్చిన సబ్కా బీమా, సబ్కీ రక్ష (సవరణ) చట్టం-2025లో భాగంగా ఈ మార్పులు అమల్లోకి వచ్చాయి. భీమా రంగంలో భారీ విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం, మార్కెట్లో పోటీని పెంచడం, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడం ఈ నిర్ణయం వెనుక ప్రధాన లక్ష్యాలుగా పేర్కొంటున్నారు. అయితే విదేశీ పెట్టుబడులకు కొన్ని కీలక షరతులు కూడా విధించారు. కొత్త మార్గదర్శకాల ప్రకారం, విదేశీ పెట్టుబడులు ఉన్న భీమా కంపెనీలలో ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ లేదా సీఈఓ వంటి కీలక పదవుల్లో కనీసం ఒకరు భారత పౌరుడై ఉండాలి. అదేవిధంగా విదేశీ వాటా పెరిగిన సందర్భంలో నిర్దేశించిన ఖీజుహీూ నిబంధనలు, ధరల మార్గదర్శకాలను పాటించడం తప్పనిసరి ఈ 100 శాతం ఎఫ్‌డీఐ విధానం కేవలం బీమా సంస్థలకే పరిమితం కాకుండా, బీమా బ్రోకర్లు, కార్పొరేట్ ఏజెంట్లు, థర్డ్ పార్టీ అడ్మినిస్ట్రేటర్లు వంటి మధ్యవర్తి సంస్థలకు కూడా వర్తించనుంది. అయితే ఇవన్నీ ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా నియంత్రణలో ఉండాల్సి ఉంటుంది. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం ఈ నిర్ణయం వల్ల బీమా రంగంలో విదేశీ మూలధనం ప్రవాహం పెరిగే అవకాశం ఉంది. దీనితో కొత్త ఉత్పత్తులు, మెరుగైన టెక్నాలజీ, వేగవంతమైన సేవలు వినియోగదారులకు అందే అవకాశముంది. దీర్ఘకాలంలో భారత భీమా రంగాన్ని మరింత పారదర్శకంగా, పోటీ సామర్థ్యంతో కూడిన మార్కెట్‌గా మార్చేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని భావిస్తున్నారు.

## ప్రతి నెలా కరెంట్ బిల్ ఫ్రీ పైగా అకౌంట్లోకి రూ.78వేలు కేంద్రం తెచ్చిన అదిరే స్కీమ్ గురించి తెలుసా..?



మండుతున్న ఎండలు ఒకవైపు.. మోత మోగిస్తున్న కరెంట్ బిల్లులు మరొకవైపు.. సామాన్యులకు ఇప్పుడు కరెంట్ బిల్లు అంటేనే ఒక పెద్ద భయం. అయితే ఈ భయానికి చెక్ పెడుతూ కేంద్రం ఒక అద్భుతమైన పరిష్కారాన్ని ముందుకు తెచ్చింది. అదే పీఎం సూర్య ఘర్..ఉచిత విద్యుత్ యోజన. మీ ఇంటి పైకప్పునే మీ సొంత కరెంట్ ప్లాంట్‌గా మార్చుకుని, ఏకంగా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను ఎలా పొందాలో తెలుసుకుందాం.. ఎండలు మండిపోతున్నాయి.. ఏసీలు, కూలర్ల వాడకంతో కరెంట్ బిల్లులు సామాన్యుల నడ్డి విరుస్తున్నాయి. ఇలాంటి తరుణంలో మధ్యతరగతి కుటుంబాలకు పీఎం సూర్య ఘర్ ఉచిత విద్యుత్ పథకం ఒక గొప్ప వరంగా మారింది. 2024 ఫిబ్రవరిలో ప్రారంభమైన ఈ పథకం.. 2026 నాటికి లక్షలాది ఇళ్లకు వెలుగునిస్తోంది. కేవలం విద్యుత్ ఆదా చేయడమే కాకుండా సామాన్యులను విద్యుత్ ఉత్పత్తిదారులుగా మార్చడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. 2027 నాటికి దేశవ్యాప్తంగా కోటి ఇళ్లపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వ తాజా గణాంకాల ప్రకారం.. ఇప్పటికే 26.19 లక్షల కుటుంబాలు తమ ఇళ్లపై సోలార్ సిస్టమ్‌లను ఏర్పాటు చేసుకుని లబ్ధి పొందాయి. దీని కోసం ప్రభుత్వం ఇప్పటివరకు ఏకంగా రూ.17,967.53 కోట్ల సబ్సిడీని నేరుగా ప్రజల ఖాతాల్లోకి విడుదల చేసింది.

ఉచిత విద్యుత్ ఆదాయం

ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. నెలకు 300 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగం చేసే వారికి బిల్లు సున్నా అవుతుంది. మీ వినియోగం పోను మిగిలిన విద్యుత్తును గ్రిడ్‌కు విక్రయించడం ద్వారా ఏడాదికి వేల రూపాయల ఆదాయాన్ని కూడా పొందవచ్చు. సోలార్ ప్యానెళ్ల జీవితకాలం సుమారు 25 ఏళ్లు ఉంటుంది. అంటే ఒకసారి పెట్టుబడి పెడితే పాతికేళ్ల పాటు కరెంట్ బిల్లుల చింత ఉండదు.

సబ్సిడీ లెక్కలు ఇవే

మీరు ఏర్పాటు చేసుకునే సోలార్ ప్లాంట్ సామర్థ్యాన్ని బట్టి సబ్సిడీ మారుతుంది.

1-2 కిలోవాట్లు: నెలకు 0-150 యూనిట్ల వినియోగం ఉన్నవారికి ఇది సరిపోతుంది. దీనికి రూ.30,000 నుండి రూ.60,000 వరకు సబ్సిడీ లభిస్తుంది.

2-3 కిలోవాట్లు: నెలకు 150-300 యూనిట్ల వినియోగం ఉన్నవారికి ఇది అనువైనది. దీనిపై రూ.60,000 నుండి రూ.78,000 వరకు గరిష్ట సబ్సిడీ పొందవచ్చు.

## తల్లిదండ్రుల ఆస్తిపై పిల్లలకు హక్కులు ఉండవా..? చట్టాలు ఏం చెబుతున్నాయి..?







తల్లిదండ్రుల ఆస్తి పిల్లలకు వస్తుందా..? పిల్లలకు సర్వ హక్కులు ఉంటాయా? ఇందుకు భారత చట్టాల్లో అనేక నిబంధనలు ఉన్నాయి. వీటి గురించి ప్రతీఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరముంది. తల్లిదండ్రుల ఆస్తులు తమకే దక్కుతాయని చాలామంది భావిస్తుంటారు. ఆస్తుల విషయంలో గొడవలు కూడా జరుగుతూ ఉంటాయి.

తల్లిదండ్రుల ఆస్తి పిల్లలకు వారసత్వంగా వస్తుందా..? పేరెంట్స్ ఆస్తిపై పిల్లలకు హక్కులు ఉంటాయా..? చాలామంది తల్లిదండ్రుల ఆస్తిపై తమకు హక్కు ఉంటుందని భావిస్తారు. ఇలా అనుకుంటే మీరు పప్పులో కాలేసినట్లే. భారత చట్టాల ప్రకారం.. తల్లిదండ్రుల ఆస్తి విషయంలో పిల్లలకు హక్కులు ఉంటాయా అంటే.. అది ప్రధానంగా ఆస్తి స్వభావంపై ఆధారపడి ఉంటుంది.

**1 / 5**

పిల్లల తల్లిదండ్రుల ఆస్తి క్లెయిమ్ చేసుకోవాలంటే.. అది వంశపార్వపరంగా వచ్చిందా? లేదా తమ సొంత ఖర్చుతో కొనుగోలు చేసిందా? అనే దానిపై ఆధారపడి ఉంటుంది. పిల్లలకు హక్కు ఉంటుందా.. లేదా అనేది ఈ విషయంపై ఆధారపడి ఉంటుంది. చట్టపరంగా ఆస్తిని రెండు వర్గాలుగా విభజించారు. సొంత కష్టంతో సంపాదించిదానికి స్వాధీనం చేసుకున్న ఆస్తిగా పిలిస్తే.. పూర్వీకుల నుంచి వచ్చిన ఆస్తిని వంశపారంపర్య ఆస్తిగా పిలుస్తారు.



**2 / 5**

తల్లిదండ్రులు తమ సొంత సంపాదనతో కొనుగోలు చేసిన ఆస్తిని తమకు నచ్చినవారికి ఇచ్చుకోవచ్చని చట్టం చెబుతుంది. దానిని అవసరమైతే అమ్ముకోవచ్చు లేదా దగ్గరి బంధువుకు బహుమతిగా ఇవ్వొచ్చు. లేదా వీలునామా ద్వారా వేరే వ్యక్తి కట్టబెట్టవచ్చు. పిల్లలకు ఆ ఆస్తిపై చట్టబద్దంగా ఎలాంటి హక్కులు ఉండవని చట్టాలు చెబుతున్నాయి. ఒక కుటంబంలో వరుసగా నాలుగు తరాల పాటు ఆస్తి ఎటువంటి విభజన లేకుండా వస్తే అది పూర్వీకుల ఆస్తి కిందకు వస్తుంది.

**3 / 5**

పూర్వీకుల ఆస్తి విషయంలో పిల్లలకు సర్వ హక్కులు ఉంటాయి.



తండ్రి ఒక్కడే ఈ ఆస్తికి సంబంధించి నిర్ణయాలు తీసుకోలేడు. దానిని అమ్మాలన్నా లేదా బదిలీ చేయాలన్నా అనమతి అవసరం. మైనర్ అయినా తల్లిదండ్రులు పిల్లల సమ్మతి అవసరం. నాలుగు తరాలుగా ఒకే కుటుంబంలో ఉంటే దానిని వంశపారంపర్యమైన ఆస్తిగా పరిగణిస్తారు. తండ్రి పూర్వీకుల నుంచి వారసత్వంగా పొంది ఉండాలి. అలాగే ఆస్తి చట్టబద్దంగా విభజించి ఉండకూడదు.

**4 / 5**

అయితే ఏదైనా ఆస్తిని వీలునామాగా పొందినా, బహుమతిగా పొందినా, సొంత డబ్బుతో కొనుగోలు చేసినా వంశపారంపర్య ఆస్తిగా పరిగణించరు. ఇలాంటి సమయంలో పిల్లలకు ఎలాంటి హక్కులు ఉండవని చట్టాలు చెబుతున్నాయి. తల్లిదండ్రుల ఆస్తి తమకే దక్కుతుందని చాలామంది భ్రమ పడుతుంటారు.

## పీపీఎఫ్ ఖాతాను ఎన్నిసార్లు పొడిగించుకోవచ్చు..? ఇలా చేస్తే మీకు లాభమే



పీపీఎఫ్. దేశంలో ఎక్కువగా వినిపించే కేంద్ర ప్రభుత్వ పొదుపు పథకాల్లో ఇది ఒకటి. ఎక్కువమంది ఇందులో పెట్టుబడులు పెడుతూ ఉంటారు. ఇందులో పెట్టే పెట్టుబడులకు పూర్తిగా పన్ను రహితం. మీరు విత్ డ్రా చేసుకునే డబ్బులపై ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం ఉండదు. దేశంలో అత్యంత పాపులర్ అయిన కేంద్ర ప్రభుత్వ పెట్టుబడి పథకంగా పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పేరు పొందింది. 15 ఏళ్ల లాక్ ఇన్ పీరియడ్ దీనికి ఉంటుంది. మెచ్యూరిటీ కాలం పూర్తయ్యే వరకు పెట్టుబడి పెట్టడంతో పాటు ఆ తర్వాతనే తీసుకునే అవకాశం ఉంటుంది. మధ్యలో అత్యవసరమైతే కొన్ని కారణాలు చూపించి తీసుకోవచ్చు. అయితే 15 సంవత్సరాల కాల పరిమితి తర్వాత వడ్డీతో సహా సొమ్ము మొత్తం తీసుకోవచ్చు. లేదా అకౌంట్‌ను మీరు కొనసాగించవచ్చు. ఐదేళ్ల పాటు మీరు పెట్టుబడి కాలాన్ని పొడిగించుకోవచ్చు. ఇలా వద్దనుకుంటే.. ఎలాంటి అదనపు డిపాజిట్ చేయకుండానే అకౌంట్‌ను కొనసాగించుకోవచ్చు. ఇది ఎలా అనేది ఒకసారి చూద్దాం.

### 15 ఏళ్ల తర్వాత ఏం చేయాలి..?

15 ఏళ్ల లాక్ ఇన్ పీరియడ్ తర్వాత పీపీఎఫ్ ఖాతా మెచ్యూర్ అవుతుంది. వడ్డీతో సహా మొత్తం జమ అయిన నగదును విత్ డ్రా చేసుకుని అకౌంట్‌ను క్లోజ్ చేయవచ్చు. మీరు విత్ డ్రా చేసుకునే సొమ్ము, వడ్డీపై ఎలాంటి పన్ను ఉండదు. ఇది పూర్తిగా పన్ను రహితమని చెప్పవచ్చు. ఇక పీపీఎఫ్ వడ్డీ రేటును ప్రభుత్వం ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రకటిస్తూ ఉంటుంది. వడ్డీ రేట్లను ఎప్పటికప్పుడు సవరిస్తూ ఉంటుంది. ప్రస్తుతం 7.01 శాతం వార్షిక వడ్డీ రేటు కొనసాగుతోంది. ప్రతీ నెలా 5వ తేదీ నుంచి చివరి తేదీ మధ్య ఉన్న అత్యల్ప నిల్వపై వడ్డీని లెక్కించి ఆర్థిక సంవత్సరం చివరిలో అకౌంట్లో జమ చేస్తారు.

### ఈ మార్గాలతో పెంచుకోవచ్చు

ఇక 15 ఏళ్ల లాక్ ఇన్ పీరియడ్ అయిన తర్వాత మీరు ఐదేళ్ల పాటు కాలపరిమితిని పెంచుకోవచ్చు. దీనిపై ఎలాంటి పరిమితి లేదు. మీరు ఎన్నిసార్లు అయినా ఈ పీరియడ్ పెంచుకునే అవకాశముంది. ప్రతీ ఏడాది రూ.1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. అలాగే సెక్షన్ 80సీ కింద ట్యాక్స్ ఉండదు. ఇక డిపాజిట్‌పై పన్ను రహిత వడ్డీని పొందటాన్ని కొనసాగించవచ్చు. దీని వల్ల కొన్ని పన్ను ప్రయోజనాలు ఉండవు. ఇక 15 ఏళ్ల తర్వాత పొడిగించుకుంటే 5 ఏళ్లల్లో బ్యాలెన్స్‌లో 60 శాతం వరకు మాత్రమే విత్ డ్రా చేసుకోవాల్సి ఉంటుంది. ఒక ఆర్థిక సంవత్సరంలో ఒకసారి మాత్రమే విత్ డ్రా చేసుకోవాల్సి ఉంటుంది. తక్షణమే డబ్బులు అవసరం లేకపోయినా, పన్ను రహిత వడ్డీ కొనసాగించాలని అనుకుంటే గడువు పొడిగించుకోవచ్చు. నగదు అవసరం అనుకున్నా లేదా ఆ నగదును స్టాక్ మార్కెట్, మ్యూచువల్ ఫండ్స్, ఇతర ఆస్తులలో పెట్టుబడి పెట్టాలనుకుంటే విత్ డ్రా అనేది బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. ఇక ఐదేళ్ల తర్వాత పీపీఎఫ్ అకౌంట్‌ను గడువుకు ముందే మూసివేసే సదుపాయం ఉంది. కానీ వడ్డీ రేటు 1 శాతం తగ్గిస్తారు.

## అదిరిపోయే ఐడియా కేంద్రం ఇచ్చే లోన్‌తో బిజినెస్ నెలకు లక్షల్లో సంపాదించే గోల్డెన్ ఛాన్స్!



డబ్బులు సంపాదించేందుకు మార్కెట్లో రకరకాల వ్యాపారాలు ఉన్నాయి. అయితే కొందరు చేతిలో డబ్బులు లేక వ్యాపారం చేసేందుకు ముందుకు రారు. కానీ కేంద్ర ప్రభుత్వం అందిస్న?న్న ఈ స్కీమ్ కింద లోన్ తీసుకుని బిజినెస్‌ను పెట్టుకుంటే నెలకు లక్షల్లో సంపాదన పొందవచ్చు. అదేంటో తెలుసుకుందాం..చాలామందికి సొంతంగా ఏదైనా వ్యాపారం ప్రారంభించి 'బాస్' అనిపించుకోవాలని ఉంటుంది. మీరు కూడా అదే ఆలోచనతో ఉన్నారా? అయితే ప్రస్తుత వేసవి కాలంలో, అన్ని శుభకార్యాల్లో డిమాండ్ ఉండే 'నేచురల్ ఐస్ క్రీమ్' (చీ్ఛబత్థుశ్రీ ×ఛ్ఖీ జతీ్ఖుఎ) బిజినెస్ మీకు ఒక అద్భుతమైన అవకాశం. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ముద్ర (వీఖఆ=ూ) పథకం సాయంతో ఈ వ్యాపారాన్ని ఎలా ప్రారంభించాలో చూద్దాం.

### నేచురల్ ఐస్ క్రీమ్ బిజినెస్ ఎందుకు?

మార్కెట్లో దొరికే చాలా ఐస్ క్రీమ్స్ వెజిటేబుల్ ఆయిల్స్, సింథటిక్ కలర్స్, ప్రిజర్వేటివ్స్‌తో తయారవుతాయి. వీటి వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని ప్రజలు ఇప్పుడు 'హెల్తీ' ఆప్షన్ల వైపు చూస్తున్నారు. పాలు, తాజా పళ్ల రసాలు (ఖీతీబఱ్ ౌబశ్రీజూం), సహజసిద్ధమైన పదార్థాలతో తయారు చేసే నేచురల్ ఐస్ క్రీమ్స్‌కు ఇప్పుడు మార్కెట్లో భారీ ఆదరణ ఉంది.

### ప్రభుత్వ సాయం (వీబఆ్థు ాశ్ఖుఅం):

ఈ వ్యాపారాన్ని చిన్న స్థాయిలో ప్రారంభించాలనుకునే వారికి పెట్టుబడి ప్రధాన అడ్డంకి కావచ్చు. దీని కోసం మీరు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పిఎం ముద్ర యోజన (ూవీ వీబఆ్థు్‌శ్యిఖు) కింద లోన్ తీసుకోవచ్చు. మీ వ్యాపార ప్రణాళికను బట్టి రూ.50,000 నుండి రూ.10 లక్షల వరకు తక్కువ వడ్డీకే రుణం పొందే అవకాశం ఉంది.

### విజయానికి సూత్రాలు:

క్వాలిటీ మెయింటెనెన్స్: తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఐస్ క్రీమ్స్ తయారు చేయడంపై దృష్టి పెట్టాలి. ముఖ్యంగా పండ్ల సీజన్ బట్టి కొత్త ఫ్లేవర్లను (ఉదాహరణకు మామిడి, సీతాఫలం, పుచ్చకాయ) పరిచయం చేయాలి. స్టోరేజ్ పద్ధతులు: ఐస్ క్రీమ్స్ కరగకుండా, రుచి మారకుండా ఉండటానికి మంచి డీప్ ఫ్రీజర్లు, కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలి. మార్కెటింగ్: మీ బ్రాండ్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి సోషల్ మీడియా (Instagram, Facebook) ఉత్తమ వేదిక. 'నో కెమికల్స్ ఓన్లీ నేచురల్' అనే కాన్సెప్ట్‌తో ప్రమోషన్ చేస్తే కస్టమర్లు క్యూ కడతారు.

### ఆదాయం ఎంత?

మంచి నాణ్యత, రుచిని అందిస్తే, స్థానిక ఐస్ క్రీమ్ పార్లర్లు, పెళ్లిళ్లు, పార్టీల నుండి ఆర్డర్లు పొంది నెలకు లక్ష రూపాయల వరకు లాభాన్ని ఆర్జించవచ్చు.పైన పేర్కొన్న సమాచారం అవగాహన కోసం మాత్రమే. ఏదైనా వ్యాపారంలో పెట్టుబడి పెట్టే ముందు మార్కెట్ రిసెర్చ్ చేసి, నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమం.

## హోర్ముజ్ మూసివేత మరో మార్గం కనిపెట్టిన ప్రపంచంలోనే అతిపెద్ద షిప్పింగ్ కంపెనీ!



పశ్చిమ ఆసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ వాణిజ్య మార్గాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. హోర్ముజ్ జలసంధి భయాలతో, మీాజ వంటి షిప్పింగ్ సంస్థలు సౌదీ అరేబియా ద్వారా భూమార్గాలకు మారుతున్నాయి. ఇది సరఫరా గొలుసులను నెమ్మదింపజేసి, రవాణా ఖర్చులను పెంచుతుంది, అంతిమంగా వినియోగదారులపై భారం పడుతుంది. పశ్చిమ ఆసియాలో పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు ఇప్పుడు ప్రపంచ వాణిజ్య వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా అమెరికా, ఇజ్రాయెల్‌లు ఫిబ్రవరి 28న ఇరాన్‌పై దాడి చేసిన తర్వాత పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది. ప్రపంచంలో అత్యంత కీలకమైన సముద్ర మార్గాల్లో ఒకటైన హోర్ముజ్ జలసంధిపై ఆంక్షలు, భద్రతా భయాలు పెరగడంతో, ప్రపంచ షిప్పింగ్ రంగం ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ పరిణామాల ప్రభావంతో ప్రపంచంలోనే అతిపెద్ద కంటైనర్ షిప్పింగ్ సంస్థల్లో ఒకటైన మీాజ మెడిటరేనియన్ షిప్పింగ్ కంపెనీ తన వ్యాపార నమూనాలో పెద్ద మార్పు చేసింది. ప్రమాదకరమైన సముద్ర మార్గాలను తప్పించేందుకు, సౌదీ అరేబియా గుండా భూమార్గాల ద్వారా సరుకులను రవాణా చేయాలని నిర్ణయించింది. మే 10 నుంచి బెల్జియంలోని ఆంట్వెర్ప్ నుంచి కొత్త లాజిస్టిక్స్ సేవ ప్రారంభం కానుంది. ఈ కొత్త విధానంలో భారీ సరుకు నౌకలు యూరప్ నుంచి సూయజ్ కాలువ మీదుగా ఎర్ర సముద్రానికి చేరుకుని, సౌదీ అరేబియా పశ్చిమ తీరంలోని జెడ్డా, కింగ్ అబ్దుల్లా పోర్టుల్లో సరుకులను దింపుతాయి. అక్కడి నుంచి ట్రక్కుల ద్వారా సుమారు 1,300 కిలోమీటర్ల దూరంలోని దమ్మామ్‌కు సరుకులు తరలిస్తారు. అనంతరం చిన్న ఫీడర్ నౌకల ద్వారా దుబాయ్, అబుదాబి, బహ్రెయిన్, కువైట్, ఇరాక్‌లకు పంపిణీ చేస్తారు. ఈ మార్పు వల్ల సరఫరా గొలుసు నెమ్మదించడమే కాకుండా రవాణా ఖర్చులు భారీగా పెరిగే అవకాశం ఉంది. ట్రక్కుల ద్వారా దీర్ఘ దూర రవాణా చేయాల్సి రావడం వల్ల ఇంధన వినియోగం, కార్బన్ ఉద్గారాలు కూడా పెరుగుతాయి. చివరికి ఈ అదనపు వ్యయ భారం వినియోగదారులపైనే పడే అవకాశముంది. నిత్యావసర వస్తువులు, ఎలక్ట్రానిక్స్, పారిశ్రామిక ఉత్పత్తుల ధరలు పెరగవచ్చని మార్కెట్ నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఈ సంక్షోభం నేపథ్యంలో హపాగ్-లాయిడ్, మేర్స్క్ వంటి ఇతర అంతర్జాతీయ లాజిస్టిక్స్ దిగ్గజాలు కూడా "ల్యాండ్‌బ్రిడ్జ్" వ్యూహాలను అమలు చేస్తున్నాయి. ఒమన్, సౌదీ అరేబియా మార్గాల ద్వారా సరుకులను తరలిస్తూ, సముద్ర మార్గాలపై ఆధారాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నాయి. ప్రస్తుతం ఒమన్, యూఏఈ తూర్పు తీరాల్లో సరుకుల నిల్వలు పెరుగుతుండగా, ట్రక్కుల కొరత కూడా కనిపిస్తోంది. ఈ పరిణామాలు ప్రపంచ వాణిజ్యం కొత్త అనిశ్చిత దశలోకి ప్రవేశించిందనే సంకేతాలను ఇస్తున్నాయి.

## 'శంబాల' మ్యాజిక్ రిపీట్ అవుతుందా?.. ఆది హీరోగా కొత్త సినిమా ప్రారంభం!



బాక్సాఫీస్ వద్ద సెన్సేషనల్ హిట్ కొట్టిన 'శంబాల' కాంబినేషన్ మళ్లీ రిపీట్ కాబోతోంది. యంగ్ హీరో ఆది సాయికుమార్ షైనింగ్ పిక్చర్స్ నిర్మాతలు మరో వినూంత్నమైన ప్రయోగానికి సిద్ధమయ్యారు. ఈసారి భయం, ఉత్కంఠకు తోడు అన్‌లిమిటెడ్ ఎంటర్టైన్మెంట్ పంచేందుకు ఒక సరికొత్త హారర్ డ్రామాతో మనముందుకు వస్తున్నారు. తాజాగా విడుదలైన కాన్సెప్ట్ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండటంతో ఈ సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఆ వివరాలేంటో చూద్దాం..

### మళ్లీ కలిసిన హిట్ టీమ్:

ఇక 'శంబాల' సినిమాతో ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించిన నిర్మాతలు మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభిమోజు ఇప్పుడు ఆదితో రెండో ప్రాజెక్ట్ మొదలుపెట్టారు. ఇక యుగంధర్ ముని సమర్పణలో షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ సినిమా నిర్మితమవుతోంది. గత సినిమా ఇచ్చిన బూస్ట్‌తో, ఈసారి మరింత పకడ్బందీగా, విభిన్నమైన కథాంశంతో ప్రేక్షకులను థ్రిల్ చేయడానికి టీమ్ మొత్తం రెడీ అయిపోయింది.

### పోస్టర్‌తోనే పుట్టించిన ఉత్కంఠ:

ఈ కొత్త సినిమా కాన్సెప్ట్ పోస్టర్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఇందులో ఆది సాయికుమార్ ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తుండగా.. రక్తం కారుతున్న తీరు, చుట్టూ ఉన్న పువ్వులు, పాతకాలం నాటి స్టాంప్ వంటి ఎలిమెంట్స్ సినిమాపై క్యూరియాసిటీని పెంచుతున్నాయి. చూస్తుంటే ఈసారి ఆది మనల్ని ఏదో తెలియని ఓ కొత్త ప్రపంచంలోకి తీసుకువెళ్లేలా కనిపిస్తున్నాడు.

### భయం.. భక్తి.. ఎమోషన్స్:

ఈ చిత్రానికి బృందా రవీందర్ దర్శకత్వం వహిస్తున్నారు. కేవలం హారర్ మాత్రమే కాకుండా, బలమైన ఎమోషన్స్ కూడా ఈ సినిమాలో ఉండబోతున్నాయట. ఇక ఇండియన్ స్క్రీన్‌పై ఇప్పటివరకు చూడని ఒక కొత్త ఎక్స్‌పీరియెన్స్‌ను అందించబోతున్నామని చిత్ర బృందం నమ్మకంగా చెబుతోంది. హారర్ ఎలిమెంట్స్‌ని సరికొత్త కోణంలో చూపించడమే ఈ సినిమా ప్రధాన ఉద్దేశం.

### మ్యూజిక్కే మెయిన్ అస్సెట్:

ఇలాంటి థ్రిల్లర్ సినిమాలకు సౌండ్ ఎఫెక్ట్స్ చాలా ముఖ్యం. అందుకే వినూత్నమైన మ్యూజిక్ అందించే శ్రీ చరణ్ పాకాలని సంగీత దర్శకుడిగా తీసుకున్నారు. ఇక ఆయన తన సరికొత్త సౌండ్ డిజైనింగ్‌తో సీటు అంచున కూర్చోబెట్టే బీజీఎం ఇవ్వబోతున్నారట. నిశ్శబ్దంలో కూడా భయాన్ని కలిగించేలా మ్యూజిక్ ఉండబోతోందని మేక్స హింట్ ఇచ్చారు.

ఇక గత ఏడాది వచ్చిన శంబాల మంచి సక్సెస్ అందుకొని ఆదిని మరో మెట్టు ఎక్కించింది. ఇక వరుస సినిమాలతో దూసుకుపోతున్న ఆది సాయికుమార్‌కు 'శంబాల' తర్వాత ఈ ప్రాజెక్ట్ చాలా కీలకం కానుంది. కొత్త దర్శకుడు అనుభవం ఉన్న టెక్నీషియన్లతో వస్తున్న ఈ హారర్ థ్రిల్లర్ ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతిని ఇస్తుందో చూడాలి. త్వరలోనే ఈ మూవీకి సంబంధించిన మరిన్ని ఇంట్రెస్టింగ్ అప్‌డేట్స్ రానున్నాయి. ఆల్ ది బెస్ట్ ఆది..

## వెడ్డింగ్ గ్లామర్‌లో మెహ్రీన్.. ఖరీదైన లుక్ నెట్‌లో వైరల్





టాలీవుడ్ ప్రేక్షకులకు 'హనీ ఈజ్ బెస్ట్' అంటూ దగ్గరైన మెహ్రీన్ పిర్జాదా, ఇప్పుడు రియల్ లైఫ్ ప్రిన్సెస్ లా మెరిసిపోతోంది. ఇటీవల అర్ష్ ఔలఖ్‌ను పెళ్లాడిన ఈ ముద్దుగుమ్మ, తాజాగా తన వివాహ వేడుకకు సంబంధించిన మరికొన్ని అద్భుతమైన ఫోటోలను షేర్ చేసింది. అందులో ఆమె ధరించిన వెరైటీ వెడ్డింగ్ డ్రెస్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. అసలు ఆ డ్రెస్ స్పెషాలిటీ ఏంటో, ఆ వేడుక విశేషాలేంటో మీ కోసం..

మెహ్రీన్ వెడ్డింగ్ పార్టీ.. 'ఎ నైట్ రిటన్ ఇన్ ది స్టార్స్':

మెహ్రీన్ తన వివాహ వేడుక తర్వాత జరిగిన గ్రాండ్ పార్టీ ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేస్తూ "నక్షత్రాల్లో రాసిపెట్టిన రాత్రి" అంటూ క్యాప్షన్



ఇచ్చింది. తన భర్త అర్ష్‌తో కలిసి దిగిన ఈ ఫోటోల్లో మెహ్రీన్ చందమామలా మెరిసిపోతోంది. హిమాచల్ ప్రదేశ్‌లోని అందమైన లొకేషన్లలో ఏప్రిల్ 26న వీరి వివాహం అత్యంత వైభవంగా జరిగింది.

మెరిసిన హనీ పాప:

మెహ్రీన్ ధరించిన ఈ డ్రెస్ ఇప్పుడు అందరినీ ఆకర్షిస్తోంది. ఇది ఒక పాకిస్థానీ డిజైనర్ 'షెహ్లా చటూర్' రూపొందించిన కస్టమ్ మేడ్ కౌచర్. షాంపేన్ కలర్ లో ఉన్న ఈ లెహంగా మీద చాలా రిచ్ గా ఎంబ్రాయిడరీ చేశారు. పైన చిన్న జాకెట్ లాంటి కేప్, దానికి మ్యాచింగ్‌గా ఉన్న లెహంగా ఆమెకు ఒక రాకుమారి లుక్‌ని ఇచ్చింది. ఈ డ్రెస్ డిజైన్ కోసం ప్రత్యేకంగా హ్యాండ్ ఎంబ్రాయిడరీ చేయించారట.



టాలీవుడ్ సెన్సేషన్ టు బ్యూటిఫుల్ బ్రైడ్:

నాని సినిమా 'కృష్ణగాడి వీరప్రేమ గాధ'తో ఎంట్రీ ఇచ్చిన మెహ్రీన్, అతి తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ అయిపోయింది. మహానుభావుడు, రాజా ది గ్రేట్, ఎఫ్ 2 సినిమాల్లో ఆమె నటనకు ఫిదా అవ్వని వారు ఉండరు. ముఖ్యంగా 'హనీ ఈజ్ బెస్ట్' అనే డైలాగ్ ఇప్పటికీ ఫేమస్. సినిమాల్లో గ్లామరస్‌గా కనిపించిన ఈ ముద్దుగుమ్మ, ఇప్పుడు పెళ్ళికూతురిగా మరింత కొత్త అందాన్ని సంతరించుకుంది.

### వైరల్ అవుతున్న ఫోటో షూట్:

పెళ్లి తర్వాత మెహ్రీన్ షేర్ చేసిన పిక్స్ నిమిషాల్లోనే ఇంటర్నెట్‌ను చుట్టేశాయి. తన భర్తతో కలిసి ఉన్న రొమాంటిక్ అండ్ క్లాసిక్ ఫోటోలు చూసి ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. "సో బ్యూటిఫుల్ హనీ" అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోలలో మెహ్రీన్ ధరించిన నగలు, ఆ మేకప్ అంతా ఒక పర్ఫెక్ట్ రాయల్ వెడ్డింగ్‌ను గుర్తుచేస్తున్నాయి. మెహ్రీన్ పిర్జాదా కొత్త జీవితం నూతన వెలుగులతో నిండాలని ఆమె అభిమానులు కోరుకుంటున్నారు. సినిమాల్లో తన నటనతో అలరించిన హనీ పాప, ఇప్పుడు గృహిణిగా కూడా తన స్టైల్ అండ్ గ్రేస్‌ను కొనసాగిస్తోంది. ఇక ఈ పెళ్లి ఫోటోలు చూస్తుంటే, మెహ్రీన్ తన జీవితంలోని అత్యంత అందమైన క్షణాలను ఎంజాయ్ చేస్తోందని అర్థమవుతోంది.



## క్లాసీ లుక్‌తో మెరిసిన శోభిత..నెట్‌లో ట్రెండ్



తెలుగు మూలాలున్న గ్లోబల్ బ్యూటీ శోభితా ధూళిపాళ మరోసారి తన ఫ్యాషన్ సెన్స్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. గ్లోబల్ సౌత్ వైబ్ అంటూ ఆమె షేర్ చేసిన లేటెస్ట్ ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అక్కినేని నాగ చైతన్యతో వివాహం తర్వాత మరింత హుందాగా కనిపిస్తున్న శోభిత, తన క్లాసీ అండ్ మినిమలిస్ట్ లుక్‌తో అందరినీ మెస్మరైజ్ చేస్తోంది. తెనాలి నుండి మొదలైన ఆమె ప్రస్థానం ఇప్పుడు అంతర్జాతీయ స్థాయికి చేరటం గర్వకారణం.. ఆ విశేషాలు చూద్దాం ..బటర్ క్రీమ్ డ్రెస్‌లో క్లాసీ లుక్: శోభిత తాజాగా 'కాంX' బ్రాండ్‌కు చెందిన ఒక అద్భుతమైన కో-ఆర్డ్ సెట్‌లో మెరిసిపోయారు. బటర్ క్రీమ్ రంగులో ఉన్న ఈ డ్రెస్‌లో స్లీవ్‌లెస్ హాల్టర్-నెక్ వెయిస్ట్‌కోట్ మరియు వైడ్-లెగ్ ట్రౌజర్స్ ఆమెకు ఎంతో రాయల్ లుక్‌ను ఇచ్చాయి. లినెన్ బ్లెండ్ ఫ్యాబ్రిక్‌తో తయారైన ఈ అవుట్‌ఫిట్ ఆమె స్లిమ్ బాడీకి పర్ఫెక్ట్‌గా సూట్ అయ్యింది. ఈ మోడ్రన్ అండ్ స్టైలిష్ లుక్ చూసిన అభిమానులు "క్లాస్ అంటే శోభితదే" అంటూ కామెంట్స్ కురిపిస్తున్నారు. తెనాలి నుండి మిస్ ఇండియా వరకు: ఆంధ్రప్రదేశ్‌లోని తెనాలిలో జన్మించిన శోభిత, చిన్నప్పటి నుండే చాలా తెలివైన విద్యార్థిని. మోడలింగ్ మీద ఉన్న ఆసక్తితో ముంబై చేరుకున్న ఆమె, 2013లో 'మిస్ ఇండియా' పోటీలలో పాల్గొని సెకండ్ రన్నరప్‌గా నిలిచారు. ఆ విజయం ఆమెకు గ్లామర్ ప్రపంచంలో తలుపులు తెరిచింది. ఇక అనురాగ్ కశ్యప్ తెరకెక్కించిన 'రమణ్ రాఘవ్ 2.0'తో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చి, తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. వైవిధ్యమైన పాత్రలకు కేరాఫ్ అడ్రస్: తెలుగులో అడివి శేష్ సరసన 'గూఢచారి' సినిమాతో అడుగుపెట్టిన శోభిత, మొదటి చిత్రంతోనే అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత 'మేజర్' సినిమాలో కూడా తన నటనతో మంచి మార్కులు కొట్టేసింది. హిందీలో 'లవ్ సితార' వంటి సినిమాల్లో వైవిధ్యమైన పాత్రల లో కనిపించి, నటిగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. కేవలం ఇక సినిమాలే కాకుండా, వెబ్ సిరీస్ లలో కూడా తనదైన ముద్ర వేసి బహుముఖ ప్రజ్ఞాశాలి అనిపించుకుంది. గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా రికార్డ్: శోభిత కేవలం నటి మాత్రమే కాదు, ఒక గ్లోబల్ ఫ్యాషన్ ఐకాన్ కూడా. 2026లో ప్రతిష్టాత్మక లగ్జరీ బ్యూటీ బ్రాండ్ 'షార్లెట్ టిల్బరీ' కి మొదటి భారతీయ అంబాసిడర్‌గా ఎంపికై చరిత్ర సృష్టించింది. ఆమె చేసే ఫ్యాషన్ ఎంపికలు చాలా సింపుల్‌గా ఉన్నా, అందులో ఒక రకమైన గాంభీర్యం ఉంటుంది. ఇక అందుకే ఆమెను నెటిజన్లు మోడ్రన్ ఫ్యాషన్ రాణి అని పిలుస్తుంటారు. అందానికి అభినయం తోడైతే ఎలా ఉంటుందో శోభితా ధూళిపాళను చూస్తే అర్థమవుతుంది.ఇక పర్సనల్ లైఫ్‌లో అక్కినేని కోడలిగా కొత్త జీవితాన్ని ఎంజాయ్ చేస్తూనే, ప్రొఫెషనల్ లైఫ్‌లో వరుస సక్సెస్ లతో దూసుకుపోతోంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఈ ఫొటోలు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచాయి.

## హీరోల బాటలో రకుల్ యూటర్న్.. మరో రమ్యకృష్ణ కానుందా?

ఒకప్పుడు హీరోలు తమ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకొని.. ఆ తర్వాత యూటర్న్ లో భాగంగా విలన్ గా ప్రేక్షకులను మెప్పిస్తున్న విషయం తెలిసిందే.. ఈ క్రమంలోనే గ్లామర్ బ్యూటీ రకుల్ ప్రీత్ సింగ్ తన కెరీర్‌లో అత్యంత సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. ఎప్పుడూ చిలిపి పాత్రలు, గ్లామరస్ రోల్స్‌తో అలరించే ఈ భామ, ఇప్పుడు ఏకంగా రామాయణంలో 'శూర్పణఖ'గా నెగటివ్ షేడ్ ఉన్న పాత్రలో కనిపించబోతోంది. నితేష్ తివారీ ప్రతిష్టాత్మక చిత్రంలో రకుల్ చేస్తున్న ఈ ప్రయోగం చూస్తుంటే, ఆమె మరో రమ్యకృష్ణలా పవర్‌ఫుల్ విలనిజం పండించబోతోందని ఫ్యాన్స్ ఖుషీ అవుతున్నారు. ఈ ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ విశేషాలు మీకోసం.. రామాయణంలో రకుల్ 'నెగటివ్' షాక్: నితేష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఇండియన్ బిగ్గెస్ట్ మూవీ 'రామాయణ'లో రకుల్ ప్రీత్ సింగ్ ఎంట్రీ ఖరారైందనే వార్త ఫిల్మ్ నగర్‌లో సెన్సేషన్ సృష్టిస్తోంది. ఈ సినిమాలో రావణాసురుడి సోదరి శూర్పణఖ పాత్రను రకుల్ పోషించబోతుందట. ఎప్పుడూ కమర్షియల్ సినిమాల్లో మెరిసే రకుల్, కథను మలుపు తిప్పే ఇలాంటి క్లిష్టమైన పాత్రను ఎంచుకోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. రమ్యకృష్ణ బాటలో రకుల్ ప్రయోగం: గతంలో రమ్యకృష్ణ వంటి వారు నెగిటివ్ టచ్ ఉన్న పాత్రలు చేసి తమ నట విశ్వరూపాన్ని చూపించారు. ఇప్పుడు రకుల్ కూడా అదే బాటలో నడుస్తోంది. హీరోయిన్ అంటే కేవలం గ్లామర్ మాత్రమే కాదు, నటనకు ఆస్కారమున్న నెగటివ్ షేడ్స్ కూడా చేయగలనని ఆమె నిరూపించుకోవాలని చూస్తోంది. ఈ పాత్ర కనుక క్లిక్ అయితే, రకుల్ కెరీర్ గ్రాఫ్ పూర్తిగా మారిపోవడం ఖాయం. స్టార్ క్యాస్టింగ్ మధ్య శూర్పణఖ: ఈ సినిమాలో రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తున్నారు. కన్నడ రాకింగ్ స్టార్ యష్ రావణాసురుడిగా కనిపించబోతుండగా, ఆయనకు సోదరిగా రకుల్ తన పెర్ఫార్మెన్స్‌తో పోటీ పడనుంది. ఇక యష్, రకుల్ కాంబినేషన్ వెండితెరపై ఎలా ఉంటుందోనని అభిమానులు ఇప్పటి నుంచే ఈగర్ గా వెయిట్ చేస్తున్నారు. ఫ్యాన్స్ ఆశలన్నీ ఆ పాత్రపైనే: శూర్పణఖ పాత్ర రామాయణంలో చాలా కీలకమైనది. ఒకరకంగా కథలో ఘర్షణ మొదలయ్యేది ఆమెతోనే. ఈ పాత్రలో రకుల్ సక్సెస్ అయితే, భవిష్యత్తులో ఆమె కోసం మరిన్ని వైవిధ్యమైన, నెగటివ్ షేడ్ ఉన్న పాత్రలు క్యూ కట్టడం గ్యారెంటీ. కేవలం అందంతోనే కాదు, తనలోని నటనతోనూ ఆడియన్స్‌ను భయపెట్టేందుకు రకుల్ సిద్ధమవుతోంది. స్టార్ హీరోయిన్ స్థాయి నుంచి గ్రే షేడ్ పాత్రకు యూటర్న్ తీసుకోవడం రకుల్ చేస్తున్న పెద్ద రిస్క్ అనే చెప్పాలి. కానీ, ఇలాంటి రిస్క్ తీసుకుంటేనే నటిగా గుర్తింపు వస్తుంది. మరి రామాయణంలో



## కష్టకాలంలో తోడుగా సిద్ధార్థ్!



బాలీవుడ్ కపుల్స్ కియారా అద్వానీ - సిద్ధార్థ్ మల్హోత్రా జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. వృత్తిగత-వ్యక్తిగత జీవితాల్ని బ్యాలెన్స్ చేస్తూ ముందుకు సాగుతున్నారు. కియారా మామ్ అయినా? కుటుంబానికి ఇవ్వాల్సిన ప్రధానత్య ఇస్తూనూ నటిగా ప్రయాణం సాగిస్తున్నారు. తాజాగా కియారా ప్రసవానంతర రోజుల్లో ఎదుర్కొన్న శారీరక మానసిక సవాళ్ల గురించి తొలిసారి ఓపెన్ అయ్యారు. క్లిష్ట సమయంలో భర్త సిద్ధార్థ్ మల్హోత్రా తనకు అందించిన మద్దతు వెలకట్టలేనిదని ఎంతో భావోద్వేగంతో పంచుకున్నారు. తల్లి కావడం అనేది ఓ అద్భుతమైన అనుభూతి అయినా? ఆ తర్వాత వచ్చే హార్మోన్ల మార్పులు, మానసిక ఒత్తిడి చాలా మంది మహిళలను ఇబ్బంది పెడు తుంటాయి. ఆ సమయంలో అనవసరమైన ఆందోళనలు, భయం ఆవహించినప్పుడు సిద్ధార్థ్ ఎంతో ఓపికగా తన వెంటే ఉండి ధైర్యాన్ని నింపారని పేర్కొన్నారు. భర్తగా కంటే మంచి స్నేహితుడిగా సిద్దార్ద్ తన భావాలను అర్థం చేసుకున్నాడని గుర్తు చేసుకున్నారు. తమ కుమార్తె సారాయా మల్హోత్రా పుట్టిన తర్వాత జీవితం పూర్తిగా మారిపోయిందన్నారు. కొత్త బాధ్యతలు, నిద్రలేని రాత్రులు వంటి అంశాలు తనను ఒత్తిడికి గురిచేసినా? సిద్ధార్థ్ ఇంటి పనుల్లో, పాప సంరక్షణలో చురుగ్గా పాల్గొనడం తో తనకు చాలా ఉపశమనం లభించిందన్నారు. సిద్ధార్థ్ వంటి భాగస్వామి పక్కన ఉండటం తన అదృష్టమని అతడు చూపించే చిన్న చిన్న జాగ్రత్తలు తనలో ఎంతో ఆత్మవిశ్వాసాన్ని నింపాయని అమ్మడు కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కియారా మరో ముఖ్యమైన విషయాన్ని నొక్కి చెప్పారు. సమాజంలో ప్రసవానంతర నిరాశ గురించి చర్చలు చాలా తక్కువగా జరుగుతాయని దీనిపై అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతి మహిళకూ ఆ సమయంలో తన కుటుంబం , ముఖ్యంగా భర్త నుండి మానసిక మద్దతు చాలా అవసరమని అనుభవం ద్వారా వివరించారు. తాను ఎదుర్కొన్న ఇబ్బందులను దాటడానికి సిద్ధార్థ్ తన చుట్టూ ఓ సానుకూల వాతావరణాన్ని సృష్టించారని కొనియాడారు. సిద్ధార్థ్ మల్హోత్రా తెరపైనే కాదు. నిజ జీవితంలో కూడా బాధ్యతాయుతమైన భర్తగా, తండ్రిగా బాధ్యతలను నెరవేరుస్తున్నారని కియారా మాటలను బట్టి అర్థమవుతోంది. సెలబ్రిటీల జీవితం గ్లామరస్‌గా కనిపించినా? వారిలో కూడా సామాన్యుల తరహాలోనే భావోద్వేగ పోరాటాలుంటాయని ఈ జంట నిరూపిస్తోంది. భార్య క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు సిద్ధార్థ్ అండగా నిలిచిన తీరు నేటి తరం భర్తలందరికీ స్ఫూర్తిదాయకం. ఆ రకంగా కియారా - సిద్ధార్థ్ జంట తమ బంధంతో అందరికీ చక్కని సందేశాన్ని అందిస్తున్నారు. ఒకరినొకరు అర్థం చేసుకోవడం, కష్టాల్లో తోడుండటమే నిజమైన ప్రేమ అని చాటి చెబుతున్నారు. ప్రస్తుతం కియారా పాన్ ఇండియా చిత్రం టాక్సిక్ లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విజయం కోసం అమ్మడు ఎతో ఆసక్తిగా ఎదురు చూస్తోంది.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com